www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

31 YEARS ANNIVERSARY

**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com

సంపుటి : 32 సంచిక : 11 | హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం | Thursday, April, 30, 2026 | పేజీలు : 12+8 వెల : రూ. 4.00



## సిఎం రేవంత్‌తో కొత్త డిజిపి ఆనంద్ భేటీ

హైదరాబాద్: తెలంగాణ నూతన డీజీపీగా నియమితులైన సీనియర్ ఐపీఎస్‌అధికారి సీవీ ఆనంద్ సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగాకలిశారు. బుధవారం మధ్యాహ్నం హైద రాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో భేటీ అయ్యారు. రాష్ట్ర శాంతిభద్రతల పరిరక్షణలో తనపై నమ్మకం ఉంచి డీజీపీగా బాధ్యతలు అప్పగించినందుకు సీఎంకు ఈ సంద ర్భంగా సీవీ ఆనంద్ కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో నేరాల నియంత్రణ, డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యం,పోలీస్ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేసే అంశాలపై సీఎం ఈ సందర్భంగా పలు సూచనలు చేసినట్లు సమాచారం.

తెలంగాణ టెన్త్ ఫలితాలు

# ములుగు జిల్లా ఫస్ట్.. హైదరాబాద్ లాస్ట్..!



### ఫలితాల్లో ఈసారి కూడా బాలికలే పైచేయి... మొత్తం 95.1 శాతం ఉత్తీర్ణత 96.26 శాతం ఉత్తీర్ణతతో ముందున్న బాలికలు



హైదరాబాద్,ఏప్రిల్29 : తెలంగాణలో పదో తరగతి పరీక్షల ఫలితాలను విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 95.15 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్టు అధికారులు ప్రకటించారు. సీనియర్ నేత కే. కేశవరావు ఈ ఫలితాలను అధికారికంగా విడుదల చేశారు. ఎప్పటిలాగే ఈసారి కూడా ఫలితాల్లో బాలికలే పైచేయి సాధించారు. బాలికలు 96.26 శాతం ఉత్తీర్ణత సాధించగా, బాలురు 94.07 శాతంతో కాస్త వెనుకబడ్డారు. మార్చి 14 నుంచి ఏప్రిల్ 13 వరకు జరిగిన ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5,28,239 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఫలితాల్లో ములుగు జిల్లా 99.30 శాతంతో రాష్ట్రంలోనే అత్యధిక ఉత్తీర్ణత సాధించి ప్రథమ స్థానంలో నిలవగా, 89.23 శాతంతో హైదరాబాద్ జిల్లా అత్యల్ప ఉత్తీర్ణతతో చివరి స్థానంలో నిలిచింది. సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 99.10 శాతం ఉత్తీర్ణత నమోదవడం విశేషం. ఇక మీడియంల వారీగా చూస్తే.. ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు 95.86 శాతంతో సత్తా చాటగా, తెలుగు మీడియంలో 89.14 శాతం, ఉర్దూ మీడియంలో 86.71 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ ఏడాది విద్యాశాఖ రెండు కీలక మార్పులు చేసింది. గతంలో మాదిరిగా గ్రేడ్లు కాకుండా, ఈసారి సబ్జెక్టుల వారీగా మార్కులను వెల్లడించారు. అంతేకాకుండా, విద్యార్థుల సౌలభ్యం కోసం తొలిసారిగా వాట్సాప్ ద్వారా ఫలితాలు తెలుసుకునే సదుపాయాన్ని కల్పించారు. తమ ఫలితాలను పొందాలనుకునే వారు 80969 58096 అనే వాట్సాప్ నెంబర్‌కు 'హాయ్' అని మెసేజ్ పంపితే చాలు, వివరాలు వస్తాయి.

# ప్రాణహితపై వెనక్కి తగ్గేది లేదు

## ప్రతిపాదనలు సిద్ధం చేశాం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,ఏప్రిల్ 29: ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రాజెక్టు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. మంత్రి బుధవారం మీడియాతో మాట్లాడారు. తుమ్మడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీటిని తరలించి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించేందుకు భగీరథ ద్వారా ప్రయత్నం జరుగుతోందని చెప్పారు. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని తెలిపారు.

# యూపీ అభివృద్ధికి కొత్త జీవనాడి

## జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ



- రూ. 36,230 కోట్ల వ్యయంతో 594 కిలోమీటర్ల పొడవున 6 లేన్ల రహదారి నిర్మాణం
- మీరట్–ప్రయాగ్‌రాజ్ మధ్య ప్రయాణ సమయం 12 గంటల నుంచి 6 గంటలకు తగ్గింపు

వారణాసి: ఉత్తరప్రదేశ్ అభివృద్ధికి కొత్త జీవనాడిలా మారే గంగా ఎక్స్‌ప్రెస్‌వేను ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం ప్రారంభించారు. హర్దోయ్‌లో జరిగిన ఒక బహిరంగ సభలో, సుమారు రూ. 36,230 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును ఆయన జాతికి అంకితం చేశారు. గంగా మాత పరిసర ప్రాంతాల గుండా వెళ్లే ఈ ప్రాజెక్టు ఉత్తరప్రదేశ్ అభివృద్ధికి కొత్త ఊతమిస్తుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ. "గంగామాత ఈ దేశానికి, యూపీకి ఎలా జీవనాడిగా ఉందో, అలాగే ఈ ఎక్స్‌ప్రెస్‌వే కూడా రాష్ట్ర అభివృద్ధికి కొత్త జీవనాడిగా మారుతుంది. ఈ రహదారికి గంగా మాత పేరు పెట్టడం సంతోషంగా ఉంది.

## నేను బీఆర్‌ఎస్‌లోనే ఉన్నాను

### పార్టీ మార్పుపై మాజీ మంత్రి మల్లారెడ్డి కీలక వ్యాఖ్యలు..



**హైదరాబాద్,ఏప్రిల్ 29:** బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి మల్లారెడ్డి పార్టీ మార్పు ప్రచారంపై తీవ్రంగా స్పందించారు. తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని స్పష్టం చేస్తూ సోషల్ మీడియాలో వస్తున్న ప్రచా రాలను ఖండించారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ సమావేశానికి హాజరైన నేపథ్యంలో మల్లారెడ్డి పార్టీ మారబోతున్నారనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగింది. దీనిపై స్పందించిన ఆయన, ప్రధానిని కలిసినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదని హితవు పలికారు.. తాను ఇప్పటికీ బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నానని మల్లారెడ్డి మరోసారి స్పష్టం చేశారు. నిరాధార ఆరోపణలకు సమాధానం చెప్పాల్సిన అవసరం తనకు లేదని వ్యాఖ్యానించారు.

# రేవంత్ రెడ్డికి నాకు వ్యక్తిగత పంచాయితీ లేదు



## అధికారం రావడం.. పోవడం రొటీన్ వ్యవహారం: : కేటీఆర్

హామీలు గుప్పించి..ప్రజలను మోసం చేస్తున్న రేవంత్ – కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగం అవుతామని కెసిఆర్ ఆనాడే హెచ్చరించారు – రేవంత్‌తో నాకేమీ వ్యక్తిగత పంచాయితీ లేదు: కేటీఆర్

**హైదరాబాద్, ఏప్రిల్ 29:** అధికారం ఎవరికీ శాశ్వతం కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. 'అధికారం రావడం, పోవడం రొటీన్‌గాజరిగేదే. నాయకులు, ప్రభుత్వాలు మారుతుంటాయి. కానీప్రజల స్థితిగతులు మారుతున్నాయాలేదా అని ఆలోచించాలి. తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీతో పాటు.. బీఆర్ఎస్ మాత్రమే నిలబడ్డాయి. అధికారం మనకేమీ కొత్త కాదు' అని మాజీ మంత్రి అన్నారు. గత ఎన్నికల సమయంలో ప్రజలకు కేసీఆర్ చిలుకకు చెప్పినట్టు చెప్పారని.. తొందరపడవద్దని, ఆగమై ఓటు వేయొద్దని అన్నారని మాజీ మంత్రి తెలిపారు. రేవంత్ రెడ్డికి.. తనకు వ్యక్తిగత పంచాయతీ లేదని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు కల్వకుర్తిలో సర్వే చేయించామని.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఓడిపోతారని క్లియర్‌గా చెప్పారన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నారు కాబట్టి అధికార మార్పిడి కావాలని చాలామంది చెప్పారని తెలిపారు. 2023 తర్వాత బీఆర్ఎస్‌కు చాలా షాక్‌లు తగిలాయన్నారు. కేసీఆ ర్‌కు రెండోసారి ఫ్రాక్చర్ జరిగింది. మన పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ మారి వెళ్లిపోయారు' అని కేటీఆర్ తెలిపారు.

## వికలాంగులకు వారి పేరుతోనే ఇళ్ళు: సీతక్క



నిజామాబాద్,ఏప్రిల్ 29: దివ్యాంగులు ఆత్మ గౌరవంతో బ్రతకడమే ఏకైక లక్ష్యంగా ప్రజా పాలన ప్రభుత్వం పని చేస్తుందని, వికలాంగులకు వారి పేరుతోనే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి పద్మ అధ్యక్షతన బుధవారం నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియం లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో 140 మంది వికలాంగులకు స్కూటీలు, ఉపకరణాలు, బ్యాటరీ వీల్ చైర్లు, బిజినెస్ ఎంపవర్ కార్ట్స్, లాప్టాప్ లు పంపిణీ చేశారు. వీరిలో 75 మందికి స్కూటీలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీతక్క మాట్లాడుతూ.. వికలాంగుల నిరుద్యోగుల కోసం జాబ్ పోర్టల్ ను ఏర్పాటు చేశామన్నారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదు : మంత్రి పొన్నం



భీమదేవరపల్లి: హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలంలో పెండింగ్ అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలుపై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం అధికారులతో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శిస్తే సహించబోమని హెచ్చరించారు. మండలంలోని ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు రైతులకు తాగునీరు, నీడ, కూర్చునే సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. రైతుల పంటకు గిట్టుబాటు ధర లభించేలా పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని పేర్కొన్నారు.

## బెంగాల్‌లో రెండో విడుత పోలింగ్ .. పలు చోట్ల ఘర్షణలు



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో రెండు విడుత అసెంబ్లీ ఎన్నికలు(ఔవర్ జరుగుతున్నాయి. ఉదయం నుంచి ఓటర్లు పోలింగ్ బూత్‌కు చేరుకున్నారు. మొత్తం 142 స్థానాలకు ఇవాళ తుది విడుత పోలింగ్ జరుగుతోంది. కొన్ని చోట్ల ఉదయమే విధ్వంసకర సంఘటనలు జరిగాయి. చాప్రా, శాంతిపుర్, భాంగర్‌లో స్వల్ప ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఎంటలీ నియోజకవర్గంలో పోలింగ్ ఆఫీసర్లు, సెక్యూర్టీ సిబ్బందితో బీజేపీ అభ్యర్థి గొడవ పడ్డారు. పోలింగ్ బూత్ నుంచి తమ ప్రతినిధిని గెంటివేయడంతో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. బూత్ చిన్నగా ఉన్న కారణంగా ఏజెంట్‌ను బయటకు పంపినట్లు తెలుస్తోంది. ఓ సీటు కోసం తృణమూల్ అభ్యర్థి గొడవపడడంతో ఇద్దర్నీ పంపించేశారు. నదియా జిల్లాలోని చాప్రాలో ఓ బీజేపీ ఏజెంట్‌పై అటాక్ జరిగింది. తృణమూల్ వర్కర్లు తనపై దాడి చేసినట్లు ఏజెంట్ మీర్ తెలిపాడు. ఈవీఎంలు మొరాయిస్తున్నట్లు కొన్ని ఫిర్యాదులు వచ్చాయి. హౌరాలో ఓటింగ్ మెషీన్లు సరిగా పనిచేయడం లేదని కొందరు ఆరోపించారు. పారామిలిటరీ దళాలు ఓ వ్యక్తిని లాక్కెళ్తున్న దృశ్యాలు ఓ వీడియోకు చిక్కాయి. ఆ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతున్నది. మరో వ్యక్తిపై బలగాలు లాఠీ విసిరినట్లు కూడా తెలుస్తోంది. కొన్ని చోట్ల ప్రాపర్టీ డ్యామేజ్ జరిగింది. శాంతిపూర్‌లో బీజేపీ క్యాంపు కార్యాలయాన్ని ధ్వంసం చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నది. సౌత్ 24 పరగనాస్ జిల్లాలోని భాంగర్‌లో సెక్యూలర్ ఫ్రంట్‌కు చెందిన పోలింగ్ ఏజెంట్‌ను బూత్‌కు రానివ్వలేదు. టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ.. భబానిపుర్‌లో ఉన్న మిత్ర ఇన్‌స్టిట్యూషన్‌లో ఓటేశారు. బీజేపీకి 50 కన్నా తక్కువ సీట్లు వచ్చేలా ప్రజలు ఓటేయాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి 77 సీట్లు వచ్చాయి. ఈసారి కూడా బెంగాలీ ప్రజలు బీజేపీకి గట్టి షాకిస్తారన్నారు. భారీ సంఖ్యలో ప్రజలు ఓటింగ్‌లో పాల్గోవాలన్నారు. ఒకవేళ తాజా అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ విజయం సాధిస్తే, ప్రధాని మోదీ తన పదవికి రాజీనామా చేయాలని రాజ్యసభ ఎంపీ డెరిక్ ఒబ్రెయిన్ సవాల్ చేశారు. బెంగాల్‌లో ఉన్న 294 సీట్లకు మీరు పోటీ చేస్తున్నారు, ఈ సవాల్‌ను స్వీకరించాలన్నారు. భబానిపుర్‌లో ఉన్న పోలింగ్ బూత్‌లను మమతా బెనర్జీ విజిట్ చేశారు.

## ఇంటర్ ఫలితాల్లో మెరిసిన స్నేహను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే విజయుడు,



అయిజ ఏప్రిల్ 29,(ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా, ఆలంపూర్ నియోజకవర్గం,అయిజ మండలం, వెంకటాపురం గ్రామానికి చెందిన సాతర్ల కృష్ణ కుమార్తె స్నేహ, ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో 1000 మార్కులకు గాను 991 మార్కులు సాధించి అద్భుత ప్రతిభ కనబరిచింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే విద్యార్థినిని పిలిపించి చిరు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులు పట్టుదలతో చదివితే అసాధ్యమైనది ఏదీ లేదని స్నేహ నిరూపించిందన్నారు. జిల్లా టాపర్‌గా నిలిచి వెంకటాపురం గ్రామానికి మరియు నియోజకవర్గానికి గర్వకారణంగా నిలిచిన స్నేహను ఆయన మనస్ఫూర్తిగా ప్రశంసించారు. ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులతో పాటు బి.ఆర్.ఎస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని స్నేహకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## 'బి-మార్ట్' సూపర్ మార్కెట్ ను ప్రారంభించిన: ఎమ్మెల్యే విజయుడు,



అయిజ, ఏప్రిల్ 29,(ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుపత్రాల బుడ్డన్న ఆహ్వానంతో నూతనంగా ఏర్పాటు చేసిన 'బి-మార్ట్' సూపర్ మార్కెట్‌ను బుధవారం ఈ విక్రయ కేంద్రాన్ని ఆలంపూర్ శాసనసభ్యులు విజయుడు విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్స్, పార్టీ ముఖ్య నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## అండర్ డ్రైనేజ్ పనులకు భూమి పూజ



నందిగామ ఏప్రిల్ 29 (ప్రజాదర్బార్):- రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్ర గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పిట్టలగూడ గ్రామంలో బుధవారం వార్డు సభ్యురాలు గంగిశెట్టి సరిత మురళి ఆధ్వర్యంలో సర్పంచ్ కొమ్ము కృష్ణ అండర్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. సర్పంచ్ కొమ్ము కృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికై నిరంతరం ప్రత్యేకంగా చొరవ చూపుతుందని తెలుపుతూ, గ్రామంలో ఉన్న డ్రైనేజీ సమస్యలపై గ్రామ నాయకులతో కలిసి సర్పంచ్ చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి, వార్డు సభ్యులు సుమలత నర్సింలు, కిట్టు, టైలర్ కృష్ణ,, లతా శివకుమార్, బొమ్మగల నర్సింలు, శివగల ప్రవీణ్, దార సురేష్, అగ్గి ప్రసాద్, శివగళ్ల ప్రవీణ్, అగ్గి మమతా సురేష్, ఏఎంసీ డైరెక్టర్ నర్సింలు, ఎదిరే శ్రీకాంత్ గౌడ్, గంగిశెట్టి శ్రీశైలం,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పటేల్

భైంసా ఏప్రిల్ 29(ప్రజా దర్బార్ )వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజాసేవ కొరకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. బుధవారం రోజున పట్టణంలోని మాజీ కౌన్సిలర్ రావుల సువర్ణ పోశెట్టి ఆధ్వర్యంలో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పటేల్ మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్నందున ఎవరు ఇంటి నుండి బయటకు వెళ్లొద్దని ఆయన ప్రజలకు సూచించారు. దాహాన్ని తీర్చడం కోసం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన మాజీ కౌన్సిలర్ సువర్ణ పోశెట్టిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూముల దత్తాత్రి కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# చేగుర్,వెంకమ్మగూడలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే

నందిగామ ఏప్రిల్ 29 (ప్రజాదర్బార్):- రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలో సర్పంచ్ గొర్లపల్లి అశోక్ నేతృత్వంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. అనంతరం చేగూర్ గ్రామంలో సర్పంచ్ మంకాల శ్రీశైలం నేతృత్వంలో నూతన గ్రామ పంచాయతీ భవన పనులకు పూజ చేసిన అనంతరం మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించేశారు ఎమ్మెల్యే. వెంకమ్మగూడ సర్పంచ్ తెలుపుతూ గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు.గ్రామాభివృద్ధికి అవసరమైన ప్రతి పనిని దశలవారీగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. చేగుర్ సర్పంచ్ మాట్లాడుతూ ప్రజానేత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహాయ సహకారాలతో చేగుర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దామని గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నట్లు చేగూర్ సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, చేగుర్ ఉపసర్పంచ్



ఆవుల మంద శివశంకర్, గుండాల సాములయ్య, వీరేందర్ గౌడ్, మీసేవ నర్సింలు, దేపల్లె కుమార్ గౌడ్, చందం నరసింహులు, పబ్బేశేఖర్,వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌కు దూరంగా ఉంటేనే

# భవిష్యత్తు సురక్షితం

### - సూర్యాపేట ఎస్పీ నరసింహ ఐపీఎస్.



సూర్యాపేట, ప్రజాదర్బార్ ప్రతినిధి (ఏప్రిల్ 29): జిల్లా కేంద్రంలో మహిళల భద్రత, బాలల రక్షణ, డ్రగ్స్ నిర్మూలనపై విస్తృత అవగాహన కల్పించేందుకు పోలీసులు భారీ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బారి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ నరసింహ హాజరై ర్యాలీని ప్రారంభించారు. పిఎస్ఆర్ సెంటర్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ పూల సెంటర్ మీదుగా గాంధీ పార్క్ వరకు సాగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డ్రగ్స్ అనే ముప్పు సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోందని, యువత మరియు విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.మహిళలు, బాలలపై జరిగే వేధింపులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, వెంటనే స్థానిక పోలీసులకు లేదా 100, 112 టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారికి పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా, ఇంటి వద్దకే వచ్చి కేసులు నమోదు చేసే స్టెప్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళల భద్రత కోసం షీ టీమ్‌లు, భరోసా టీమ్‌లు, మానవ అక్రమ రవాణా నిరోధక బృందాలు కలిసి పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే పని ప్రదేశాల్లో వేధింపులను అరికట్టేందుకు పోష్ కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ప్రసన్నకుమార్, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, హెల్తిఫై హాస్పిటల్ భవాని నర్సింగ్ ఇన్‌స్టిట్యూట్ చైర్మన్ చలపతిరావు, ఇన్స్పెక్టర్ శివకుమార్, ఎస్సైలు ఐలయ్య, సాయిరాం, ఏడుకొండలు, వెంకన్న, షీ టీం ఎస్సై నీలిమతో పాటు విద్యార్థులు, ఆశా కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

## ఉచిత వాలీబాల్ క్రీడా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ బాబు

కోదాడ,ఏప్రిల్ 29(ప్రజాదర్బార్): క్రీడల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు.గురువారం కోదాడలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఉచిత వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు.ఎమ్మెల్యే పద్మావతి సహకారం తో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.క్రీడాకారులు క్రీడల్లో రాణించి కోదాడకు రాష్ట్రంలో గుర్తింపు తేవాలన్నారు.క్రీడాకారులకు పేరుగాంచింది కోదాడ అన్నారు. క్రీడాకారుల సంక్షేమానికి తన వంతు సహ కారం అన్ని వేళల్లో ఉంటుందన్నారు.ఉచిత వాలీబాల్ క్రీడా శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని వాలీ బాల్ క్రీడ ల్లో జాతీయ స్థాయిలో రాణించాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లీశ్వరి, స్థానిక కౌన్సిలర్ గురవమ్మ సైది బాబు,ఎంఈఓ సలీం షరీఫ్,నాయకులు భద్రా రెడ్డి,జూలూరి వీరభద్రం, చిలుముల వెంకటేష్,పంది కళ్యాణ్ బాబు ,



చిన్న మారుతి శ్రీను , నాగుల మీరా ,బడుగుల సైదులు, శ్యామ్ ,పాముల భాస్కర్ ,మంద శ్రీనివాస్, జాన్అలెక్స్ ,శ్రావణ్ ,నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన

మద్దూర్, మండల్ ఏప్రిల్ 29 ప్రజా దర్బార్ మద్దూరు మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు అధికారులు మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా ముందుగా విత్తనాల నాణ్యత ప్రమాణాలపై వివరించారు రైతులు ఎల్లప్పుడూ ధృవీకరిత విత్తనాలను ఉపయోగించాలని విత్తనాలలో అధిక మొలక శాతం అంకురోత్పత్తి శాతం శుద్ధత స్వచ్ఛత తక్కువ తేమ శాతం తేమ కంటెంట్ మరియు రోగ నిరోధకత వంటి లక్షణాలను ఉండాలని నీటి నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ డీప్ మరియు స్ప్రింకర్ల సేద్య పద్ధతుల ప్రాముఖ్యతను వివరించారు పత్తి మరియు కంది పంటల్లో డ్రీప్ సేద్యం ప్రయోజనకరమని సూచించారు వరి కంది రెడ్ గ్రామ్ పత్తి పంటలలో ఎరువుల నిర్వహణపై సవివరంగా వివరించి నేల పరీక్షల ఆధారంగా ఎరువులు వేయడం ఎంతో ముఖ్యమని తెలిపారు నత్రజని ఫాస్పరస్ పొటీషియం సమతుల్యంగా ఉపయోగించడంతో పాటు సేంద్రియ ఎరువులను కూడా వినిపించాలని సూచించారు ఎరువుల మరియు



పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి గ్రీన్ మ్యాన్యూర్ జైవ ఎరువుల కంపోస్ట్ వంటి సహజ వనరులను ఉపయోగించాలని దీని ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడి పంట నాణ్యత పెరుగుతుందని తెలిపారు నా నో యూరియా వినియోగంపై వివరించి తక్కువ మోతాదులోనే అధిక ఫలితాలు సాధించవచ్చని పంటలకు వేగంగా పోషకాలు అందుతాయని రైతుల ఖర్చులను తగ్గించడమే కాకుండా పర్యావరణానికి మేలు చేస్తుందని తెలిపారు

## ముగిసిన శ్రీ సూర్య దేవాలయం అష్టమ బ్రహోత్సవాలు



జగిత్యాల, ఏప్రిల్ 29,(ప్రజ్జదర్బార్) జగిత్యాల పట్టణంలోని చింతకుంట సమీపంలో కొలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయమ జగిత్యాలలో అష్టమ బ్రహ్మోత్సవములు 2026 ఏప్రిల్ 29 బుధవారం చివరి రోజున ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, 9.30 ని.లకు స్నపన తిరుమంజనం, అవభృత స్నానం, 11 గ. లకు ఆరోగ్య హోమము, పూర్ణాహుతి, బ్బుత్విక్ సన్మానం, మహ దాశీర్వచనము,మధ్యాహన్నం 12 గం లకు అన్న ప్రసాద వితరణ చేశారు అలాగే సాయంత్రం 6గం. లకు ఊం జల్ సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాలు అన్ని ఆలయ అర్చకులు శ్రీ రామానుజ ఆచార్య ప్రణయ్ కుమార్, నరేష్,శ్రీ హరి పర్యవేక్షణలో నిర్వహించారు ఈ కార్యక్రమములలో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్. డాక్టర్.వడ్లగట్ట రాజన్న, అధ్యక్షులు ముత్యాల రామలింగారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్ లత, మేనేజింగ్ ట్రస్టీ గట్టు రాజేందర్, ప్రధాన కార్యదర్శి వడ్ల గట్ట శంకర్, కోశాధికారి వడ్లగట్ట స్వాతి- గోపి, సహాయ కార్యదర్శి భారతాల రాజసాగర్ గీత, వడ్ల కొండ శ్రీనివాస్ -అర్చన, భూమేష్ దంపతులు,గుండేటి ధనుంజయ, డి ఆర్. రాజగోపాల్, ఆడెపు శ్రీనివాస్, చెన్నూరి శ్రీధర్, సింహాద్రి, తాటిపల్లి ప్రవీణ్ కుమార్,అన్నపూర్ణ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జికను పంపిణీ చేసిన మండల అధ్యక్షులు గోడిశాల



పినపాక, ఏప్రిల్ 29, ప్రజాదర్బార్: పినపాక మండలం భూపాలపట్నం చెరువులో ఉపాధి హామీ కూలీలకు పినపాక కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గోడిశాల రామనాథం మాట్లాడుతూ పినపాక మండల వ్యాప్తంగా ఉన్న 23 గ్రామపంచాయతీలలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం మే నెల మొత్తం జరుగుతుందనన్నారు. నిరంతరం ప్రజాసేవ చేయడమే తన లక్ష్యమని, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తనకు ఆదర్శమన్నారు. వేసవికాలం దృశ్య ఉపాధి హామీ కూలీ పనుల వద్ద అధికారులు కూలీలకు రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. కూలీలకు కావలసిన నీడ, మెడికల్ కిట్టు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అనునిత్యం అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో భూపాలపట్నం సర్పంచ్ తోలెం స్వప్న, ఉప సర్పంచ్ నిట్టా శిరీష, పినపాక ఉపసర్పంచ్ తిరుపతి, వార్డు మెంబర్ వీరముష్టి నరసింహారావు, తులసమ్మ, కాంగ్రెస్ నాయకులు మార్తా మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వాల్ పోస్టర్ విడుదల




ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 29: అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఆర్టీసీ బస్సు డిపో వద్ద మేడే వాల్ పోస్టర్‌ను ఘనంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు, ఆర్టీసీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, కనీస వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, కార్మిక సంక్షేమం కోసం ఐక్యంగా పోరాటం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మేడే రోజుని ప్రపంచ కార్మికుల ఐక్యతకు ప్రతీకగా పేర్కొన్నారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ఆర్టీసీ కార్మికుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన సిపిఐ నాయకులు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి కావలి సురేష్ మాట్లాడుతూ... కార్మికుల పోరాట స్ఫూర్తిని కొనియాడారు. కార్మికుల హక్కుల కోసం ఎప్పటికీ సిపిఐ, ఏఐటీయూసీ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బండి నర్సింహా, జలందర్ కార్మిక నాయకులు, పరమేష్. వెంకటేష్. సత్తయ్య రాజకుమార్ కిషన్ నరేందర్, బాలరాజు గులాబ్ సింగ్ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎన్ఎండీసీ హైదరాబాద్ మారథాన్ 15వ ఎడిషన్ కోసం చారిటీ బిబ్స్




హైదరాబాద్, ఏప్రిల్ 29 (ప్రజా దర్బార్) : హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ(హెచ్అర్ఎస్) ఎన్ఎండీసీ హైదరాబాద్ మారథాన్ 15వ ఎడిషన్ కోసం చారిటీ బిబ్స్ అధికారికంగా ప్రారంభించినట్లు ప్రకటించింది. క్రీడల ద్వారా సామాజిక మార్పును తీసుకురావాలనే తన నిబద్ధతను ఈ సందర్భంగా రన్నర్స్ సొసైటీ పునరుద్ఘాటించింది. కార్యక్రమ పోస్టర్ ను లక్డీకపూల్ లోని ఎఫ్ టీసీసీఐలో జరిగిన మీడియా సమావేశంలో ప్రముఖ మారథాన్ రన్నర్ సావన్ బార్వాల్ సమక్షంలో ఆవిష్కరించారు. అనంతరం హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ చారిటీ బిబ్ చొరవ ద్వారా రన్నర్లు భారత్ లోని అగ్రశ్రేణి మారథాన్ ఈవెంట్లలో ఒకటైన ఈ పోటీలో పాల్గొంటూనే, తాము ఇష్టపడే సామాజిక ప్రయోజనాల కోసం నిధులను సేకరించవచ్చని తెలిపారు. ఈ ఏడాది ఇప్పటికే 35 స్వచ్ఛంద సంస్థలు ఈ మారథాన్ తో అనుసంధానం అయ్యాయని తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం
శ్రీరామ జయం
శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ,భద్రాచలం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

ఆర్ .సి.నంబర్ డి4 /346/2026 ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన తేదీ: 23.04.2026

ది.01.06.2026 నుండి ది.31.05.2027 వరకు ఒక సంగర కాలమునకు ఈ దేవస్థానమునకు సేల్స్ ప్రసాదముల ప్యాకింగ్ నిమిత్తం అవసరమైన బయోడిగ్రేడబుల్ ద నాన్ ఓవెన్ కవర్స్ మరియు వెజిటబుల్, నాన్ ఆయిల్, నాన్ కెమికల్, బయోకంపోస్టబుల్ బ్యాగ్స్ సరఫరా చేయుటకుగాను ఇ-ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండర్లు కోరబడుచున్నవి. ఈ -ప్రొక్యూర్మెంట్ షెడ్యూల్ తేది. 28.04.2026 ఉదయం 10.30ని॥ల నుండి. ఈ-టెండర్లు దాఖలుచేయు చివరి తేది.12.05.2026 ఉదయం గం॥ 10.30ని॥ వరకు, టెక్నికల్ బిడ్ తెరచు తేది. 12.05.2026 న ఉదయం గం॥11.00లకు, ఫైనాన్షియల్ బిడ్ తెరచు తేది.12.05.2026న ఉదయం గం॥11.30లకు. ఇతర వివరములకు https://tender.telangana.gov.in మార్కెట్ ప్లేస్ నందు చూడవచ్చును.

సం/-
కె. దామోదర్ రావు
కార్యనిర్వహణాధికారి

R.O. No. : 1508-PP/CL/ADVT/2026-27

## ఉచిత వాలీబాల్ క్రీడా శిబిరాన్ని

# సద్వినియోగం చేసుకోవాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ బాబు

కోదాడ,ఏప్రిల్ 29(ప్రజాదర్బార్): క్రీడల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు.గురువారం కోదాడలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఉచిత వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు.ఎమ్మెల్యే పద్మావతి సహకారం తో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.క్రీడాకారులు క్రీడల్లో రాణించి కోదాడకు రాష్ట్రంలో గుర్తింపు తేవాలన్నారు.క్రీడాకారులకు పేరుగాంచింది కోదాడ అన్నారు. క్రీడాకారుల సంక్షేమానికి తన వంతు సహ కారం అన్ని వేళల్లో ఉంటుందన్నారు.ఉచిత వాలీబాల్ క్రీడా శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని వాలీ బాల్ క్రీడ ల్లో జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లీశ్వరి, స్థానిక కౌన్సిలర్ గురవమ్మ సైది బాబు,ఎంఈఓ సలీం షరీఫ్,నాయకులు భద్రా రెడ్డి,జూలూరి వీరభద్రం, చిలుముల వెంకటేష్,పంది కళ్యాణ్ బాబు , చిన్న మారుతి శ్రీను , నాగుల మీరా ,బడుగుల సైదులు, శ్యామ్ ,పాముల భాస్కర్ ,మంద శ్రీనివాస్, జాన్అలెక్స్ ,శ్రావణ్ ,నజీర్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు

## క్రియాశీలక పాత్ర పోషించాలి జిల్లా కలెక్టర్

నాగర్ ర్నూల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 (ప్రజా దర్బార్) నాగర్ కర్నూల్ జిల్లాలో గ్రామాల సమగ్రాభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు కీలక పాత్ర పోషించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలోని 460 గ్రామపంచాయతీల కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ దేవ సహాయం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ చిన్న ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై అధికారులు తో విస్తృతంగా చర్చించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పల్లెల సర్వతోముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామీణ జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, ఈ నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శులు తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తూ, గ్రామ సర్పంచులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు.గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, మౌలిక వసతులు, హరితహారం, నిధుల వినియోగం వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ,ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం మాత్రమే పనులు చేపట్టాలని, నిధుల వినియోగంలో పారదర్శకత పాటించాలని స్పష్టం చేశారు.తాను త్వరలోనే క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టి గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలిస్తానని, పంచాయతీ కార్యదర్శుల పనితీరును నేరుగా అంచనా వేస్తానని, ప్రజలకు అందిస్తున్న సేవలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రజలకు జవాబుదారీతనంతో పనిచేయడం అత్యవసరమని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంలో చురుకుగా ఉండాలని సూచించారు. స్థానిక సమస్యలపై అవగాహనతో త్వరితగతిన స్పందించి, గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని, అధికారులు లేదా ప్రజలు ఫోన్ ద్వారా సంప్రదించినప్పుడు వెంటనే స్పందించి సరైన సమాచారం ఇవ్వాలని,




ఎక్కువ సమయం తమ తమ పంచాయతీ పరిధిలోనే గడుపుతూ ప్రజలకు చేరువ కావాలని కలెక్టర్ ఆదేశించారు.గ్రామాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలను (కేజీబీవీలు) అధికారులు తరచుగా సందర్శించాలని, విద్యార్థులకు అందిస్తున్న విద్యా సదుపాయాలు, వసతి, తాగునీరు, పారిశుద్ధ్యం, ఆరోగ్య పరిరక్షణ చర్యలను సమగ్రంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. అలాగే విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం మరియు వసతి గృహాల్లో అందించే ఆహారం నాణ్యత, పరిశుభ్రత, పోషక విలువలను ప్రత్యేకంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని మౌలిక వసతులు సక్రమంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ పరిధిలో వచ్చే ప్రజా ఫిర్యాదులను సాధ్యమైనంత వరకు గ్రామస్థాయిలోనే త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. స్థానికంగా పరిష్కరించగల సమస్యలను ఆలస్యం చేయకుండా వెంటనే చర్యలు తీసుకుని ప్రజలకు ఉపశమనం కల్పించాలని, మీ పరిధిలో లేని అంశాలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి వెంటనే తీసుకువెళ్లి, సమస్యల పరిష్కారానికి సమన్వయంతో కృషి చేయాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ప్రదర్శించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.

## వెంకులోనిగుట్ట హేమాద్రి క్షేత్రంలో వైశాఖ పౌర్ణమి, కూర్మ జయంతి వేడుకలు ఘనంగా

కీసర ఏప్రిల్ 29, ప్రజా దర్బార్: వెంకులోనిగుట్ట హేమాద్రి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో వైశాఖ పౌర్ణమి మరియు శ్రీ కూర్మ జయంతి సందర్భంగా మే 1న విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తుల ఆధ్యాత్మికాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఈ వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు.ఉదయం 5 గంటలకు భక్తిశ్రద్ధలతో గిరి ప్రదక్షిణ ప్రారంభమవుతుంది. అనంతరం ఉదయం 7:30 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి విశేష అర్చనలు, షోడశోపచార పూజలు నిర్వహించబడతాయి.వేద పండితులచే మంత్రపుష్పం,ఆశీర్వచనం కార్యక్రమాలు కూడా జరుగుతాయి.ఇదే సందర్భంగా మే 6 నుంచి ప్రారంభమయ్యే ఆలయ ప్రతిష్ఠా కార్యక్రమాలకు నాందిగా “పందిరాట మహోత్సవం”ను ఘనంగా నిర్వహించనున్నారు.కార్యక్రమాల భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయబడతాయి.ఈ పవిత్ర వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గిరి ప్రదక్షిణ చేయడం ద్వారా స్వామివారి కృపాక టాక్షాలను పొందాలని ఆలయ చైర్మన్ కందాడి హన్మంత్ రెడ్డి కోరారు.



## ములకనూరు బస్ స్టేషన్‌ను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

## ప్రయాణికులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలి



భీమదేవరపల్లి ప్రజాదర్బార్ ఏప్రిల్ 29 హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం ములకనూరు బస్ స్టేషన్‌ను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం నాడు బుధవారం నాడుపరిశీలించారు. బస్ స్టేషన్‌లో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా పలు అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ములకనూరు బస్ స్టేషన్‌లో ప్రస్తుతం ఉన్న నాలుగు ప్లాట్‌ఫామ్‌లను ఆరు ప్లాట్‌ఫామ్‌లకు విస్తరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పెరుగుతున్న ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్లాట్‌ఫామ్‌ల సంఖ్య పెంచడం అవసరమని సూచించారు. బస్ స్టేషన్ వెలుపల రోడ్డు వైపు కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ షట్టర్లు ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. దీంతో ప్రయాణికులకు అవసరమైన వాణిజ్య సదుపాయాలు అందుబాటులోకి రావడంతో పాటు ఆర్టీసీకి అదనపు ఆదాయం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా బస్ స్టేషన్‌కు పెయింటింగ్ చేయించి ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, బయట గార్డెన్ ఏర్పాటు చేయాలని, లోపల ప్రయాణికులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేలా అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈడీ ఈ వెంకన్న, ఆర్ఎం, డిఎం, ఇతర ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# నిబంధనల పాతర... అనుమతుల జాతర...?

**- గ్రౌండ్ ఫ్లోర్ లో పాఠశాల... పై అంతస్తులలో జూనియర్, డిగ్రీ కళాశాలలు - విద్యా వ్యవస్థలో పలు అక్రమాలకు తెర - మూడుపులిస్తే ఏదైనా సాధ్యమే? - పటాన్ చెరు ఎంఈఓ వింత పోకడ**





పటాన్ చెరు, ఏప్రిల్ 29, (ప్రజాదర్బార్: విద్యా వ్యవస్థ నిబంధనలను పాతర పెడుతూ... అనుమతుల జాతర యదేచ్ఛగా కొనసాగుతోంది. ముడుపులిస్తే ఏదైనా సాధ్యమేనని ఓ ఎంఈఓ అడ్డగోలుగా పాఠశాలలకు అనుమతులు ఇస్తున్నారు. ఒకే భవనంలో ఓ వైపు పాఠశాల, మరో వైపు జూనియర్, డిగ్రీ కళాశాలలు కొనసాగుతున్నాయి. ఇదంతా ఎక్కడో మారుమూల ప్రాంతంలో జరుగుతుందనుకుంటే పొరపాటే. కింద స్కూల్... పైన కాలేజ్.... పటాన్ చెరు పట్టణంలోని గౌతమ్ నగర్ కాలనీ ఈ విచిత్ర సంఘటనకు వేదికయింది. గౌతమ్ నగర్ లో గత కొన్ని సంవత్సరాలుగా మంజీరా కళాశాల కొనసాగుతోంది. తాజాగా పటాన్ చెరు ఎంఈఓ నాగేశ్వరరావు నాయక్ మంజీరా కళాశాల భవనంలోనే శ్లోక విద్యాపిట్ అనే పాఠశాల నిర్వహణకు అనుమతులు ఇచ్చాడు. పాఠశాలల తనిఖీలు నిర్వహించకుండానే అనుమతులు ఇవ్వడంలో ఆయన దిట్ట. విద్యా చట్టం జీవో ఎంఎస్ అశీ. 1 ప్రకారం ఒకే భవనంలో పాఠశాలతో పాటు కళాశాలను నిర్వహించకూడదనే నిబంధన ఉంది. ఇంత పకడ్బందీగా నిబంధన ఉన్నప్పటికీ ఎంఈఓ పాఠశాల నిర్వహణకు ఏ విధంగా అనుమతులు ఇచ్చాడనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. “ఎలుకకు పిల్లి సాక్ష్యం” ఉన్నట్టుగా ఎంఈఓ పంపే పాఠశాలల అనుమతులకు డీఈవో గుడ్డిగా అనుమతులు ఇస్తున్నాడనే ఆరోపణలు సైతం బయటకు వస్తున్నాయి. నాగేశ్వర్ నాయక్ పటాన్ చెరు ఎంఈఓ గా పదవి బాధ్యతలు చేపట్టిన తరువాత మండలంలో పలు వింతలు, విచిత్రాలు చోటు చేసుకుంటున్నాయని ఇప్పటికే పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అమలయ్యే ఇది విధానాలను పక్కకు పెట్టి తనదైన శైలిలో పనిచేయడం ఆయన నైజం అని విద్యావేత్తలు ఘోషిస్తున్నారు. ఓ వైపు పాఠశాలలలో నిర్మాణాలు జరుగుతుంటే... మరోవైపు తరగతులు జరుగుతున్నాయని రుజువులతో ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేకపోవడం విచారకరం. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఎలాంటి దుశ్చర్యలకు పాల్పడిన వారికి కొమ్ము కాయడంలో ఆయన ఆయనే సాటి అని పలుమార్లు నిరూపించుకున్న ఘనుడు పటాన్ చెరు ఎంఈఓ. గతంలో పటాన్ చెరు తహసీల్దారుగా రంగారావు విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రజావాణిలో పలు ఫిర్యాదులు అందాయి. ఏ ఒక్క ఫిర్యాదుకు కూడా ఎంఈఓ స్పందించిన దాఖలాలు లేవని మేధావులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ఎంఈఓకు భారీగా ముడుపులిస్తే అసాధ్యాన్ని.... సుసాధ్యం చేయడం ఆయనకు ఆయనే సాటి అని మండల ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికైనా కలెక్టర్ ఈ సమస్య యొక్క సానుకూలంగా స్పందించి విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే సంబంధిత అధికారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. మంజీరా కళాశాల భవనంలోనే శ్లోక విద్యాపీఠ్ పాఠశాలకు ఏ ప్రాతిపదికన అనుమతులు ఇచ్చారని ఎంఈఓ నాగేశ్వర్ రావు నాయక్ వివరణ కోరగా... ఒకే భవనంలో ఓ వైపు పాఠశాల, మరోవైపు కళాశాల నిర్వహించుకోవడం పెద్ద తప్పేమీ కాదంటూ ఆయన పెదవిచారు. గత సంవత్సరం అక్టోబర్ నెలలో పాఠశాల ఏర్పాటుకు చదువు యజమాన్యం దరఖాస్తు చేయగా, డిఇఓ అనుమతులు మంజూరు చేశారని ఆయన స్పష్టం చేశారు.

## ఎస్ ఎస్ సి ఫలితాల్లో ములుగు

# జిల్లా అగ్రస్థానం:మంత్రి సీతక్క హర్షం

ములుగు జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29(ప్రజాదర్బార్): పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ములుగు జిల్లా రాష్ట్రవ్యాప్తంగా ప్రథమ స్థానంలో నిలవడం పట్ల పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క హర్షం వ్యక్తం చేశారు.కష్టపడి చదివి అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులకు, వారికి మార్గనిర్దేశం చేసిన గురువులకు, అలాగే పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించిన జిల్లా యంత్రాంగం, విద్యాశాఖ అధికారులకు మంత్రి అభినందనలు తెలిపారు. ములుగు జిల్లా 99.30 శాతం ఉత్తీర్ణత సాధించడం గర్వకారణమని అన్నారు.ఇది జిల్లా స్థాయిలో సమన్వయంతో చేసిన కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి పరీక్షల్లో మొత్తం ఉత్తీర్ణత శాతం 95.15 శాతంగా నమోదు కావడం సంతోషకరమని తెలిపారు. బాలికలు 96.26 శాతం ఉత్తీర్ణత తో ముందంజలో ఉండగా, బాలురు 94.07 శాతం ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమని అన్నారు.అలాగే రాష్ట్రవ్యాప్తంగా 5731 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించడం విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని సూచిస్తోందని మంత్రి అభిప్రాయపడ్డారు.



సంక్షేమ పాఠశాలల్లో 99.10 శాతం ఉత్తీర్ణత నమోదవడం ప్రభుత్వ పథకాల ఫలితమని మంత్రి తెలిపారు. పేద, వెనుకబడిన వర్గాల పిల్లలకు అందుతున్న నాణ్యమైన విద్య వల్లే ఈ స్థాయి ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులు మరింత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని, ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి కట్టుబడి ఉందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

## మోమిన్ పేట పెట్రోల్ డీజిల్ కొరతతో మండల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు.

మోమిన్ పేట ఏప్రిల్ 29 ప్రజా దర్బార్. మోమిన్‌పేట మండలంలో గత 5,6 రోజులుగా పెట్రోల్, డీజిల్ కొరత తీవ్రంగా మారింది. ఇంధనం అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక పెట్రోల్ బంకుల్లో నిల్వలు పూర్తిగా తగ్గిపోవడంతో వాహనదారులు గంటల తరబడి క్యూలలో నిలబడాల్సి వస్తోంది. ప్రతిరోజూ పనుల కోసం బయటకు వెళ్లే ఉద్యోగులు, వ్యాపారులు, రైతులు ఈ పరిస్థితి వల్ల తీవ్రంగా నష్టపోతున్నారు. అత్యవసర సేవలకు కూడా ఇంధనం అందక ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. కొన్ని బంకుల్లో ఇంధనం వస్తుందనే సమాచారం వస్తే, వెంటనే భారీ సంఖ్యలో వాహనాలు చేరి రద్దీ పెరుగుతోంది.అయితే, సమస్యపై సంబంధిత అధికారులు ఇంకా సరైన స్పందన ఇవ్వకపోవడం ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. ఈ విషయమై సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంధన సరఫరాను తక్షణమే పునరుద్ధరించాలని, సమస్యను త్వరగా పరిష్కరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఈ పరిస్థితి ఇంకా కొనసాగితే రోజువారీ జీవన విధానం పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



## రంగారెడ్డి జిల్లా అక్రిడేషన్ కమిటీ తొలి సమావేశం

రంగారెడ్డి 29 ఏప్రిల్ (ప్రజాదర్బార్):– రంగారెడ్డి జిల్లా అక్రిడేషన్ కమిటీ తొలి సమావేశం కొంగరకలాన్‌లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. కమిటీ చైర్మన్‌గా ఉన్న జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి అక్రిడేషన్ కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశంలో జిల్లా ప్రజా సంబంధాల అధికారి (డిపిఆర్ఓ) పాల్గొని జర్నలిస్టుల అక్రిడేషన్ ప్రక్రియ, మార్గదర్శకాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు జారీ చేసే విధానం, అర్హతలు, పారదర్శకతపై సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సమావేశం సానుకూల వాతావరణంలో సాగి, తొలి మీటింగ్ విజయవంతంగా పూర్తయ్యింది. జిల్లాలో మీడియా ప్రతినిధులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని అధికారులు తెలిపారు.

arthan FINANCE

**అర్థన్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**

CIN: U65999MH2018PTC318106

నమోదిత కార్యాలయం: **302, 3**వ అంతస్తు, భవనం నం. **2** స్టార్ హబ్, సహార్ ఎయిర్‌పోర్ట్ రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై **- 400059,** మహారాష్ట్ర, భారతదేశం, ఆర్‌బిఐ నమోదు సంఖ్య: N-13.02354.

వెబ్‌సైట్: https://arthan.finance ఈమెయిల్: hello@arthan.finance, ఫోన్: **18003133525**

**ప్రజా ప్రకటన: శాఖ మూసివేత**

అర్థన్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (“కంపెనీ”) తరపున, ప్రజలకు మరియు ముఖ్యంగా మా గౌరవనీయ వినియోగదారులకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయునదేమనగా: భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బిఐ) వారి బ్యాంకింగేతర ఆర్థిక సంస్థల శాఖ అధికార ఆదేశాలు, **2025”** (సమయానుకూలంగా సవరించబడిన మరియు నవీకరించబడినవి) లోని అధ్యాయం II (శాఖ అధికారాలు) లోని పేరా **11**-డీ ని అనుసరించి, కంపెనీ ఈ క్రింది శాఖను మూసివేయాలని నిర్ణయించింది:

శాఖ పేరు: నిర్మల్, తెలంగాణ.

శాఖ చిరునామా: H. నం: **5-179**/A, ఎదురుగా: విజయ హై స్కూల్, మంజులాపూర్ రోడ్, నిర్మల్ టౌన్ & నిర్మల్ జిల్లా, నిర్మల్, తెలంగాణ-**504106.**

చివరి పని దినం: బుధవారం, ఆగస్టు **5, 2026.** మూసివేతకు కారణం: శాఖల విలీనం.

వినియోగదారుల కోసం ఏర్పాట్లు: పై శాఖకు సంబంధించిన వినియోగదారులందరూ గమనించవలసినదేమనగా, వారి రుణ ఖాతా మరియు కంపెనీతో వారి సంబంధం ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగుతాయి. ప్రస్తుత వినియోగదారులకు నిరంతర సేవలను అందించదాన్ని నిర్ధారించదానికి, అన్ని ఖాతాలు, సేవలు మరియు వినియోగదారుల బాధ్యతలు ఈ క్రింది శాఖకు బదిలీ చేయబడతాయి మరియు/లేదా కంపెనీ యొక్క కేంద్రీకృత వినియోగదారు సేవల విభాగం ద్వారా నిర్వహించబడతాయి: శాఖ పేరు: కామారెడ్డి శాఖ,తెలంగాణ. శాఖ చిరునామా: ఇంటి నం: **9-66, 2**వ అంతస్తు, వాణి నవశక్తి బీడీ కంపెనీ ఎదురుగా, నిజాంసాగర్ రోడ్డు, కామారెడ్డి పట్టణం & జిల్లా, కామారెడ్డి, తెలంగాణ - **503111.**

కేంద్రీకృత వినియోగదారుల మద్దతు: సంప్రదింపు సంఖ్య: **1800 313 3525** ఈమెయిల్ ID: hello@arthan.finance

శాఖ మూసివేత కారణంగా అన్ని రికార్డులు, పత్రాలు మరియు వినియోగదారుల బాధ్యతలపై ఎటువంటి ప్రభావం ఉండదు. ఏదైనా సహాయం లేదా వివరణ కోసం, వినియోగదారులు పైన పేర్కొన్న శాఖను సందర్శించవచ్చు లేదా కేంద్రీకృత వినియోగదారుల సహాయ కేంద్రాన్ని సంప్రదించవచ్చు. ఈ నోటీసు ప్రతి కంపెనీ వెబ్‌సైట్‌లో కూడా అందుబాటులో ఉంది.

అర్థన్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

తేదీ: **30.04.2026** సంతకం/-

స్థలం: ముంబై ముఖ్య అధికారి

## ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలి.. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి

అల్వాల్, ఏప్రిల్ 29 (ప్రజాదర్బార్) : రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సంబంధిత అధికారులను సూచించారు. ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బుధవారం అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ వార్డు కార్యాలయంలో కొనసాగుతున్న బస్తి దవాఖానను కలెక్టర్ మను చౌదరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖానలో అందిస్తున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, ఔషధాల లభ్యత, రోగులకు అందిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు. వైద్య సిబ్బందితో మాట్లాడి సేవల నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేలకు అంటుకున్న హై వోల్టేజ్ ట్రాన్స్‌ఫార్మర్.

మేళ్లచెరువు: ఏప్రిల్ 29 (ప్రజా దర్బార్) మేళ్లచెరువు మండల కేంద్రంలోని హుజూర్‌నగర్ ప్రధాన రహదారిపై ఉన్న మన దాబా రెస్టారెంట్ సమీపంలో గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నిర్వహణ అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ట్రాన్స్‌ఫార్మర్ భద్రత గాలికొదిలేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సాధారణంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు భూమికి కొంత ఎత్తులో ఉండాలి. కానీ, ఇక్కడ ట్రాన్స్‌ఫార్మర్ కనీసం మూడు అడుగుల ఎత్తు కూడా లేకపోవడం గమనార్హం. దీనివల్ల అటుగా వెళ్లే పాదచారులకు, ముఖ్యంగా చిన్నారులకు ఎప్పుడూ ముప్పు పొంచి ఉంటోంది. అంతేగాక వర్షాకాలంలో వరద సంభవించినప్పుడు ట్రాన్స్ఫారానికి దగ్గరగా ప్రవహిస్తుంది. ఏదో మొక్కుబడిగా చుట్టూ కంచె ఏర్పాటు చేసినా, అది నామమాత్రంగానే కనిపిస్తోంది. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఉన్న కంచెలో, పిచ్చిమొక్కలు భారీగా పెరిగిపోయాయి. వీటిని తొలగించడంలో అధికారులు ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదు. ఫలితంగా చిన్నపాటి గాలి వీచినా కొమ్మలు తీగలకు తగిలి షార్ట్ సర్క్యూట్ సంభవిస్తోంది. దీనివల్ల ఆ ప్రాంతంలో తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ కిందనే పిచ్చిమొక్కలు ఉండటంతో మేత కోసం పశువులు, గొర్రెలు, మేకలు అటువైపు వెళ్తున్నాయి. కంచె సరిగ్గా లేకపోవడంతో ఏదైనా అపశ్రుతి జరిగి పశువులు విద్యుత్ ఘాతానికి గురైతే బాధ్యత ఎవరిది? అని స్థానికులు అధికారులను నిలదీస్తున్నారు. ఏదైనా పెద్ద ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి, ట్రాన్స్‌ఫార్మర్ ఎత్తు పెంచి, చుట్టూ ఉన్న చెట్లను తొలగించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పోలీస్ కొత్త బాస్... అందుకో మా గౌరవ సెల్యూట్..

**- ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్.. నేడు డీజీపీ శివధర్‌రెడ్డి పదవీ విరమణ... నేడు రాష్ట్ర డీజీపీగా ఆనంద్ బాధ్యతల స్వీకరణ ...22 ఏళ్ల వయసులో తొలి ప్రయత్నంలోనే ఐపీఎస్ కు ఎంపిక.... నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో పోస్టింగ్.....తెలంగాణ బిడ్డ....హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో విద్యాభ్యాసం.**

కొత్తూరు, ఎప్రిల్ 29 (ప్రజా దర్బార్): నీతికి నిలువుటద్దం..శాంతికి చిరునామా...ఖరీదైన ఖాకీ డ్రెస్సులో నిబద్ధత..తెలంగాణ రక్షణ కేతువుగా సగర్వ విన్యాసం. హైదరాబాద్ కమిషనర్‌గా శాంతిని నెలకొల్పి నేడు రాష్ట్ర పోలీస్ బాస్‌గా అడుగుపెట్టి..చట్టం ముందు అందరూ సమానమేనని.నిరూపించే ధీశాలి... మన సీవీ ఆనంద్.ధీరత్వానికి మారుపేరు..క్రమశిక్షణ కవచం. కర్తవ్య నిర్వహణ లక్ష్యం..నేరస్తుల గుండెల్లో గుబులు రేపుతూ..ప్రజల గుండెల్లో భరోసా నింపుతూ...

రాష్ట్ర నూతన డీజీపీగా బాధ్యత చేపట్టి

పోలీస్ వ్యవస్థకు కొత్త వెలుగునిస్తూ..ప్రజా క్షేమమే పరమావధిగా సాగాలని రాష్ట్ర నూతన డీజీపీ సివి ఆనంద్ పై ప్రత్యేక కథనం.రాష్ట్ర నూతన డీజీపీగా 1991 బ్యాచ్ కు చెందిన ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. యూపీఎస్సీ ఎంప్యానెల్ నివేదిక ప్రకారం సీవీ ఆనంద్‌ను పూర్తి స్థాయి డీజీపీగా నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రస్తుత డీజీపీ శివధర్‌రెడ్డి గురువారం పదవీ విరమణ చేయనున్నారు. ఆ తర్వాత సీవీ ఆనంద్ బాధ్యతలు స్వీకరిస్తారు. వాస్తవానికి శివధర్ రెడ్డిని డీజీపీగా నియమించడం యూపీఎస్సీ నియామక ప్రక్రియకు వ్యతిరేకంగా జరిగిందని కొందరు సుప్రీంకోర్టులో కేసు వేయడంతో యూపీఎస్సీ నియమాల ప్రకారం జాబితా రూపొందించాలని రాష్ట్ర ప్ర భుత్వాన్ని కోర్టు ఆదేశించింది. ఈ మేరకు ప్రభుత్వం సీనియర్ ఐపీఎస్‌ల పేర్లతో కూడిన జాబితాను పంపించగా.. సీవీ ఆనంద్, వినాయక్‌ప్రభాకర్ ఆప్టే, సౌమ్యామిశ్రాల పేర్లను షార్ట్ లిస్టు చేసి యూపీఎస్సి ప్రభుత్వానికి తిరిగి పంపింది. వీరిలో ఆనంద్‌ను ప్రభుత్వం ఎంపిక చేసింది. కొత్త డీజీపీగా సీవీ ఆనంద్‌ను ప్రభుత్వం నియమించనున్నట్లు విషయం తెలిసిందే.

హైదరాబాద్‌లో విద్యాభ్యాసం.

22 ఏళ్ల వయస్సులోనే ఐపీఎస్ సాధించిన సీవీ ఆనంద్ పక్కా హైదరాబాదీ. ఆయన తండ్రి చామ దామోదర్‌రెడ్డి, తల్లి యశోదాదేవి రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ మండలం కుంట్లూరు గ్రామానికి చెందినవారు. వారు హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. పాతబస్తీలోని జజ్జిఖానా మెటర్నిటీ ఆస్పత్రిలో 1968 జూన్ 5వ తేదీన ఆనంద్ జన్మించారు. దామోదర్‌రెడ్డి అటవీశాఖలో ఫారెస్టు రేంజర్‌గా పని చేస్తూ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టుగా పదవీ విరమణ చేశారు. సీవీ ఆనంద్ విద్యాభ్యాసమంతా హైదరాబాద్‌లోనే కొనసాగింది. విద్యారణ్య హైస్కూల్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో చదివారు. క్రీడల్లోనూ రాణించారు. హైదరాబాద్ అండర్ 19 క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహించి 1986లో ఇంగ్లాండ్ పర్యటనలో పాల్గొన్నారు.

నిజాం కాలేజీలో బీఏ, ఉస్మానియాలో ఎంఏ.

నిజాం కాలేజీలో బీఏ, ఉస్మానియాలో ఎంఏ (ఎకనామిక్స్) పూర్తి చేశారు. రంజీ ట్రోఫీలో అవకాశం రాకపోవటంతో, 1990లో సివిల్ సర్వీసెస్ మీద దృష్టి పెట్టారు. 22 ఏళ్ల వయస్సులో తొలి ప్రయత్నంలోనే ఐపీఎస్‌కు ఎంపికయ్యారు.

నక్సల్ ప్రభావిత జిల్లాల్లో పోస్టింగ్.

వరంగల్ రూరల్ సబ్‌డివిజన్ ఏఎస్పీ, బెల్లంపల్లి అదనపు ఎస్పీ ఆపరేషన్స్, నిజామాబాద్ ఎస్పీగా దాదాపు ఏడేళ్లు నక్సల్స్ ప్రభావిత ప్రాంతంలో సీవీ ఆనంద్ పనిచేస్తూ పలు కీలక ఆపరేషన్లలో పాల్గొన్నారు. రాష్ట్రపతి శౌర్య పతకాన్ని అందుకున్నారు. 2000-2001 మధ్య కృష్ణా జిల్లా ఎస్పీగా బాధ్యతలు నిర్వర్తించారు. 2001-04 మధ్య కాలంలో హైదరాబాద్ కమిషనరేట్‌లోని ఈస్ట్‌జోన్, సెంట్రల్‌జోన్ల డీసీపీగా పనిచేస్తూ తనదైన ముద్ర వేశారు. హుస్సేన్ సాగర్ వద్ద లేక్ పోలీసింగ్‌ను ప్రారంభించారు. ఇది వందల మంది ప్రాణాలను కాపాడటానికి దోహదపడింది. గణేశ్ నిమజ్జనం సందర్భంగా లారీలకు, క్రేన్లకు నెంబరింగ్, కోడింగ్ విధానాన్ని ఆయనే ప్రారంభించారు. డీఐజీగా పదోన్నతి పొందిన తర్వాత సీవీ ఆనంద్‌ను సీఐడీలోని ఆర్థిక నేరాల విభాగంలో నియమించారు. ఆ సమయంలోనే రాష్ట్రంలో సంచలనం సృష్టించిన కృషి బ్యాంకు స్కామ్ సూత్రధారి కొనరాజు వెంకటేశ్వరరావును బ్యాంకాక్ నుంచి పట్టుకొచ్చారు. తర్వాత ఏలూరు రేంజ్ డీఐజీగా, విజయవాడ కమిషనర్‌గా ఆనంద్ పని చేశారు. విజయవాడలో రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపి సంచలనం సృష్టించారు. అనంతరం, ఎక్సైజ్ విభాగంలో డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు.

ట్రాఫిక్ కమిషనర్‌గా రోడ్లపై విధులు.

ఐజీగా పదోన్నతి పొందిన తర్వాత హైదరాబాద్ ట్రాఫిక్ విభాగంలో అదనపు కమిషనర్‌గా సీవీ ఆనంద్ మూడున్నరేళ్లు సేవలందించారు. ఈ చలాన్, డ్రంక్ డ్రైవింగ్, లేన్ డిసిప్లేన్, ట్రాఫిక్ సిగ్నల్ సింక్రనైజేషన్ తదితర నూతన సంస్కరణలను ప్రవేశపెట్టారు. ఆనంద్ ట్రాఫిక్ విభాగంలో పనిచేసినంత కాలం ప్రతిరోజు కనీసం మూడు నుంచి నాలుగు గంటలు రోడ్ల మీదనే ఉండేవారు. ట్రాఫిక్ పోలీసుల పరిస్థితి చూసి ఆందోళన చెంది.. వారికి 30శాతం అదనపు భత్యం అవసరమని



ప్రభుత్వాన్ని ఒప్పించి సాధించారు. 2013 నుంచి 2016 వరకు సైబరాబాద్ కమిషనర్‌గా పనిచేశా రు. భూ వివాదాలపై స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసిజర్ (ఎస్ఓపీ) రూపొందించి, అమలు చేయడం ద్వారా పోలీసులను భూ వివాదాలకు దూరం చేశారు. అదనపు డీజీగా పదోన్నతి పొందిన తర్వాత పౌర సరఫరాల శాఖ కమిషనర్‌గా పని చేస్తూ రేషన్ దుకాణాల్లో ఈ-పాస్ విధానాన్ని ప్రవేశపెట్టారు. సీఐఎస్ఎఫ్‌కు డిప్యూటేషన్‌పై వె ళ్లారు. ఎన్ఐఎస్ఏ డైరక్టర్‌గా కొన్నాళ్లు పని చేశా రు. 2021లో హైదరాబాద్ సీపీగా నియమితులయ్యారు. 2024లో కొన్నాళ్లు ఏసీబీ డీజీగా చేశారు. గత ఏడాది సెప్టెంబరులో హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు.

కుటుంబ నేపథ్యం.!.

నిజాం కాలేజీలో తన సహాధ్యాయి లలితను సీవీ ఆనంద్ ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమారులు. ఒక కుమారుడు వీఎఫ్ఎక్స్ రంగంలో రాణిస్తుంటే మరో కుమారుడు మిలింద్ క్రికెట్ రంగంలో ఉన్నారు. హైదరాబాద్ సీనియర్ టీమ్ కెప్టెన్‌గా మిలింద్ ఉన్నారు. సీవీ ఆనంద్ ఇప్పటికీ క్రీడల్లో ప్రతిభను చూపుతున్నారు. సికింద్రాబాద్ క్లబ్ తరపున 2025-26 సీజన్‌లో ఆయన ఐదు సెంచరీలు చేశారు. టెన్నిస్‌లోనూ జాతీయ స్థాయిలో పతకాలు సాధించారు.నేడు రాష్ట్ర డిజిపీ గా బాధ్యతలు చేపడుతున్న సివి, ఆనంద్ అందుకో మా గౌరవ సెల్యూట్.

# విషాన్ని "అరువు తెచ్చుకునే" విచిత్ర పాము - ప్రకృతి సృష్టిలో అద్భుత రహస్యం బయటపడింది

కొందుర్గు ఏప్రిల్ 29(ప్రజాదర్బార్):-ప్రకృతి లోకంలో ప్రతి జీవి తన మనుగడ కోసం ప్రత్యేకమైన మార్గాలను ఎంచుకుంటుంది. సాధారణంగా పాము అంటే విషపూరిత దాడి చేసే జీవి అని మనకు తెలిసిన భావన. కానీ ఈ భావనకు పూర్తి విరుద్ధంగా నిలిచే ఒక విచిత్రమైన పాము శాస్త్రవేత్తలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అదే రెడ్ నెక్డ్ కీల్‌బ్యాక్ అనే అరుదైన పాము జాతి.

--జన్యుపరంగా విషం లేదు... కానీ ప్రమాదకరమే!

ఈ పాముకు స్వతహాగా విషాన్ని తయారు చేసే శక్తి ఉండదు. అంటే దీని శరీరంలో ఇతర విషపాముల్లా విషగ్రంథులు ఉండవు. అయినప్పటికీ ఇది ప్రమాదకరమైన విషపూరిత పాముల జాబితాలో చేరింది. కారణం -- ఇది "విషాన్ని దొంగిలిస్తుంది"!

--కప్పల నుంచే విషం సేకరణ

రెడ్ నెక్డ్ కీల్‌బ్యాక్ ప్రధానంగా విషపూరితమైన కప్పలను వేటాడి తింటుంది. ముఖ్యంగా టోడ్ జాతి కప్పల చర్మంలో ఉండే బలమైన టాక్సిన్స్‌ను ఇది జీర్ణించకుండా, శరీరంలో నిల్వ చేసుకుంటుంది. ఆ విషరసాయనాలు రక్తప్రవాహం ద్వారా పాము మెడ వెనుక భాగంలో ఉండే ప్రత్యేక గ్రంథులకు చేరుతాయి.

--మెడ వెనుక దాగి ఉన్న "రహస్య ఆయుధం"

ఈ పాము మెడ వెనుక భాగంలో "నూచల్ గ్రంథులు"అనే ప్రత్యేక నిల్వ కేంద్రాలు ఉంటాయి. ఇవే ఈ పాముకు అసలు రక్షణ వ్యవస్థ. శత్రువు దాడి చేసినప్పుడు ఈ గ్రంథుల నుంచి విషాన్ని విడుదల చేస్తూ శత్రువును భయపెడుతుంది లేదా దూరం చేస్తుంది.

--తెలివైన ప్రవర్తన -- విషం ఉంటే దూకుడు, లేకపోతే పారిపోవడం

శాస్త్రవేత్తల పరిశోధనల ప్రకారం ఈ పాములు తమ శరీరంలో ఎంత విషం నిల్వలో ఉందో అంచనా వేసే సామర్థ్యం కలిగి ఉంటాయి. విషం ఎక్కువగా ఉంటే ? దూకుడుగా ఎదుర్కొంటాయి విషం లేకపోతే ? నిశ్శబ్దంగా తప్పించుకుంటాయి ఇది ప్రకృతిలో చాలా అరుదైన "స్మార్ట్ డిఫెన్స్ సిస్టమ్"గా భావిస్తున్నారు.

--శాస్త్రవేత్తల పరిశోధనలో వెలుగులోకి వచ్చిన అంశాలు

జపాన్‌లోని నాగోయా విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రవేత్తలు చేసిన అధ్యయనంలో ఈ పాముల ప్రవర్తనపై ఆసక్తికర విషయాలు బయటపడ్డాయి.

ఇవి కేవలం అవకాశవాదంగా కాకుండా, తమ రక్షణ స్థాయిని బట్టి నిర్ణయాలు తీసుకుంటాయి

కొన్ని సందర్భాల్లో విషం లేకపోయినా కూడా శత్రువులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తాయి

ఈ లక్షణాన్ని "సీక్వెస్టరింగ్" అని పిలుస్తారు -- అంటే ఇతర జీవుల నుంచి రసాయనాలను సేకరించి దాచుకోవడం

--ప్రకృతి వింతలకు నిలువెత్తు ఉదాహరణ

రెడ్ నెక్డ్ కీల్‌బ్యాక్ కథ ప్రకృతి ఎంత అద్భుతంగా పనిచేస్తుందో చూపిస్తుంది.



తనకు లేని శక్తిని ఇతర జీవుల నుంచి సేకరించి, దాన్ని ఆయుధంగా మార్చుకోవడం అనేది నిజంగా ఆశ్చర్యకరం. ఇది జీవవైవిధ్యంలో ఒక ప్రత్యేకమైన పరిణామక్రమానికి ఉదాహరణగా నిలుస్తోంది. ప్రకృతి ప్రతి జీవికి మనుగడ కోసం ఒక ప్రత్యేకమైన వరం ఇస్తుంది. ఈ పాము విషయంలో అది "అరువు తెచ్చుకున్న విషం". తన ఆహారాన్నే ఆయుధంగా మార్చుకుని బ్రతికే ఈ పాము కథ, మనకు ప్రకృతి రహస్యాలపై కొత్త దృష్టిని ఇస్తోంది

## రైతులను దోపిడి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



దండేపల్లి, ఏప్రిల్ 29,(ప్రజా దర్బార్) : రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నిలువు దోపిడీ చేస్తుందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ ఎర్రబెల్లి విమర్శించారు.దండేపల్లి మండలం మ్యాదరిపేట్ వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కట్టింగ్ లేకుండా వెంటనే వడ్లు కొనుగోలు చేసి రశీదు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వరి కొనుగోలు ప్రారంభం అయ్యి నెల రోజులు దాటిన ఇప్పటి వరకు కొనుగోలు ప్రారంభించక పోవడంతో రైతులు అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించిన ధాన్యాన్ని వెంటనే ఎలాంటి కట్టింగులు లేకుండా కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రమణ రావు,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పత్తిపాక సంతోష్,నాయకులు గోపతి రాజయ్య, చిట్ల శ్రీనివాస్, కృష్ణ మూర్తి, బెడద సురేష్, మొండయ్య, రాస శ్రీనివాస్, పిట్టల అశోక్, బుచ్చన్న, నలిమల మహేష్, లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

## అర్హులైన పాత్రికేయులందరికీ అక్రిడేషన్ కార్డులు అందించాలి -అర్హులైన వారికే అక్రిడేషన్ కమిటీలో స్థానం కల్పించాలి

### -జేజేఏసి జిల్లా కమిటీ డిమాండ్

ప్రజాదర్బార్,ములుగు జిల్లా ప్రతినిధి: జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డులు అందించాలని, అక్రిడేషన్ కమిటీలో నిజమైన అర్హులకే స్థానం కల్పించాలని జిల్లా జర్నలిస్టు జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కలెక్టర్ కు సమర్పించిన ఒక వినతి పత్రంలో కోరారు. నూతనంగా కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన హేమంత్ బోర్ఖేడే కు జాక్ ఆధ్వర్యంలోని జర్నలిస్టు నాయకులు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువ తో సత్కరించారు. ఇదే సందర్భంలో ఇటీవల షెడ్యూలు కులాల హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో దళిత రత్న అవార్డు అందుకున్న ఎనగందుల కొమురయ్య ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జాక్ కన్వీనర్ గుర్రపు శ్రీధర్ మాట్లాడుతూ గతంలో నిజమైన పాత్రికేయులకు అన్యాయం జరుగగా ఆ సమయంలో నిజమైన పాత్రికేయులకు అక్కడే అందేందుకు అప్పటి పాలన యంత్రం అధికారితో మాట్లాడి సమస్యను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. గతంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా నిజమైన పాత్రికేయులకు అక్రిడేషన్ కార్డు అందించాలని అందరూ భావిస్తున్నప్పటికీ కొన్ని సంఘాల నాయకులు తమకు అనుకూలంగా ఉన్న వ్యక్తులకు అక్రిడేషన్ కార్డులు ఇప్పించేందుకు యూనియన్ నుండి లేఖలు తెప్పించుకొని డిపిఆరో కు సమర్పించారు. నూతనంగా ఏర్పాటు చేసిన కమిటీలో ములుగు జిల్లాకు సంబంధంలేని ఒక వ్యక్తితో పాటు అనుభవం లేని వ్యక్తులను కమిటీలో నియమించుకొని ఇష్టానుసారంగా అర్హత లేని వ్యక్తులకు కార్డులు ఇప్పించేందుకు యూనియన్



నాయకులు ప్రయత్నిస్తున్న క్రమంలో ములుగు జిల్లా జర్నలిస్టు జాయింట్ యాక్షన్ కమిటీ పురుడు పోసుకుంది. ఈ క్రమంలో జాక్ ఏర్పడగానే గతంలో పనిచేసిన యూనియన్ నాయకులు ఏకమై నిస్వార్థంగా పనిచేయడానికి ముందుకు వచ్చిన కొంతమంది పాత్రికేయులను తప్పుదోవ పట్టించడమే కాకుండా తమ పొరపాట్లను కప్పి పుచ్చుకోవడానికి జాక్ నాయకులపై ఆరోపణలను చేయడం వారి విజ్ఞతకే వదిలివేస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా జిల్లాలోని పాత్రికేయ మిత్రులు వాస్తవాలు తెలుసుకుని ములుగు జిల్లా జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ లో చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు జినుకల ప్రభాకర్,కమిటీ వ్యవస్థాపకులు ఎనగందుల కొమురయ్య ,భేతి సతీష్,పోలోజు రామ్మూర్తి,సంగ రంజిత్ కుమార్, చల్లగురుగుల రాజువర్ధన్,ఎంపెల్లి ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతులకు ప్రభుత్వ భరోసాలి:జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.

పెద్దపల్లి,ఏప్రిల్ 29(ప్రజాదర్బార్):మొక్కజొన్న రైతులకు ప్రభుత్వ భరోసా కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో మొక్కజొన్న పండించిన రైతులు తమ పంటను కనీస మద్దతు ధర (ఎంఎస్ పి)పై విక్రయించేందుకు జిల్లాలో ప్రత్యేకంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెద్దపల్లి,పోత్కపల్లి,రేగడిమద్దికుంట,ధర్మారం,జూలపల్లి తదితర ప్రాంతాల్లో మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించబడినట్లు తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ క్రాప్ బుకింగ్ వెబ్‌సైట్‌లో పంట నమోదు చేసుకున్న రైతులందరూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో తమ మొక్కజొన్న పంటను విక్రయించవచ్చని తెలిపారు. మొక్కజొన్న పంటను కౌలుగా పండించిన రైతులు సంబంధిత ఏఈఓ ఎ ఈ ఓ ను సంప్రదించి,గ్రామ పంచాయతీ సెక్రటరీ ద్వారా ధృవీకరించబడిన కౌలు ధృవీకరణ పత్రం,కౌలు ఒప్పంద పత్రం (అగ్రిమెంట్ బాండ్),ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను ఏఈఓ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. అనంతరం సంబంధిత ఏఈఓలు కౌలు రైతులను ఆన్‌లైన్‌లో నిర్ధారిస్తారని తెలిపారు. తదుపరి,అదే పత్రాలను కొనుగోలు కేంద్రంలోని సెంటర్ ఇన్‌చార్జ్‌కు సమర్పించిన పక్షంలో మార్క్‌ఫెడ్



అనుమతి తీసుకుని కౌలు రైతులకు కూడా మొక్కజొన్న విక్రయానికి అవకాశం కల్పించబడుతుందని తెలిపారు. అందువల్ల,జిల్లాలోని మొక్కజొన్న రైతులందరూ ఈ సూచనలను పాటించి,కనీస మద్దతు ధర అయిన రూ. 2400 ప్రతి క్వింటాల్‌కు పొందుటకు తమ పంటను కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వరుస విజయాలతో దూసుకుపోతున్న "కాకతీయ గ్రూప్స్ ఆఫ్ స్కూల్స్"




రంగారెడ్డి 29 ఏప్రిల్ (ప్రజాదర్బార్):- విద్యార్థి తీగల యోష్ణ రెడ్డి 583/600 ఎస్పీ నేత్ర చంద్రికా 575/ 600, వర్షిణి మూడెంపల్లి 558/ 600 నందిని కుమారి యాదవ్ 556/600 పల్లెమోని వైష్ణవి 553/600 అంకిత చరసియా 539/600 అభినవ్ కుమార్ 538/ 600 పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో షాద్ నగర్ పట్టణంలోని కాకతీయ గ్రూప్స్ ఆఫ్ స్కూల్స్ సంస్థ దూసుకుపోతుంది. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో షాద్ నగర్ పట్టణంలో రెండో స్థానంలో నిలదొక్కుకున్నారు. పాఠశాల చెందిన ఆరుగురు విద్యార్థి తీగల యోష్ణ రెడ్డి 583/600 ఎజూ నేత్ర చంద్రికా 575/ 600, వర్షిణి మూడెంపల్లి 558/ 600 నందిని కుమారి యాదవ్ 556/600 పల్లెమోని వైష్ణవి 553/600 అంకిత చరసియా 539/ 600 అభినవ్ కుమార్ 538/600విద్యార్థినిలు మంచి మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారని కాకతీయ గ్రూప్స్ ఆఫ్ స్కూల్స్ ప్రిన్సిపల్ సంయుక్త, పాఠశాల డైరెక్టర్ వంశీకృష్ణ, బాల త్రిపుర సుందరి తెలిపారు. మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారని వారు పేర్కొన్నారు. షాద్ నగర్ పట్టణంలో వరుస విజయాలతో దూసుకుపోతూ నంబర్ వన్ గా నిలిచినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపక సిబ్బంది విద్యార్థులు వారి తల్లిదండ్రులకు శుభాభినందనలు తెలిపారు.

## జన గణన -2027శిక్షణ కార్యక్రమం పూర్తి అయింది... మండల తాసిల్దార్ బాబ్జి ప్రసాద్

ప్రజా దర్బార్ చింతకాని ఏప్రిల్ 29...(ప్రతినిధి) త్వరలో జరగబోయే జన గణన -2027 కి సంబంధిచి చింతకాని మండలం కి కేటాయించిన శిక్షణ కార్యక్రమం పూర్తి అయినది ఇట్టి శిక్షణ కార్యక్రమం 24 వ తారీఖు నుండి 29 వ తారీఖు వరకు రెండు బ్యాచ్ ల వారీగా వీణూ కార్యాలయ మీటింగ్ హాల్ నందు శిక్షణ ఇవ్వటం జరిగినది. జనగణన లో ఎలాంటి తప్పిద్దాలు చేయకుండా చింతకాని మండలంలో విజయవంతం గా పూర్తి చేయాలని తహసీల్దార్ గారు సిబ్బంది కి తగు సూచనలు చేయనైనది. మరియు మండల ప్రజలు జనగణన కు సహకరించవలసినదిగా కోరినారు. ఇట్టి శిక్షణ కార్యక్రమం లో వీణూ, వీజూ, వీూూ, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది మరియు్ తీుఖఅవతీం శివ నారాయణ, నాగిరెడ్డి గారు పాల్గొన్నారు. మీడియా మిత్రులకు సమాచారం నిమిత్తం తెలియజేయనైనది. తహసీల్దార్, చింతకాని



# ఫలరాజుకు.... పాయిజెన్...
# మధుర ఫలం మాటున తియ్యని విషం..

**- కలర్ చూసి మోసపోవద్దు.- పండ్లు కోనేముందు జాగ్రత్త.- వ్యాపారుల కాసుల కక్కుర్తి.- మార్కెట్లో నిబంధనలు ఉల్లంఘన- రసాయనాలతో పండ్లను మాగబెడుతున్న వైనం- కార్బైడ్, యిథలిన్ తో ప్రాణాంతక రోగాలు-మామిడిపండ్లలో భయంకరమైన రసాయనాలు.**







కొత్తూరు, ఎప్రిల్ 29 (ప్రజా దర్బార్): మామిడిపండ్ల సీజన్ మొదలవడంతో మార్కెట్లలో జాతీయ రహదారిపై రంగురంగుల పండ్లు ఆకర్షిస్తున్న వాటి వెనుక దాగి ఉన్న ప్రమాదం వినియోగదారులను కలవరపెడుతుంది. వ్యాపారుల అధిక లాభాల ఆశతో కాల్షియం కార్బైడ్,ఇథలిన్ వంటి రసాయనాలతో మామిడిపండ్లను కృత్రిమంగా మాగ బెట్టి విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పైకి మెరిసే రంగుతో కనిపించే ఈ పండ్లు లోపల పచ్చిగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి హానికరమైన రసాయనాలు కలిగి ఉండడంతో ప్రజారోగ్యంపై ముప్పు పెరుగుతుంది. కార్బడ్, ఇథలిన్ వినియోగించవద్దనే నిబంధనలు ఉన్నప్పటికీ అమలులోపం అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ దందా విస్తరిస్తుండగా వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సీజన్ వచ్చేసింది మార్కెట్లో ఇప్పుడు నిగనిగల ఆడే కలర్ ఫుల్ మామిడి పండ్లు దర్శనమిస్తున్నాయి. ఆకర్షణీయమైన పేర్లతో పిలుస్తూ వినియోగదారులకు విక్రయిస్తున్నారు. వయస్సుతో నిమిత్తం లేకుండా మామిడి పండ్లను ప్రతి ఒక్కరు ఆస్వాదిస్తారు. అయితే అసలైన తిరకాసంత ఇక్కడే ఉంది. వినియోగదారుల అభిరుచిని ఆసరాగా చేసుకుని వ్యాపారులు ఫలరాజులు విషతుల్యంగా మారుస్తున్నారు. మామిడికాయలు త్వరగా పండాలని రసయానాలతో మాగ పెడుతున్నారు. పైకి పసుపు పచ్చగా కనిపిస్తే చాలు జనాలు కొనేస్తారులే అనే నిర్లక్ష్యంతో వాటిని అమ్ముతున్నారు. లోగుట్టు తెలియక తింటున్న పండ్ల ప్రియులు వాటిని తిని ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది వ్యాపారులు తమ స్వలాభం కోసం అత్యాశతో ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్నారు. ఇదే విషయాన్ని ఎన్నో సందర్భాల్లో ఎన్నో సంవత్సరాలుగా వినియోగదారుల హక్కుల సంస్థ చెబుతూనే ఉంది. మార్కెట్ లోకి మామిడిపండు వచ్చిన ప్రతిసారి టోకు వ్యాపారులకు ఇదంతా వివరిస్తుంది. కానీ వాళ్లు పట్టించుకుంటే గా అందుకే ఈ సమస్య సమస్యగానే ఉండిపోతుంది. ఎప్పుడో ఒకసారి కన్స్యూమర్ రైట్స్ ఫోరం అధికారులు సమాచారం అందుకుని తనిఖీలు చేస్తే అప్పుడే కాస్త హడావుడిగా ఉంటుంది. సరిగ్గా మాగని పండ్ల మధ్యలో ఇథలిన్ పెట్టినప్పుడు అందులో నుంచి గ్యాస్ విడుదలవుతుంది. ఈ కారణంగా పండ్లలో చైన్ రియాక్షన్ జరుగుతుంది. ఎంజైమ్ వల్ల క్రమంగా పండు మెత్తబడుతుంది. అప్పటివరకు పండులో ఉండే గ్రీన్ క్లోరోఫిల్ తొలగిపోయి పండు పసుపు రంగులోకి వస్తుంది. అందుకే మామిడి పండ్లు అంతగా రంగు కనిపిస్తాయి వాటిని చూసి ఇవి బాగా పండిన పండ్లు అని అంతా కొనేస్తారు.

-ఇది చాలా హానికరం.

క్యాల్షియం కార్బైట్ కూడా ఇంతే ఇందులో నుంచి విడుదల అయ్యే ఆసిటిలిన్ గ్యాస్ పండును త్వరగా మాగేలా చేస్తుంది. క్యాల్షియం కార్బైడ్ లో ఆరెన్సిక్ ఫాస్ఫరస్ ఉంటాయి. ఇవి చాలా హానికరం పండ్లు త్వరగా మాగేలా చేసినప్పటికీ ఏమాత్రం రుచి లేకుండా చేస్తుంది నిజానికి భారత్ సహా ఎన్నో దేశాల్లో ఈ రసయన వాడకాన్ని నిషేధించారు అయినా ఇష్టమొచ్చినట్లుగా వాడేస్తూనే ఉన్నారు. మామిడికాయలను చెట్టు నుంచి సేకరించిన వెంటనే బాక్సులలో పెట్టి ఈ క్యాల్షియం కార్బైడ్ పొట్లాలను అందులో ఉంచుతున్నారు. అలాగే ఒకచోట నుంచి మరోచోటకు సరఫరా చేస్తున్నారు. మన రాష్ట్రం నుంచి బంగినపల్లి, తోతాపురి, అమరపాలి, రసాలు, లాంటి పండ్లు స్థానికంగానే కాకుండా విదేశాలకు ఎగుమతి అవుతుంటాయి. అయితే ఎగుమతుల ద్వారా ఆదాయం పెంచుకోవడం కోసం క్యాల్షియం కార్బైడ్ అధికంగా వాడుతున్నారు. ఇదే అతిపెద్ద సమస్యగా మారుతుంది. పైకి పండు మాగినట్టు కనిపించినా లోపల మాత్రం అలాగే పచ్చిగానే ఉంటుంది. అది కోసినప్పుడు కానీ తెలియదు.

ఎలా వినియోగించాలి.

పండ్లను ఎలా మాగబెట్టాలి అని ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా స్పష్టమైన నిబంధనలు ఎప్పుడో విధించింది. దీని ప్రకారం క్యాల్షియం కార్బైడ్ వాడకం పూర్తిగా నిషేధం. ఇథలీన్ వాడొచ్చు. కానీ దీనికి కొన్ని పరిమితులు ఉన్నాయి. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం ఇథలిన్ నేరుగా మామిడి పండ్లకు తాకేలా అస్సలు ఉంచకూడదు. సెల్యూలోస్ మెంబ్రస్ సాచెట్స్ లో ఇథలిన్ పెట్టి బాక్సులలో ఉంచాలి. అంతేకాదు ఇథలిన్ కెమికల్ ను 10- 15 కిలోల పండ్లలో రెండు ప్యాకెట్లకు మించి వాడకూడదు. పైగా వీటిని నేరుగా పండ్లకు తాకేటట్టుగా ఉంచకూడదు. ఏదైనా రంధ్రాలున్న డబ్బా లేదా సంచిలో పెట్టి ఉంచాలి. అప్పుడే స్యాచేట్స్ నుంచి గ్యాస్ విడుదలై పండ్లు మాగుతాయి. వ్యాపారులు మాత్రం ఒకేసారి పెద్ద మొత్తంలో పండ్లు మాగాలని నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి సాచేట్లు వాడుతున్నారు.

ఆరోగ్యం గోవిందో...గోవిందా.

ఇలా కృత్రిమంగా పండ్లను మాగ పెట్టడం వల్ల వాటిని తిన్న వారికి ఎన్నో అనారోగ్య సమస్యలు వస్తాయి ముఖ్యంగా కాల్షియం కార్బైట్ గురించి ముందు చెప్పుకోవాలి ఇందాకే చెప్పుకున్నట్లుగా ఇందులో హానికరమైన ఆర్సనిక్ ఫాస్ఫరస్ ఉంటాయి. కొన్నిసార్లు రక్త విరేచనాలు అయ్యే ప్రమాదం కూడా ఉంది. తర్వాత నరాలపైన ప్రభావం పడుతుంది. తలనొప్పి, కళ్ళు తిరగడం, అయోమయం, మూడ్ స్వింగ్స్ భావోద్వేగాలు అదుపులో లేకపోవడం లాంటి సింటమ్స్ కనిపిస్తాయి. ఇవన్నీ కలిసి ఒక రకమైన ఆందోళన తలెత్తుతుంది. వీటితోపాటు నోటిలో పూత, చాతిలో మంట, గొంతులో దురద లాంటివి ఇబ్బంది పెడతాయి. కొంతమందిలో శ్వాసకోశ సమస్యలు వస్తాయి. ఊపిరి అందకపోవడం విపరీతంగా దగ్గు రావడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇథలిన్ వినియోగం ఎక్కువగా ఉన్న ఇవే ఇబ్బందులు తప్పవు.

జరిమానా తో పాటు జైలు శిక్ష.

ప్రివెన్షన్ ఆఫ్ ఫుడ్ అడల్టరేషన్ పిఎఫ్ఏ 1954 చట్టం 2011 ఆహార భద్రత ప్రమాణాల ప్రకారం కాల్షియం కార్బైడ్ వాడకంపై నిషేధం ఉంది. ఈ నిబంధనల ఉల్లంఘించిన వారికి గరిష్టంగా మూడేళ్ల జైలు శిక్షతోపాటు 1000 రూపాయల జరిమానా కూడా విధిస్తారు. ఇది అంత పకడ్బందీగా అమలు కావడం లేదన్న విమర్శలు ఎప్పటినుంచో ఉన్నాయి. అందుకే ఈ స్థాయిలో ఈ దందా కొనసాగుతూనే ఉంది. ప్రధానంగా ఆహార సంరక్షణ ప్రమాణాల చట్టం 2006 ప్రకారం కాల్షియం కార్బైడ్ ఇతర రసయానాలతో మామిడిపండ్లను మాగబెట్టినప్పటికీ విక్రయించిన ఏడాది పాటు జైలు శిక్షతోపాటు రూ, 3 లక్షల జరిమానా విధించే అవకాశం ఉంది. అయితే కొన్ని సంవత్సరాలుగా అధికారులు ఎక్కడ దాడులు నిర్వహించిన దాఖలాలు లేకపోవడం ఆశ్చర్యకరం. దీంతో ఇదే అదునుగా భావించిన విక్రయదారులు విచ్చలవిడిగా ప్రమాదకర రసయానాలతో మాగబెట్టిన మామిడిపండ్లను విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్నారు. అంతేకాకుండా వ్యాపారులు పక్వానికి రాకముందే మామిడికాయలను కోసేసి మండి లకు తరలించి కార్బైడ్ ఇతర ప్రమాదకర రసాయనాలను వినియోగించి పండ్లను మాగబెడుతున్నారు. ఈ మాగబెట్టిన వాటిని మార్కెట్లకు తరలించి విక్రయిస్తున్నారు. వీధి వ్యాపారులు మండీలలో నుంచి వీటిని తెచ్చుకొని విక్రయాలను సాగిస్తూ అనారోగ్యాన్ని పంచుతున్నారు.

పుచ్చ పండు తిని నలుగురు మృతి.

రెండు రోజుల క్రితం ముంబైలో ఒక సంఘటన చోటుచేసుకుని నలుగురు మృతి చెందిన విషయం విధితమే ముంబైకి చెందిన ఒక కుటుంబం ఒక వేడుకకు వెళ్లి బిర్యాని తిని రాత్రి 12 గంటల ప్రాంతంలో పుచ్చ పండును తినడంతో అకస్మాత్తుగా అనారోగ్యానికి గురయ్యారు. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించినప్పటికీ పరిస్థితి విషమించడంతో నలుగురు మృత్యువాత పడ్డారు. కేవలం పుచ్చపండులో రంగు కోసం వేసిన ఇంజక్షన్ వల్లే నలుగురు మృత్యువాత పడ్డారని ప్రచారం మాధ్యమాలలో ప్రచారం జరుగుతుంది. ఈ ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

## విద్యార్థులు బాధ్యత గల పౌరులుగా ఎదగాలి

### -విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 (ప్రజా దర్బార్): విద్యార్థులు టీనేజ్ లో కలిగే ఆకర్షణల పట్ల అప్రమ త్తంగా ఉండాలని, అవగాహనతో ముందుకెళ్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్య క్రమంలో భాగంగా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో నిర్వ హిస్తున్న వారోత్సవాలను పురస్క రించు కొని బుధవారం గోనుపా డులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు బాలల భద్రత, రక్షణ, దత్తత, ఆఫ్టర్ కేర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యు వత క్షణికావేశంలో దారి తప్పితే వారి జీవితం మొత్తం అంధకారం అవుతుందన్నారు. విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉంటే మంచి పౌరులుగా ఎదగవ చ్చన్నారు. గత రెండేళ్లుగా జోగులాంబ గద్వాల జిల్లాలో పోక్సో కేసులుపెరుగుతున్నాయని, చిన్నారుల భద్రత విషయంలో తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందన్నారు. అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్పైఅవగాహనకల్పించాలన్నారు. విద్యార్థులు వృత్తి విద్య కోర్సు లను అవగాహనతో నేర్చుకుంటే ఉద్యోగాలే కాకుండా ఇతర వృత్తు ల్లోనూ రాణిం చవచ్చున్నారు. ప్రభు త్వ ఉద్యోగాలు ప్రతి ఒక్కరికి రాకపోయినా నిరుద్యోగులు ప్రైవేట్ రంగంలోనూ రాణిం చేందుకు ప్రభుత్వం అనేక ఉపాధి అవకాశాలను కల్పిస్తోందన్నారు. గద్వాలలో అడ్వాన్స్డ్




టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)ను ప్రారంభించడం జరిగిందని, విద్యార్థులు తాము ఎంచుకున్న రంగాల్లో రాణించేం దుకు అవసరమైన నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్య క్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తమ తల్లిదండ్రుల ఆకాంక్షలకు అను గుణంగా విద్యార్థులు కేరీరును మలుచుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం డ్రగ్స్ నివారణ పై, పిల్లల భద్రతపై ము ద్రించిన పలు గోడ పత్రికలను కలెక్టర్, ఇతర అధికారులు విడుదల చేశారు. అంతకుముందు పలువురు విద్యార్థులు మాట్లాడా రు. సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రదీప్ విద్యా ర్థులకు డ్రగ్స్, ఇతర అంశా లపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ సునంద, కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్, బాలల సంరక్షణ అధికారి నరసింహ, ఇతర అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్

కోదాడ,ఏప్రిల్ 29(ప్రజాదర్బార్): ఓ ప్రయాణికురాలు బస్సులో మర్చిపోయిన విలువైన బంగారు వస్తువులను బాధితుడికి అందజేసి నిజాయితీ చాటుకున్నాడు ఆర్టీసీ కండక్టర్. కోదాడ డిపోకు చెందిన కండక్టర్ జి.శ్రీధర్ ఈ నెల 20 న కోదాడ నుండి ముదిగొండ కు వెళ్తున్న బస్సు లో ఒక ప్రయాణికురాలు ఐదు గ్రాముల బంగారు మాటీలు సీటు మీద మరచి దిగిపోయారు. ఈ విషయాన్నీ గమనించిన కండక్టర్ బాధ్యతతో ఆ బంగారు వస్తువులను సురక్షితంగా కోదాడ డిపోకు తీసుకువచ్చి అధికారులకు అప్పగించాడు. తదుపరి వారు అన్ని విధాలుగా విచారణ నిర్వహించి ఆ బంగారు వస్తువుల అసలు ప్రయాణికురాలని గుర్తించారు.



## మత్తు పదార్థాలు, బ్యాంకు ఓటీపీ మోసాలపై పోలీసుల అవగాహన కార్యక్రమం



జన్నారం, ఏప్రిల్ 29 (ప్రజాదర్బార్)జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలో మత్తు పదార్థాల వినియోగం మరియు బ్యాంకు ఓటీపీ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని మంగళవారం పోలీసులు ఎస్ఐ ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ, మత్తు పదార్థాల వలన యువత భవిష్యత్తు నాశనం అవుతుందని, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. అలాగే, బ్యాంకుల పేరుతో వచ్చే కాల్స్ లేదా సందేశాలపై అప్రమత్తంగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీ, బ్యాంక్ వివరాలు ఇతరులతో పంచుకోకూడదని తెలిపాడు . ప్రజలు ఏదైనా అనుమానాస్పద కాల్స్ లేదా మోసాలకు గురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువత పాల్గొని పోలీసుల సూచనలను శ్రద్ధగా విన్నారు. పోలీసులు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు తరచూ నిర్వహిస్తామని తెలిపారు.

## అమరవీరుల స్మారకంతో పోలీసులకు నూతన విశ్రాంతి భవనం -- హుజూరాబాద్‌లో సీపీ గౌష్ ఆలం ప్రారంభ..

హుజురాబాద్/ హుజురాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 29 (ప్రజాదర్బార్): పోలీసు సిబ్బంది సంక్షేమం, వసతి సౌకర్యాల మెరుగుదలకు మరో ముందడుగు పడింది. హుజూరాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్మించిన నూతన "అమరవీరుల స్మారక బ్యారక్ సిబ్బంది విశ్రాంతి భవనం"ను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకునే విధంగా ఈ భవనం నిర్మించామని తెలిపారు. ప్రజల రక్షణ కోసం నిరంతరం కృషి చేసే పోలీసులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించడం ద్వారా ఁ బలపడుతుందని పేర్కొన్నారు. సిబ్బంది ఆరోగ్యం, సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ఆధునిక వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా



స్పందించడానికి సిబ్బందికి సరైన వసతులు అవసరమని, అందుకు హుజూరాబాద్ ఏసీపీ వి. మాధవి, ఇన్స్పెక్టర్లు కరుణాకర్, శ్రీనివాస్, రామకృష్ణ, ఎస్సైలు తిరుపతి, స్వాతి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలకు చేరిన సైబర్ మోసాలు

## --ప్రజల్లో అవగాహన అవసరం! --ఎస్సై రవీందర్ నాయక్ --డిజిటల్ అరెస్టు మోసాలు పెరుగుతున్నాయ్ --అప్రమత్తంగా ఉండండి! --అమాయకులే టార్గెట్!



కొందుర్గు ఏప్రిల్ 29(ప్రజాదర్బార్):- ప్రజాపాలన వ్యవస్థలో పిల్లల భద్రత ఇంకా బలహీనంగా ఉన్న నేపథ్యంలో, సమాజంలోని ప్రతి వర్గం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని పోలీసులు హెచ్చరించారు. కొందుర్గు మండలం పులుసుమామిడి గ్రామ పాఠశాల భవనంలో ఎస్సై రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో ఈ విషయాన్ని స్పష్టంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ మోసాలు, డిజిటల్ అరెస్టులు, ఆన్‌లైన్ రుణ మోసాలు, పెట్టుబడి మోసాలు వంటి వివిధ రకాల సైబర్ నేరాలపై గ్రామ ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తూ నేరగాళ్లు అమాయకులను లక్ష్యంగా చేసుకుంటున్నారని, చిన్నపిల్లలు కూడా ఆన్‌లైన్‌లో మోసాలకు గురయ్యే ప్రమాదం పెరుగుతోందని ఎస్సై రవీందర్ నాయక్ వివరించారు. స్మార్ట్‌ఫోన్ వినియోగం పెరిగిన ఈ కాలంలో పిల్లలు, యువత ఎక్కువ సమయం ఇంటర్నెట్‌లో గడుపుతున్నారని, దీనిని అవకాశంగా తీసుకుని మోసగాళ్లు ఫేక్ కాల్స్, సందేశాలు, లింకులు ద్వారా డేటా దొంగిలించి ఆర్థికంగా నష్టపరుస్తున్నారని హెచ్చరించారు. ముఖ్యంగా "డిజిటల్ అరెస్టు" పేరిట పోలీసులుగా నటిస్తూ బెదిరింపులు చేసి డబ్బులు దోచుకుంటున్న ఘటనలు పెరుగుతున్నాయని తెలిపారు. పేరుతో అడ్వాన్స్ ఫీజులు వసూలు చేయడం, తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తామని చెప్పి డబ్బులు తీసుకోవడం, అధిక లాభాలు వస్తాయని చెప్పి పెట్టుబడులు పెట్టించుకోవడం వంటి మోసాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ లొంగకూడదని సూచించారు. అనుమానాస్పద కాల్స్, మెసేజులు వచ్చినప్పుడు వెంటనే స్పందించకుండా అధికారిక వనరులను సంప్రదించాలని తెలిపారు. సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయడం ద్వారా త్వరితగతిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ నంబర్ ద్వారా బాధితులు తమ డబ్బులను తిరిగి పొందే అవకాశాలు కూడా పెరుగుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనురాధ మేడమ్ మాట్లాడుతూ గ్రామస్థులు, ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లల ఆన్‌లైన్ కార్యకలాపాలపై నిత్యం నిఘా ఉంచాలని సూచించారు. సూపర్‌వైజర్ జ్యోత్స్న, సర్పంచ్ అమర్‌నాథ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు తరచుగా నిర్వహించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో సర్పంచ్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సైబర్ భద్రతపై అవగాహన పెంచుకున్నారు. సారాంశంగా, డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు విస్తరిస్తున్న తరుణంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండటం, అనుమానాస్పద అంశాలను వెంటనే గుర్తించి అధికారులకు సమాచారం ఇవ్వడం ద్వారా సమాజాన్ని రక్షించుకోవచ్చని అధికారులు స్పష్టం చేశారు.

# పెదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం



దండేపల్లి, ఏప్రిల్ 29(ప్రజా దర్బార్) : పెదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర గిరిజన ఆర్థిక అభివృద్ధి సంస్థ చైర్మన్ కోట్నాక తిరుపతి అన్నారు. దండేపల్లి మండలం అల్లీపూర్ గ్రామంలో లింగాల సత్తవ్వ రాములుకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు కాగా ఇంటి నిర్మాణం పూర్తి అవడంతో బుధవారం చైర్మన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలు బహుకరించి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా చైర్మన్ తిరుపతి మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవారికి గూడు కల్పించాలన్నదే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా, నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని హామీ ఇచ్చారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, వారి ఆర్థిక పురోగతికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని వెల్లడించారు. సొంత ఇల్లు అనేది ప్రతి పేద కుటుంబం యొక్క గౌరవం. ఆ గౌరవాన్ని నిలబెట్టే బాధ్యతను మా ప్రభుత్వం తీసుకుందని పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమీటి అధ్యక్షుడు కొత్తపెల్లి నర్సయ్య,ఇందిరమ్మ కమిటీ సభ్యులు వెంబడి శ్రీనివాస్,పుట్టపాక శ్రీనివాస్,మహారాజ్ సతీష్,వార్డు సభ్యులు ఊరడి పున్నం, రాజేందర్,రాజేష్,గంగులు పాల్గొన్నారు.

# శ్రమకు తగ్గ వేతనాలు చెల్లించాలి

## మేడే పోరాట స్ఫూర్తితో లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడుదాం



ముధోల్ నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్29(ప్రజా దర్బార్): చికాగో అమరవీరుల, మేడే స్ఫూర్తి తో కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడుదాం అని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. హరిత పిలుపునిచ్చారు. బుధవారం నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రంలో శివాజీ, చార్ బాయి బీడీ సెంటర్స్ లలో మే డే పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రమకు తగ్గ వేతనాలు, పని పరిస్థితుల మెరుగుదల, పనిగంటలను తగ్గింపులకై కార్మిక వర్గం పోరాడిందని, మే ఒకటి 1886న అమెరికాలోని చికాగో లో 8 గంటల పని దినాన్ని డిమాండ్ చేస్తూ కార్మికులు నిరసనలు, ఆందోళనలు చేపట్టారని, పెట్టుబడిదారి వర్గం ఈ శాంతియుత ప్రదర్శనలపై కాల్పులు జరిపిందని, కార్మికులు తూటాలకు బలయ్యారని తిరుగుబాటు నాయకులను ఉరితీసారని కేసులు పెట్టి తీవ్ర అణిచివేతకు పాల్పడి జైలు శిక్షలు విధించారనీ, ఈ కార్మికుల బలిదానాల రక్త దర్పణులతో మే డే చరిత్ర లో నిలిచిపోయిందని అన్నారు. బీడీ పరిశ్రమను నాశనం చేసే (కోట్ప )చట్టాన్ని రద్దు చేయాలనీ, కనీస పెన్షన్ 9 వేలు ఇవ్వాలని, బీడి పరిశ్రమ లో పని చేస్తున్న కార్మికులందరికి జీవన భృతి చేయూత పెన్షన్, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేసారు. కార్పొరేట్ పెట్టుబడి దారులకు కార్మికుల రక్తాన్ని ధరబోసే చట్టాలను కేంద్రం చేస్తూ, కార్మికులను బానిసలుగా మారుస్తున్నదని, లేబర్ కోడ్స్ రద్దుకై పోరాటాన్ని ఉధృతం చేయండి అనే పిలుపుతో 140 వ మే డే విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భోజన్న, నాగమణి, నవీన్, గంగాధర్, దేవకీ, రాజేశ్వర్, భూమన్న, రాజు, దేవన్న, లక్ష్మన్, ముత్యం తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు మండల పదో తరగతి ఫలితాలలో వివిధ గ్రామాలు....




ఏప్రిల్ 29:(ప్రజా దర్బార్ )పదవ తరగతి ఫలితాల్లో చిలుకూరు మండలంలో 92.64 శాతం ఉత్తీర్ణీత సాధించారు. మండల టాపర్గా ప్రభుత్వ పాఠశాలలో చిలుకూరు జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన బాలేబోయిన శ్రీరామ్ 543 మార్కులతో మండల టాపర్గా నిలిచాడు. ఇదే పాఠశాలకు చెందిన బాణోతు ఐశ్వర్య 539 మార్కులతో మండల ద్వితీయ స్థానంలో నిలిచింది. అలాగే మండల పరిధిలోని మహాత్మా జ్యోతిభా బాలికల పాఠశాలకు చెందిన చింతలూరి భవ్యశ్రీ 553 మార్కులు, ఇదే పాఠశాలకు చెందిన నిహారిక 550 మార్కులు సాధించింది. ప్రైవేట్ పాఠశాల లో మండల పరిధిలోని గ్లోబస్ ఇంటర్నేషనల్ పాఠశాలకు కొడారు కౌశిక్ సాయి 564 మార్కుల సాధించాడు. చిలుకూరు జెడ్పీ పాఠశాలలో 61 మందికి 57 మంది విద్యార్థులు పాసైనారు. అలాగే బేతవోలు జిల్లా పరిషత్ పాఠశాలలో 35 మందికి 28 మంది, జెర్రిపోతులగూడెం పాఠశాలలో 12 మందికి 11 మంది, ఆచార్యులగూడెం జెడ్పీ పాఠశాలలో 8 మందికి 7గురు, కొండాపురంలో ఒక్క విద్యార్థికి ఒక్కరు పాసైనారు. రామాపురం జెడ్పీ పాఠశాలలో 30 మంది 22 మంది విద్యార్థులు పాసైనారు. నారాయణపురం జెడ్సీ పాఠశాలలో 37 మంది విద్యార్థులకు 35 మంది పాసైనారు.

# ధాన్యం కొనుగోలు, తాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

## - భీమదేవరపల్లి మండలంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష--మంత్రి పొన్నం ప్రభాకర్



బీమదేవరపల్లి, ఏప్రిల్ 29 ప్రజాదర్బార్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ, వేసవిలో తాగునీటి సరఫరాపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పురోగతిపై జిల్లా, మండల స్థాయి అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం బుధవారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల పనితీరును సమీక్షించిన మంత్రి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని ఆదేశించారు. ధాన్యాన్ని దూర ప్రాంతాల మిల్లులకు కాకుండా ముల్కనూర్, ఎల్కతుర్తి పరిధిలోని మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వేసవిలో గ్రామాలకు తాగునీటి సరఫరా అంతరాయం లేకుండా చూడాలని, అవసరమైన ప్రాంతాల్లో తక్షణ చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మండలంలోని గ్రామాల్లో వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని, జనగామ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ స్థానిక వైద్యులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో మరింత వేగం పెంచాలని, లబ్ధిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా చర్యలు చేపట్టాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. గృహ ప్రవేశాలు త్వరగా జరిగేలా కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. మండలంలోని రోడ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని, ప్రభుత్వ కార్యాలయాలకు పెయింటింగ్ పనులు చేపట్టాలని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ మోడల్ స్కూల్ వద్ద నిల్వ నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు 'బడిబాట' కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, డ్రాపౌట్స్ లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. వ్యవసాయ రంగంపై ప్రత్యేకంగా దృష్టి సారించిన మంత్రి, ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలని ఉద్యాన శాఖ అధికారులకు సూచించారు. రైతులకు అవగాహన కల్పించి ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచేలా చర్యలు చేపట్టా లని తెలిపారు. సాగునీటి కాలువల పునరుద్ధరణకు చర్యలు తీసుకుని, చెరువుల ఆధారంగా పంటలకు నీరందేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సాగునీటి శాఖ అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పనుల్లో రోడ్లు, ఇతర పనులు సకాలంలో పూర్తి చేయాలని, బిల్లులు కూడా ఆలస్యం కాకుండా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. వర్షాకాలంలో వన మహోత్సవం కార్యక్రమం విజయ వంతం చేసేందుకు మొక్కల నాటకం పై ముందస్తు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని అన్నారు. హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, ఎల్కతుర్తి మార్కెట్ కమిటీ ఛైర్మన్ సంతాజీ, జడ్పీ సీఈవో శేషాద్రి, డీఆర్డీవో మేన శ్రీను, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమా కాంత్, జిల్లా ఉద్యాన అధికారి అనసూయ, డీఈవో గిరిరాజ్ గౌడ్, ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, ఎంపీడీవో వీరేశం, తహసీల్దార్ రాజేష్, అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# రైతులకు భయపడే సహకార సంఘం ఎన్నికలు నిర్వహించడం లేదు: బి ఆర్ ఎస్



ప్రజాదర్బార్,మంగపేట: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు భయపడే సొసైటీ ఎన్నికలు నిర్వహించడం లేదని ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకురాలు కొమరం ఆరోపించారు. బుధ వారం మంగపేట మండలంలోని రాజుపేట లో విలేకరులతో ధనలక్ష్మి మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతులకు రైతుబంధు ఇవ్వడంలో నిర్లక్ష్యంతో పాటు యూరియా బస్తాలు అందించడంలో ఆలస్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం గత సంవత్సరం వంగపాడు ఎటునాగారం గోవిందరావుపేట మండలల్లో వడగండ్ల వానకు రైతులకు నష్టపరిహారాలు ఇప్పటివరకు చెల్లించకపోవడం కాంగ్రెస్ పార్టీ మూర్ఖత్వానికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ కళ్ళు విరిసి బోడగాండ్ల వానవడి అంత నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కరెంటు కోతల వల్ల రైతులు ఇబ్బందులు చాలా ప్రమాదాలకు గురవుతున్నా రని పంటలు ఉండే పరిస్థితి ఉన్నదని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి 24 గంటలు కరెంటు ఇవ్వాలని చేశారు. మొన్న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 40 శాతం విజయం సాధించిందని ప్రభుత్వం రైతులకు మనం ఏం చేయలేకపోయామని సొసైటీ ఎన్నికలు పెడితే ఓడిపోతామనే భయంతో ఎన్నికలు నిర్వహించడం లేదని ని ప్రభుత్వం తీరు పై మండిపడ్డారు. సహకార సంఘం ఎన్నికలు నిర్వహిస్తే డైరెక్టర్లను మండల సొసైటీ చైర్మన్ జిల్లా చైర్మన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నామినేటర్ పదవులు అందించడం కోసం ప్రభుత్వం పని చేస్తుందని మండిపడ్డారు. రైతుల కోసం మాత్రం రాష్ట్ర ప్రభుత్వం పనిచేయడం లేదని ఈ పద్ధతిని రాష్ట్ర ప్రభుత్వం మార్చుకోవాలని ధనలక్ష్మి హెచ్చరించారు.

# ఆదిరెడ్డి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన సీపీఎం నాయకులు



మునగాల, ఏప్రిల్ 29 (ప్రజాదర్బార్) మునగాల పరగణాలో దళితులకు పేదలకు భూములు పంచిన మహనీయుడు ఎర్రజెండా నాయకత్వాన ప్రజల కోసం పనిచేసిన వ్యక్తి ముదిరెడ్డి ఆదిరెడ్డి అని మునగాల మండల సీపీఎం పార్టీ కార్యదర్శి బుర్రి శ్రీరాములు అని అన్నారు. బుధవారం నరసింహుల గూడెం గ్రామంలో ముదిరెడ్డి ఆదిరెడ్డి 29 వ వర్ధంతి సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై ఆదిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆదిరెడ్డి తెలంగాణ రైతంగా సాయుధ పోరాట అమరుల వారసుడిగా మునగాల పరగణాలో దళితులకు పేదలకు భూములు పంచి ప్రజా ఉద్యమంలో రైతాంగం వ్యవసాయ కార్మికులు ప్రజల కోసం పనిచేసిన మహనీయుడు ఆదిరెడ్డి అని అన్నారు. ఎర్రజెండా నాయకత్వాన ప్రజల కోసం పనిచేస్తున్న ఆదిరెడ్డిని కిరాతకంగా దారికాసి హత్య చేశారన్నారు. అరాచక శక్తులను కిరాయి అంతకులను ఎదిరించి మునగాల పరిగణా ప్రజలు ముఖ్యంగా నర్సింహుల గూడెం గ్రామ ప్రజలు ఆదిరెడ్డి ఆశయాన్ని ముందుకు తీసుక పోవాలన్నారు. మానవాళి మనుగడ ఉన్నంత వరకు ఆదిరెడ్డి ప్రజల హృదయాలలో చిరకాలం నిలిచి ఉంటారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జూలకంటి విజయలక్ష్మి, మండల కమిటీ సభ్యులు జూలకంటి కొండారెడ్డి, సోమపంగు నర్సయ్య, సర్పంచ్ కుంచం ఇందిరా నర్సయ్య, ఉప సర్పంచ్ సీతారాములు, శాఖ కార్యదర్శులు వెంకటరెడ్డి, శేఖర్, స్వరూప, రమేష్, కాస్మల్లి పర్వీన్, రాములమ్మ, గణేష్, ఆదిరెడ్డి, సతీమణి చంద్రకళ, పి. అబ్రహం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పసునూరు మోడల్ స్కూల్ విద్యార్థులు




నాగారం (ప్రజాదర్బార్) నాగారం మండల పరిధిలోని పసునూరు మోడల్ స్కూల్ విద్యార్థులు బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 99 శాతం ఉత్తీర్ణతతో ఉత్తమ ప్రతిభను కనపరిచారని పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు తెలిపారు. పాఠశాల నుండి 67 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 66 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని అన్నారు. ఈ ఫలితాల్లో ఆడేపు గగనశ్రీ 600 మార్కులకు గాను 549,తాడూరి సిరియా 533,కన్నెబోయిన అఖిల్ 532,నల్లగంటి భవ్య 526,మల్లెపాక సాగర్ 522 కాలంచర్ల పల్లవి 512 బండగొర్ల హర్షిత 512 సబావత్ తపస్విని 511 మార్కులతో ముందంజలో ఉన్నారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు,ఉపాధ్యాయులు బాలరాజు విజయలక్ష్మి లింగరాజు రవి సోమసుందర్ కృష్ణ సాధన రాధా హసీనా సుమారాణి నాగరాజు అశోక్ వీరన్న పిడి మహేష్ నరేష్ కలింగయ్య మహేష్ లింగయ్య శ్రావణ్ వెంకన్న వెంకటరమణ తిరుమల సాయిరాం విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను సన్మానించిన సర్పంచ్



మేళ్లచెరువు: ఏప్రిల్ 29 (ప్రజా దర్బార్) మేళ్లచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఈ విద్యా సంవత్సరంలో 27 మంది విద్యార్థులు హాజరు అవ్వగా 27 మంది విద్యార్థులు పాసై 100 శాతం రిజల్ట్స్ సాధించారు . అదేవిధంగా నలుగురు విద్యార్థులు 500 పైగా మార్కులకు సాధించారు. ప్రధానోపాధ్యాయుడు నారపరెడ్డి మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో ఆనందం దివ్య 566 మార్కులతో మండల స్థాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విభాగంలో ప్రథమ స్థానం, సారంగి మేఘన 548 మార్కులతో ద్వితీయ స్థానం పొందడం జరిగింది. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. విద్యార్థులను మేళ్లచెరువు గ్రామ సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాసరెడ్డి పాఠశాలకు విచ్చేసి విద్యార్థులను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారపరెడ్డి ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ తో వాహనాల తనిఖీ




మునగాల ఏప్రిల్ 29(ప్రజా దర్బార్) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా నిర్వహిస్తున్న బాలల భద్రత డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమం సందర్భంగా మునగాల పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రజా రవాణా వాహనాలను బస్సులు, ఆటోలు ఇతర ట్రాన్స్పోర్ట్ వాహనాలను తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలలో భాగంగా గంజాయి లాంటి మత్తు పదార్థాలను ఎవరైనా తరలిస్తున్నారా అని నిగా ఉంచారు. అనంతరం స్థానిక ప్రజలకు ఎస్.ఐ ప్రవీణ్ కుమార్ అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో డ్రగ్స్ అనే మహమ్మారి పీడిస్తున్నదని దీని బారి నుండి మన పిల్లలను యువతను మన సమాజాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. డ్రగ్స్ మత్తుకు బానిసలై యువత ఆరోగ్యాలను నాశనం చేసుకుంటున్నారని వారి బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని తెలిపారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలు సరఫరా జరగకుండా పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో నిఘా ఏర్పాటు చేసిందని దీనికి సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించి డ్రగ్స్ నిర్మూలన భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునగాల రైటర్ రామారావు, పోలీస్ సిబ్బంది కొండలు, మహిళా పోలీసులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపిడివో

భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఏప్రిల్ 29. భూపాలపల్లి మండలం గుర్రంపేట గ్రామంలో బుధవారం ఎంపీడీవో తరుణ్ ప్రసాద్ గ్రామ సర్పంచ్ కోడురి రమేష్ గౌడ్ తో కలిసి ఉపాధి పనులను పరిశీలించారు. అనంతరం కూలీల సమస్యలు, సందేహాలను అడిగి తెలుసుకోన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పనులు ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడతాయి వాటిపైన ప్రజలకు అవగాహన కల్పించారు. ఉదయమే చల్లపూట వచ్చి ఫస్ట్ ఫోటో దిగి పనులు ముగించుకొని ఎండ కాక ముందే రెండో ఫోటో తీసిన తర్వాత వెళ్లాలని, కొలతల ప్రకారం చేస్తే రోజువారీ గరిష్ట కూలీ రూ. 307 రూపాయలు వస్తాయని పని ప్రదేశంలో నీడ,మంచినీటి సౌకర్యం, ఫస్ట్ ఎయిడ్ వైద్య చికిత్స కల్పిస్తారని, తెలిపారు.ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, మేట్స్ డి అరవింద్, బి ఎల్లగౌడ్, జి రాకేష్, టీ అఖిల్, గట్టు శ్రీను. ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

కాల్వశ్రీరాంపూర్,ఏప్రిల్ 29(ప్రజాదర్బార్):రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని,వరి ధాన్యం కొనుగోలులో గింజ కటింగ్ ఉండదని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు.మండలంలోని కునారం,మంగపేట,వెన్నంపల్లి,జాఫర్ ఖాన్ పేట గ్రామాల్లో బుధవారం సింగిల్ విండో,ఐకేపీ మరియు హాకా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్లు మరియు మక్కల కొనుగోలు కేంద్రాలను రైతులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది అన్నారు.గతంలో మొక్కజొన్న రైతులకు ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని,ఈసారి ముందుగానే కొనుగోలు కేంద్రాలను అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అన్నారు.ప్రభుత్వం మొక్కజొన్న క్వింటాకు రూ.2,400,మద్దతు ధర నిర్ణయించిందన్నారు.రైతుల సౌకర్యార్థం మార్క్‌ఫెడ్ ద్వారా వ్యవసాయ మార్కెట్ కమిటీల,డీసీఎంఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

# దళిత జాతులకు స్వేచ్ఛ సమానత్వం ఎప్పుడు సిద్ధించేది

### గణతంత్ర దేశంలో జీవిస్తున్న నేటికీ స్వేచ్ఛ సమానత్వం లేని దళిత జాతులు..!! తోటి బీసీలు కూడా దళితులను ఇంకా అంటరాని వారిగానే చూస్తున్నారు పల్లెల్లో..!!

ప్రజాదర్బార్,మోతె, ఏప్రిల్ 29 రాజ్యాంగం స్వేచ్ఛ సమానత్వం కల్పిస్తున్న ఈ దేశ కుల వ్యవస్థ మాత్రం దళిత జాతులను కడజాతులు గానే చూస్తూ ఉంది.భారతదేశంలో దళిత జాతులు స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా, రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛను, సమానత్వాన్ని పూర్తిగా అనుభవించలేకపోతున్నాయనేది ఒక చేదు నిజం. కుల వ్యవస్థ, సామాజిక వివక్ష, ఆర్థిక వెనుకబాటుతనం తరచుగా జరిగే దాడుల వల్ల దళితుల స్వేచ్ఛ నిత్యం ప్రశ్నార్థకంగా మారుతోంది.భారత రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులను కల్పించినప్పటికీ, ఆచరణలో దళిత సమాజం ఇంకా అనేక అసమానతలను ఎదుర్కొంటోంది. శతాబ్దాలుగా సాగుతున్న సామాజిక, ఆర్థిక, మరియు కుల వివక్ష, ఆధునిక కాలంలో కూడా వివిధ రూపాల్లో దళితుల సమానత్వాన్ని ప్రశ్నిస్తోంది.సామాజిక బహిష్కరణ: కుల వ్యవస్థ మూలాలు ఇంకా బలంగా ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో దళితులు ఇప్పటికీ సామాజిక బహిష్కరణకు గురవుతున్నారు. దేవాలయ ప్రవేశం, ఉమ్మడి బావుల వినియోగం వంటి ప్రాథమిక హక్కులలో వివక్ష కొనసాగుతోంది. ఈనాటి కాలంలో కూడా ఒక దళితుడు ఇంట పెండ్లి అయిందంటే ఆ వివాహానికి అన్ని కులాల వారిని భోజనానికి ఆహ్వానిస్తే దళితులు అంటరాని వారు కాబట్టి వారి ఇంటికి వచ్చి భోజనము చేయరని చెప్పేటువంటి పరిస్థితులు గ్రామాల్లో ఇంకా ఉన్నాయి. మరి కొన్ని గ్రామాల్లో అయితే దళితుల ఇండ్లకు వచ్చి మంచినీళ్లు కూడా తాగేటువంటి పరిస్థితులు పల్లెల్లో లేవంటే దళితులు ఎంత కుల వివక్షతను అనుభవిస్తున్నారో పల్లెల్లో ఈ సంఘటనలు మనకు కళ్ళకు కట్టినట్టుగా కనబడతాయి. భారత రాజ్యాంగం ఆర్టికల్ 14-18 సమానత్వ హక్కులను కల్పించినప్పటికీ, దళిత జాతులకు వాటిని సక్రమంగా అమలు చేయడంలో ఈ అగ్రవర్ణ పాలకుల కులహంకార కుట్ర లో భాగమని చెప్పకనే చెప్పవచ్చు.దళితులకు సమానత్వం కేవలం చట్టపరమైన హక్కు మాత్రమే కాదు, అది మానవ హక్కు. సమాజం నుండి కులతత్వం పూర్తిగా నశించినప్పుడే దళితులకు నిజమైన సమానత్వం లభిస్తుంది. దీని కోసం సామాజిక దృక్పథంలో



మార్పు, కఠినమైన చట్టాల అమలు, నిరంతర చైతన్యం అవసరం.దళితులు సామాజిక, రాజకీయ ఆర్థిక రంగాలలో అన్ని ప్రాథమిక వనరులకు దూరంగా ఉన్నారు, ఇది వారిపై తీవ్రమైన అణచివేతకు, అవమానాలకు దారితీసింది. దళితుల దుస్థితికి ప్రధాన కారణం కుల వ్యవస్థ. ఇది అంటరానితనం అనేది దళిత జాతులకు శాశ్వత శాపంగా మారి వారిపై గుత్తాధిపత్యానికి, దళితుల జ్ఞానంపై గుత్తాధిపత్యానికి దారితీస్తుంది. దళితులు అత్యంత పేదరికంలో ఉండటమే కాకుండా, జనాభాలో మూడింట ఒక వంతు కన్నా తక్కువ మంది దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తుండగా, సగానికి పైగా దళితులు అలా జీవించటానికి కారణం కుల వ్యవస్థే. ఎంత చదువు ఉన్నప్పటికిని ఎంత జ్ఞానం ఉన్నప్పటికీని కులం అనే కారణము చేత దళిత జాతులను ఈ దేశంలో అణచి వేస్తూనే ఉన్నారు.దళితుల సమస్యల పరిష్కారం కేవలం చట్టాలకే పరిమితం కాకూడదు. సమాజంలో కుల వ్యవస్థ, మానసిక వివక్ష పూర్తిగా నిర్మూలించబడినప్పుడే నిజమైన సామాజిక న్యాయం, సమానత్వం దళిత పీడిత వర్గాలైన ప్రజలకు అందుతుందని. ఆ చైతన్యం దళితులలో వచ్చేది ఎప్పుడో..! వేచి చూద్దాం మరి...!

వ్యాస రచయిత:
గట్టిగుండ్ల రాము జర్నలిస్టు.

## పది పాస్ అయిన విద్యార్థులకు శుభాకాంక్షలు. హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

హాలియా (ప్రతినిధి) ఏప్రిల్ 29(ప్రజాదర్బార్):- తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి ఫలితాలు బుధవారం విడుదలైన సందర్భంగా పాస్ అయిన విద్యార్థులందరికీ హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.పాస్ అయిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీ కష్టానికి, పట్టుదలకు వచ్చిన ఫలితం ఇది. మీరు సాధించిన ఈ విజయాన్ని ఒక ఆరంభంగా తీసుకుని, ఇంకా ఉన్నత లక్ష్యాల వైపు ముందుకు సాగాలని, మీరు పాస్ అయినందుకు గర్వంగా ఉన్న మీ తల్లిదండ్రులకు, గురువులకు మీరు మరింత పేరు తీసుకురావాలని మీ భవిష్యత్తు మరింత బాగుండాలని ఆశిస్తున్నానని అన్నారు.అదేవిదంగా ఫెయిల్ అయిన విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థులకు కొన్ని సూచనలు చేశారు.ఒక్క ఫలితం మీ జీవితాన్ని నిర్ణయించదు. ఇది ఒక చిన్న ఆటంకం మాత్రమే, అంతే కానీ అంతిమం కాదు. మీరు మరింత బలంగా తిరిగి లేచి, మళ్లీ ప్రయత్నించి విజయాన్ని సాధించగలరు. నమ్మకం కోల్పోవద్దు, ధైర్యంగా ముందుకు సాగండి. జీవితంలో విజయానికి ఎన్నో మార్గాలు ఉన్నాయని సూచించారు. పిల్లలు ఫెయిల్ అయితే వారిపై ఒత్తిడి చేయకుండా, మందలించకుండా ప్రేమతో



పలకరించి అండగా నిలవండి. వారి మనసును అర్థం చేసుకుని, ప్రోత్సహించండి. ఒక ఫలితం కోసం వారి భవిష్యత్తును తక్కువగా అంచనా వేయొద్దు. మీ ప్రోత్సాహమే వారికి కొత్త ధైర్యం ఇస్తుందని సూచించారు.ప్రతి విద్యార్థి జీవితంలో విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.

## దివ్యాంగులకు ట్రై మోటరైజడ్ స్కూటీలు పంపిణి



నిజామాబాద్, ఏప్రిల్ 29 : ప్రజా దర్బార్ ప్రతినిధి: బుధవారం రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో దివ్యాంగులకు ట్రై మోటరైజడ్ స్కూటీలు, బ్యాటరీ సైకిళ్లు, బిజినెస్ ఏంపవర్ కార్టు, బిజినెస్ ఆటోలు, మోటార్ సైకిళ్ళు, ల్యాప్ ట్యాపులు, సహాయ ఉపకరణాలను మహిళా శిశు సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్ మంత్రి వర్యులు సీతక్క, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వం సలహాదారులు షబ్బీర్ అలీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వికలాంగుల కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, ఎమ్మెల్యే లు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి, రాకేష్ రెడ్డి లు, మేయర్ ఉమారాణి, కార్పొరేషన్ చైర్మన్ లు అన్వే ష్ రెడ్డి, తాహిర్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అడిషనల్ కలెక్టర్ దిలీప్ కుమార్ చేతులు మీదుగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి పద్మ అధ్యక్షతన తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ ఆధ్వర్యంలో 75 స్కూటీలు, మొత్తం గా 140 మంది వికలాంగుల కి ఉపకారణాలు స్కూటీలు, బ్యాటరీ వీల్ చైర్లు, బిజెనెస్ ఎంపవర్ కార్ట్స్, లాప్టాప్ లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రివర్యులు సీతక్క మాట్లాడుతూ వికలాంగుల పేరుతోనే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలియజేశారు దివ్యాంగుల ఆత్మ గౌరవంతో బ్రతకడం ఏకైక లక్ష్యం గా ప్రజా పాలన ప్రభుత్వం పని చేస్తుంది అన్నారు. వికలాంగుల నిరుద్యోగుల కోసం జాబ్ పోర్టల్ ఏర్పాటు చేశామని, వికలాంగుల అంగ వైఖల్యం నిర్ధారణ కోసం అత్యాధునిక పరికరాలు కోసం 20 కోట్లు వెచ్చించామని తెలిపారు. అర్హులైన దివ్యాంగులను గుర్తించి వచ్చే బడ్జెట్ లో స్కూటీలు, బ్యాటరీ వీల్ చైర్లు మంజూరు చేస్తామన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు. బిఆర్ ఎస్వీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బడికెల శ్రావణ్.

రామకృష్ణాపూర్,ఏప్రిల్ 29(ప్రజాదర్బార్) రాష్ట్ర ప్రభుత్వం ఫీజ్ రియంబర్స్మెంట్ ద్వారా విద్యాసంస్థలకు 8వేయిల కోట్ల రూపాయల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ డిగ్రీ ఎయిడెడ్ వృత్తి విద్యా కళాశాలల నందుకు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో బి ఆర్ ఎస్ వి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికెల సంపత్ తోపాటు,జిల్లా నాయకులుబిలుకర మహేష్,నాన్పూరి శివకుమార్,కాంపెల్లి శ్రీకాంత్,కుర్మా దినేష్,లను బుదవారం తెల్లవారు జామున నాలుగు గంటలకు రామకృష్ణాపూర్ అక్రమంగా అరెస్టు చేసి రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ వి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు సంపత్ మాట్లాడుతూ ... కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే విద్యా సంస్థ లాక్ బకాయిలు పడ్డ ఫీజ్ రియంబర్స్మెంబ్ 8 వేయి లకోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కమిషన్ల కోసం కాంట్రాక్టర్లకు బిల్లులను విడుదల




చేసిందికాని,విద్యార్థులకు మాత్రం ఫీజ్ రియంబర్స్మెంట్ బకాయిలను చెల్లించడంలో మాత్రం విఫలమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## కొత్త కోల్కొంద గ్రామంలో గడపగడపకు తెలంగాణ సర్పంచుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణం కీర్తి రామకృష్ణ







మోమిన్ పేట ఏప్రిల్ 29 ప్రజా దర్బార్. గ్రామ సమస్యలపై ప్రత్యేక దృష్టి కొత్త కోల్కొంద గ్రామంలో తెలంగాణసర్పంచ్ల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణం కీర్తి రామకృష్ణ గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. గ్రామాభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి ఇబ్బందులను గుర్తిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా తాగునీటి కొరత, రోడ్ల దుస్థితి, కాలువల సమస్యలు, విద్యుత్ సరఫరా లోపాలు వంటి అంశాలను ప్రజలు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. వాటిని వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో చర్చించి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ, తమ సమస్యలను నేరుగా చెప్పుకునే అవకాశం రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గడపగడపకు వెళ్లి సమస్యలు తెలుసుకోవడం వల్ల గ్రామంలో అభివృద్ధి వేగవంతమవుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ,గ్రామాభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం చాలా ముఖ్యమైనది. ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు.

## పదోతరగతిలో ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ ఉత్తమ ఫలితాలు




హైదరాబాద్, ఏప్రిల్ 29 (ప్రజా దర్బార్) : ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్(ఓజిఎస్) మార్చి 2026లో నిర్వహించిన ఎస్ఎస్సీ 10వ తరగతి బోర్డు పరీక్షల్లో 93 శాతం ఉత్తీర్ణత శాతం నమోదు చేసిందని స్కూల్ కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల టాపర్లు అరుణ్ శ్రీ సుధాంశు, సౌరభ్ రాజ్ పురోహిత్, ఇద్దరూ 91 శాతం మార్కులు సాధించినట్లు చెప్పారు. అదనంగా, 2 మంది విద్యార్థులు 90 శాతం మార్కులు సాధించగా, 19 మంది విద్యార్థులు 80 శాతం నుండి 90 శాతం మధ్య మార్కులు సాధించి పాఠశాల విద్యా ప్రతిభను ప్రతిబింబించారని పేర్కొన్నారు. విద్యతో పాటు లైఫ్ సైన్సెస్, ఫైన్ ఆర్ట్స్, క్రీడలు, గేమ్స్ వంటి సహపాఠ్య కార్యకలాపాలపై సమాన ప్రాధాన్యత ఫలితంగానే ఈ అద్భుత ఫలితాలు సాధించారని తెలిపారు. స్కూల్ డైరెక్టర్ ప్రార్థన మణికొండ, డీన్ రామాంజుల విద్యార్థుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, సమగ్ర మార్గదర్శకత్వం, ప్రోత్సాహంతో విద్యా ప్రమాణాలను నిలబెట్టారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులలో సత్కరించి అభినందించినట్లు చెప్పారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన తెలంగాణ బ్లాక్ వైస్ అధ్యక్షులు గోవిందు శ్రీధర్

మాడ్గుల ఏప్రిల్29(ప్రజాదర్బార్) మాడుగుల మండలంలోని అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ బ్లాక్ వైస్ అధ్యక్షులు ఎన్ఆర్ఐ సామాజిక కార్యకర్త గోవిందు శ్రీధర్ తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే గుర్క జయపాల్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో గోవింద్ శ్రీధర్ తన అనుచర గణంతో తెలంగాణ భవన్ కు భారీ ఎత్తున తరలి వెళ్లారు.కల్వకుంట్ల తారక రామారావు గోవిందు శ్రీధర్ కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గోవిందు శ్రీధర్ మాట్లాడుతూ ఉద్యమ నేపథ్యం నుంచి కెసిఆర్ కు అభిమానిగా ఉన్నానని మూడు నాలుగు సంవత్సరాల నుంచి గ్రామంలో అనేక సామాజిక కార్యక్రమాలకు గ్రామస్తుల తోడ్పాటువల్ల సాధ్యం అయిందని గ్రామంలోను మండలంలో ప్రజలకు మరింత సేవ చేయడం కోసం బిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నట్లు చెప్పారు.



# పదవ తరగతి ఫలితాల్లో కామారెడ్డి జిల్లా ప్రభంజనం

**- 97.47% ఉత్తీర్ణతతో రాష్ట్రంలోనే ముందంజ**
**- 191 పాఠశాలల్లో 100% ఫలితాలు: కలెక్టర్ మార్గదర్శకత్వమే కారణం**
**- గతేడాది కంటే 2.82% ఉత్తీర్ణత పెరుగుదల**

కామారెడ్డి, 29 ఏప్రిల్ ( ప్రజాదర్బార్ ప్రతినిధి ): కామారెడ్డి: మార్చి-2026లో నిర్వహించిన పదవ తరగతి పరీక్షల్లో కామారెడ్డి జిల్లా 97.47% ఉత్తీర్ణ తతో అద్భుత ఫలితాలు సాధించింది. గౌరవ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచనలు, సలహాలు, నిరంతర మార్గదర్శ కత్వంతో జిల్లాలోని 191 పాఠశాలలు 100% ఉత్తీర్ణత సాధించడం విశేషం. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతిరో జూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యా యులు అంకితభావంతో చేసిన కృషి, విద్యార్థుల క్రమశిక్షణ ఫలితంగా గతేడాదితో పోలిస్తే 2.82% ఉత్తీర్ణత శాతం పెరిగింది. జిల్లా స్థాయి టాపర్స్:

ఎస్.పి.ఆర్ పాఠశాల విద్యార్థులు డి. సుహృత్ 590 మార్కులతో ప్రథమ స్థానం, పి. క్యూరీ 589 మార్కులతో ద్వితీయ స్థానం, బి. శ్రీ మహర్షి 587 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. లిటిల్ స్కాలర్స్ పాఠశాల విద్యార్థిని ఎం. సుదీక్ష 587 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. ప్రభుత్వ పాఠశాలల టాపర్స్: జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, దోమకొండ విద్యార్థిని ప్రణవి 582 మార్కులతో ప్రథమ స్థానం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జంగంపల్లి విద్యార్థిని ఎం. సౌందర్య 580 మార్కులతో ద్వితీయ స్థానం, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, దోమకొం ద విద్యార్థిని ఎన్. భవాని 578 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, ఉపా ధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారంతో ఈ ఘనత సాధ్యమైంది. 100% ఫలితాలు సాధించిన పాఠశాలల యాజమాన్యాలకు, ఉపాధ్యాయులకు, మెరిట్ విద్యార్థులకు నా అభినందనలు. వచ్చే ఏడాది మరింత మెరుగైన ఫలితాల కోసం ఇప్పటినుంచే ప్రణాళికతో ముందుకు వెళ్దాం" అని పిలుపునిచ్చారు. ఉత్తమ ఫలితాలు సాధించినందుకు జిల్లా విద్యాశాఖా ధికారి శ్రీ రాజు ను, ఇతర విద్యాశాఖ అధికారు లను, ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు



# వంగ రోహిత్ నీ అభినందించిన కాకతీయ విద్యాలయం కరస్పాండెంట్ రామ్మూర్తి

**572 అత్యధిక మార్కులుసాధించిన వంగ రోహిత్...**

కమలాపూర్ ప్రజాదర్బార్ ఏప్రిల్29: పదవ తరగతి ఫలితాలు విడుదలైన సందర్భంగా అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థుల సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. కమలాపూర్ మండల పరిధిలోని మర్రిపల్లిగూడెం గ్రామంలో కాకతీయ విద్యాలయం లో పదవ తరగతి చదువుతున్న వంగ రోహిత్ 572 మార్కులు సాధించి ఆ స్కూల్ కి పేరు తీసుకొచ్చాడు. ఈ సందర్భంగా కాకతీయ విద్యాలయం కరస్పాండెంట్ రామ్మూర్తి మాట్లాడుతూ తమ స్కూల్ అయిన కాకతీయ విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న 23 విద్యార్థులకు గాను ప్రతి ఒక్కరూ పదవ తరగతి ఉత్తీర్ణులైనారని ఈ సందర్భంగా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. తమ పాఠశాలలో చదివే విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ కూడా నేర్పుతామని తమ పాఠశాలకు పేరు తీసుకొచ్చిన వంగ రోహిత్ ని పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఈ సందర్భంగా వంగరోహితు మాట్లాడుతూ తనకు అత్యధిక మార్పులు రావడానికి విద్యాబుద్ధులు నేర్పిన తమ పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వంగరోహితుని కమలాపూర్ మండల మరియు మర్రిపల్లిగూడెం గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు.



# మండల టాపర్ కీర్తన

ప్రజాదర్బార్, యాచారం, ఏప్రిల్ 29: యాచారం మండల పరిధిలోని మొగుళ్ళ వంపు గ్రామానికి చెందిన కీర్తన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 575 మార్కులతో మండల టాపరుగా నిలిచారు. యాచారం మండల కేంద్రంలో ఉన్న పుడమి హైస్కూల్లో విద్యను అభ్యసించింది. గత నెలలో ప్రారంభం అయ్యి ఈ నెల 13వ తేదీన పదవ తరగతి పరీక్షలు ముగిసిన విషయం మనందరికీ తెలిసిందే. జవాబు పత్రాల మూల్యాంకన అనంతరం బుధవారం రోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం ఫలితాలను వెల్లడించింది. యాచారం మండలంలో 575 మార్కులతో కీర్తన మండల టాపరుగా నిలిచారు. ఈ సంవత్సరపు పబ్లిక్ పరీక్షల్లో విశిష్ట ఫలితాలను సాధించి పాఠశాలకే కాకుండా మండలానికి ఇప్పలపల్లి కీర్తన గర్వకారణమయ్యారు. తన విజయంలో తల్లిదండ్రులు ఐవిఎస్ రెడ్డి, సౌమ్య కీలక పాత్ర పోషించారు. అదేవిధంగా ఈ విజయానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషి, గురువుల మార్గదర్శకత్వం కలిసి ఈ గొప్ప ఫలితాలను అందించాయి. పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థి కీర్తన ను శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు.




# మితిమీరిన సాంబమూర్తి ఆగడాలు..!

**- ప్రశ్నిస్తే గుడిసెలు పీకేసి డబ్బులకు ఇతరులకు అమ్ముకుంటున్న లక్ష్మీపురం గుడిసె సెంటర్ నాయకుడు**
**- దౌర్జన్యం దాడి చేయించి గుడిసెలు తీసేయడంతో న్యాయం చేయాలని బాధితుల మొర**

ఖిలా వరంగల్ ఏప్రిల్ 29: పేదల పక్షాన పోరాడుతున్నామని పేదల నోటికాడి కూడును లాక్కొని పందికొక్కుల బలిసిన ఊసరవెల్లి సాంబమూర్తి దౌర్జన్యాలను అరికట్టాలని లక్ష్మీపురంలో బలవంతంగా గుడిసెలు పీకేయడంతో రోడ్డు మీద పడ్డ గుడిసె వాసులు పేర్కొన్నారు. సిపిఎం పార్టీ జెండా నీడలో 2022 న తిమ్మాపూర్ శివారులో బెస్తం చెరువు సెంటర్ వద్ద లక్ష్మీపురం పేరుతో గుడిసెలు వేసుకున్న కొందరు అమాయక పేద ప్రజలు సాంబమూర్తి అన్యాయాలను ప్రశ్నించడంతో బలవంతంగా వారి గుడిసెలు పీకేసి బయటికి పంపించడంతో వారికి జరిగిన అన్యాయాన్ని బుధవారం విలేకరుల ముందు బాధిత గుడిస వాసులు పీకేసిన గుడిసెలను ప్రదర్శిస్తూ వారి బాధను వెళ్ళగక్కారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బురద నీటిలో సిపిఎం పార్టీ జెండా నీడన గుడిసెలు వేసుకున్నామని గుడిసె కోల్పోయిన బాధితులు వాపోయారు. సెంటర్ నాయకుడిగా సాంబమూర్తి పార్టీ పేరు చెప్పి దోచుకున్నాడని తను ఎంత అడిగితే అంత ఇచ్చుకున్నామని ఇదేంటని ప్రశ్నించిన ఆతనికి నమస్తే పెట్టకున్న పక్కనున్న వారితో గొడవలు పెట్టించి దౌర్జన్యాలకు దించే నీచపు మనస్తత్వం ఉన్న వ్యక్తి సాంబమూర్తి అని అన్నారు. గుడిసెలను అసాంఘిక కార్యకలాపాలకు నేలవుగా చేశాడని అన్యాయాలను ప్రశ్నించడంతో నాలుగు సంవత్సరాల నుండి ఉన్న తమ గుడిసెలను పీకేసాడని తమకు న్యాయం చేయాలని వారు కోరారు. పేదల రక్తాన్ని జలగల పీల్చుకొని త్రాగడం మరిగాడని ఇదేంటని అడిగితే గుడిసె వాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడనీ బాధిత గుడిసె వాసులకు న్యాయం చేయాలని వారు కోరారు. మీడియా ప్రతినిధులకు తమ ఆవేదన పంచుకున్న వారిలో మన్నూరు జ్యోతి, వెంకటలక్ష్మి, సమీనా, బాబర్, నాగేందర్ కిరణ్ తబిత, ఆరోగ్యం, గణేష్, చరణ్, శోభ, పుష్ప లు ఉన్నారు.





# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకట కృష్ణ**

ప్రజాదర్బార్,గోవిందరావు పేట: మంత్రి సీతక్క ఆదేశాలతో, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనలతో బుధవారం మండలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ 7 గ్రామాలకు చెందిన 21 మంది లబ్ధిదారులకు రూ.7,45,500 విలువైన చెక్కులను అందజేశారు. పసర, చల్వాయి, గోవిందరావుపేట, గాంధీనగర్, దుంపెల్లి గూడెం, కర్లపల్లి, ముత్తాపూర్ గ్రామాల బాధితులకు అందజేశారు. అనారోగ్యంతో శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని అన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తూ, సీఎంఆర్ఎఫ్ ద్వారా మెడికల్ ఖర్చులకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని ఆయన వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పైడాకుల కృష్ణమూర్తి, జెట్టి సోమయ్య, సర్పంచులు మేకల రాధ, భూక్యా సుమలత పాల్గొన్నారు. ఉపసర్పంచ్ సప్పిడి సంజన, గ్రామ అధ్యక్షులు వేల్పుగొండ ప్రకాష్, రామచంద్రపు వెంకటేశ్వర రావు, బద్దం లింగారెడ్డి తదితరులు హాజరయ్యారు.



# కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం..?

**- మిషన్ భగీరథ పైపు లైన్ మీద రోడ్డు నిర్మాణం**
**- పట్టించుకోని అధికారులు**
**- 9 వ వార్డ్ కౌన్సిలర్ గంధ్రకోట వాణి కుమార్**

ప్రజాదర్బార్,ములుగు: పంచాయతీ రాజ్ నిధుల కింద మున్సిపాలిటీ కార్యాలయం ముందు నుండి దళిత కాలనీ వరకు, పత్తిపల్లి రోడ్డు ఆనుకొని గొల్లవాడ నుండి దళిత కాలనీ వరకు రోడ్డు విస్తరణను 50 ఫీట్ల వరకు కాంట్రాక్టర్ సి సి రోడ్డు నిర్మాణం సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు పనులు ప్రారంభం చేశారు. అయితే గతంలో 12 ఫీట్ల తోటి సి సి రోడ్డు వేసి దాని పక్కనే మిషన్ భగీరథ పైప్ లైన్ వేయడం జరిగింది. ప్రస్తుతం ఆ పైపులైన్ నీ తీసి రోడ్డు విస్తరణ జరిగే దూరంలో సవరణ చేసి ఆ పైప్ లైన్ వేయాల్సి ఉండగా కాంట్రాక్టర్ ఆ పాత పైప్ లైన్ తీసి మళ్లీ వేయుటకు అయ్యే ఖర్చు ఎస్టిమేషన్ ఎక్కువ అవుతుందనే దురాలోచనతో గతంలో ఉన్న మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ మీదనే రోడ్డు వేస్తూ వెళ్తున్నారని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయం మున్సిపాలిటీ కమిషనర్కి 9 వ వార్డు కౌన్సిలర్ గంధ్రకోట వాణి కుమార్ కంప్లైంట్ చేయగ అది నా పరిధి కాదు పంచాయతీరాజ్ శాఖ వారిది అని సమాధానం చెప్పి తప్పించుకున్నారని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ కి ఇన్ వర్డ్ ద్వారా ఈ ఈ కి అప్లికేషన్ పెడితే మాకు సంబందించినది కాదు మిషన్ భగీరథ వారిది అన్నారు. మళ్లీ అక్కడ నుండి మిషన్ భగీరథ ఈ ఈ మాణిక్యరావు కు అప్లికేషన్ ఇస్తే మున్సిపాలిటీ పరిధి కమిషనర్ చూడాలని ఇది మాది కాదు కేవలం గ్రామీణ ప్రాంతం మాత్రమే మది అని ఈ ఈ అన్నారని తెలిపా రు. ఇలా ఒకరి మీద ఒకరు భారం వేస్తూ బాధ్యత నుండి తప్పుకుంటూ చోద్యం చూస్తూ ఉంటే నూతన రోడ్డు నిర్మాణంను కాంట్రాక్టర్ చేసు కుంటూ వెళ్తే భవిష్యత్తులో మిషన్ భగీరథ పై ప్ లైన్ లీకేజీ సమస్య వస్తే లేదా రిపేర్లు వచ్చినప్పుడు మళ్ళీ నూతనంగా వేసిన రోడ్డు ని పగలగొట్టవలసి వస్తుందనీ ఆ రోడ్డు కాస్త గుంతల మయం అవుతుందనీ కోట్లు ఖర్చుపెట్టి వేసే రోడ్డు కనీసం పది కాలాలపాటు ఉండాల్సిన అవసరం ఏ అధికారికి కనిపించడం లేదా? తక్షణమే దీనిని ఎవరు సవరిస్తారో కాంట్రాక్టర్కి ఆదేశాలు ఇవ్వవలసిందిగా మున్సిపల్ కమిషన ర్ కి విజ్ఞప్తి చేస్తున్నామని 9వార్డు కౌన్సిలర్ గంధ్రకోట వాణి కుమార్ అన్నారు. బాధ్యత మరిచి ప్రజల ధనమును దుర్వినియోగం చేయవద్దని పదేపదే మరమ్మత్తుల పేరిట కోట్ల రూపాయలను మళ్లీ వెచ్చించడం కన్నా ప్రాథమిక దశలోనే మిషన్ భగీరథ పైపులైన్ ని ప్రస్తుతం ఉన్న చోటు నుండి తీసి రోడ్డు వెడల్పు అవుతున్న చివరి భాగానికి కొలతల ప్రకారం వేయించవలసిందిగా ములుగు మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేస్తున్నామని ఆయన ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు.



# ఇందిరమ్మ ఇళ్లు వేగవతంగా పూర్తి చేయాలి

**ఎనాలిసిస్ వస్తేనే ధాన్యం కొనుగోలు చేయాలి: కలెక్టర్ అంకిత్**

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 29,(ప్రజాదర్బార్ ),అన్నపురెడ్డిపల్లి మండలంలో ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం పర్యటించారు. అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. అదేవిధంగా పెంట్లం గ్రామంలో తాటి లక్ష్మి ఇందిరమ్మ ఇంటిని స్వయంగా వెళ్లి చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంట్లం గ్రామంలో మొత్తం 46 ఇందిరమ్మ ఇళ్లు అనుమతులు ఉన్నాయి అని వాటిలో 13 ఇళ్లు మాత్రమే నిర్మాణాలు పూర్తి అయ్యాయని,వెంటనే మిగిలిన ఇళ్లు నిర్మాణాలు కూడా పూర్తి చేసే విధంగా అధికారులు చూడాలని ఆదేశించారు. అదేవిధంగా అన్నపురెడ్డిపల్లి మండలంలో 10 ధాన్యం కొనుగోలు ఉన్నాయి అని ధాన్యం తేమ శాతం వచ్చిన తరువాత ప్రభుత్వ నిబంధనలు ప్రకారం నాణ్యత ప్రమాణాలు పాటించి ఎనాలసిస్ వచ్చిన తరువాత కాంటాలు వేసే విధంగా అధికారులు చూడాలని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ వ్యవసాయ అధికారులు రైతులకు టోకెన్ సరైన సమయానికి ఇచ్చి ప్రతి అంశం రికార్డులో నమోదు చేసుకోవాలని అన్నారు. రైతులు గిట్టుబాటు ధరకు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ స్వర్ణ,ఎంపీడీఓ మహాలక్ష్మి,యంపిఓ,షబానా,మండల వ్యవసాయ అధికారి అనూష,ఏఈఓ ప్రశాంత్,రైతులు పాల్గొనారు.



# సైబర్ క్రైమ్ డిజిటల్ భద్రతపై అవగాహన సదస్సు

కామారెడ్డి ఏప్రిల్ 29,( ప్రజాదర్బార్ ప్రతినిధి ): సారంపల్లిలోని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ నివాస డిగ్రీ కళాశాల (బాలుర)లో ఈరోజు సైబర్ క్రైమ్ మరియు డిజిటల్ భద్రతపై అవగాహన సదస్సు విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస చారి గారి అధ్యక్షతన, పోలీస్ శాఖ మరియు కామారెడ్డి జిల్లా బాలల రక్షణ విభాగం (ఐజూఖ) సంయుక్త ఆధ్వర్యంలో జరిగింది. ఈ సదస్సుకు జిల్లా సంక్షేమ అధికారిణి శ్రీమతి ప్రమీల గారు, జిల్లా బాలల రక్షణ అధికారిణి డాక్టర్ జె. స్రవంతి గారు మరియు సైబర్ క్రైమ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ నరేష్ గారు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు కీలక సూచనలు అందించారు. సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ సైబర్ సెక్యూరిటీపై ప్రసంగిస్తూ, అపరిచితు ల ఫ్రెండ్ రిక్వెస్ట్లను అంగీకరించవద్దని, వ్యక్తిగత ఫోటోలు మరియు వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పంచుకోవద్దని హెచ్చరించారు. ఆన్లైన్ గ్రూమింగ్, సెక్స్టార్షన్, సైబర్ బుల్లింగ్ వంటి నేరాల గురించి అవగాహన కల్పించారు. అలాగే, ఫ్రాడ్ లు మరియు అనుమానాస్పద లింక్ల ద్వారా జరిగే ఆర్థిక మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఏదైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 హెల్ప్లైన్ లేదా నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల గారు మాట్లాడుతూ, విద్యార్థులు డిజిటల్ ఆకర్షణలకు లోనుకాకుండా తమ విద్యపై దృష్టి సారించాలని సూచించారు. జిల్లా బాలల రక్షణ అధికారిణి డాక్టర్ జె. స్రవంతి గారు, ఐజూఖ సిబ్బందితో కలిసి బాలల యువత రక్షణకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస చారి మాట్లాడుతూ, విద్యార్థు ల భద్రత కోసం ఇటు వంటి అవగాహన కార్యక్రమా లు అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రస్తుతం డిగ్రీ పరీక్షలు కొనసాగుతున్నందున, విద్యార్థులం దరికీ పాల్గొనే అవకాశం కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని మధ్యాహ్నం 3:30 గంటలకు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# కాకతీయ ఒలంపియాడ్ స్కూల్ కు స్టేట్ ర్యాంకులు

నిజామాబాద్ ఏప్రిల్ 29: ప్రజాదర్బార్ ప్రతినిధి: నగరంలోని కాకతీయ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు 2026 ఎస్ఎస్సి పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచి, విద్యార్థినీ విద్యార్థులు పలు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. ఈ విజయం పాఠశాల విద్యా ప్రమాణాలను అద్దం పడుతుందని అన్నారు. ఎస్ఎస్సీ ఫలితాల్లో మరియా అరీష 589 మార్కులతో, సి. హెచ్ వర్ష 588 మార్కులతో సహా పలువురు విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించడం జరిగింది. ఈ విద్యార్థులు తమ అకడమిక్ ప్రతిభతో పాఠశాల పేరును నిలబెట్టారని అన్నారు. సంస్థ డైరెక్టర్ సి. హెచ్. రామోజీ రావు మాట్లాడుతూ, పాఠశాల స్థాయిలో ఐఐటీ ఫౌండేషన్ బోధన భవిష్యత్తు పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేస్తుందని, ఇది జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఇప్పటికే నిరూపితమైందని తెలిపారు. మరో డైరెక్టర్ సి. హెచ్. తేజశ్విని, ప్రణాళికాబద్ధమైన కోర్సులు, అనుభవజ్ఞులైన అధ్యాపకుల శిక్షణ వల్లనే ఈ అత్యుత్తమ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులకు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవాలని ఆమె తల్లిదండ్రులకు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం.డి. ఫరీదుద్దిన్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారంతోనే ఈ విజయం సాధించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యంతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



# చింతపల్లి మండలంలో పదవ తరగతి ఫలితాల సందడి: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రభంజనం

**చింతపల్లి, ఏప్రిల్ 29: ప్రజాదర్బార్** చింతపల్లి మండలంలో 2026 విద్యా సంవత్సరపు పదవ తరగతి ఫలితాలు సరికొత్త రికార్డులను సృష్టించాయి. వెలువడిన ఫలితాల్లో విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి మండలానికి గర్వకారణంగా నిలిచారు. ముఖ్యంగా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడం గమనార్హం. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల నుండి మొత్తం 415 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వారిలో 408 మంది విజయవంతంగా ఉత్తీర్ణత సాధించారు. ఈ అద్భుత ఫలితాలు మండలంలో పెరిగిన విద్యా ప్రమాణాలకు అద్దం పడుతున్నాయి.మెరిసిన ఆణిముత్యాలు: మండల స్థాయి టాపర్లు మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ చాటిన విద్యార్థుల వివరాలు ఇలా ఉన్నాయి ?ఎల్. భవాని (వి.టి. నగర్): 570 మార్కులు (మండల ప్రథమ స్థానం) ?కె. అమూల్య (కుర్మేడు): 564 మార్కులు ?ఎస్. మేఘన (గడియ గౌరారం): 561 మార్కులు ?వరాల చరణ్ (కుర్మపల్లి): 556 మార్కులు ?వి. తేజశ్విని (వింజమూరు): 555 మార్కులు ?శత శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలు మండలంలోని మూడు ప్రభుత్వ పాఠశాలలు 100% ఫలితాలు సాధించి రికార్డు సృష్టించాయి:గడియ గౌరారం ప్రభుత్వ పాఠశాల?కుర్మపల్లి ప్రభుత్వ పాఠశాల?వింజమూరు ప్రభుత్వ పాఠశాల?ప్రైవేట్ పాఠశాలల హవా?ప్రైవేట్ విద్యాసంస్థల్లోనూ విద్యార్థులు భారీ మార్కులతో సత్తా చాటారు:?శాంతినికేతన్ (మాల్): 584 మార్కులు?మాతృశ్రీ (చింతపల్లి): 575 మార్కులు?రెయిన్‌బో (మాల్): 575 మార్కులు "ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదలే ఈ విజయానికి పునాది" -- శ్రీ ఎన్. అంజయ్య, మండల విద్యాధికారి ( ఎంఈఓ )?ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ.. ముందస్తుగా నిర్వహించిన ప్రత్యేక తరగతులు, విద్యార్థుల హాజరుపై నిరంతర పర్యవేక్షణ, మరియు ఉపాధ్యాయుల అంకితభావం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. తల్లిదండ్రుల సహకారం కూడా ఇందులో కీలక పాత్ర పోషించిందని ఆయన కొనియాడారు.?అభినందనల వెల్లువ?అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను, శత శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను మరియు సిబ్బందిని మండల విద్యాధికారి



చింతపల్లి మండల విద్యార్థుల ఘన విజయం

ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు తలచుకుంటే ఏదైనా సాధించగలరని ఈ ఫలితాలు నిరూపించాయని స్థానిక నాయకులు మరియు విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చింతపల్లి మండలంలో నమోదైన ఈ విజయాలు విద్యా రంగంలో ఒక కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతూ, భవిష్యత్తులో మరిన్ని గొప్ప ఫలితాలు సాధించే దిశగా ఈ విజయం స్ఫూర్తినిస్తోంది.

## గుండాల మోడల్ స్కూల్‌లో 100% ఉత్తీర్ణత



**గుండాల,ప్రజాదర్బార్ ఏప్రిల్ 29:**గుండాల మోడల్ స్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి ప్రతిభ చాటారు .బుధవారం ప్రకటించిన ఫలితాల్లో యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మోడల్ పాఠశాల,కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు.విద్యార్థిని అభినయ శ్రీ 600కు 561 మార్కులు సాధించి విశిష్ట ప్రతిభ కనబరిచింది.ఈ ఫలితాలతో మోడల్ స్కూల్‌కు మంచి గుర్తింపు లభించడంతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా అడ్మిషన్లకు ఆసక్తి పెరుగుతోందని అధికారులు తెలిపారు.ప్రిన్సిపాల్ జి.రాము,ఉపాధ్యాయ సిబ్బంది కృషితో ఈ విజయాన్ని సాధించినట్లు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ చేసిన నిందితుడు...అరెస్ట్ రిమాండ్



**మిర్యాలగూడ, ఏప్రిల్ 29 ప్రజా దర్బార్:–** మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీ సంప్రదాయ హోటల్ సమీపంలో సోమవారం రాత్రి నడుచుకుంటూ వెళు_న్న మహిళ మెడపై నుండి బంగారు గొలుసు లాక్కెల్లిన ఘటన చోటు చేసుకుంది. విషయం తెలిసిన మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు సాంకేతికత ఆధారంగా 24 గంటల్లోనే దొంగని అదుపులోకి తీసుకున్నారు. మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు తెలిపిన వివరాల ప్రకారం తెలిపిన వివరాల ప్రకారం....సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు మండలం రేవూరు కి చెందిన బాజం గోపీచంద్ (19) అనే యువకుడు ఆటో వాటర్ ప్లాంట్ నడుపుతూ బాపూజీ నగర్ లో నివాసముంటున్నాడు. వ్యసనాలకు బానిసగా మారిన గోపి చంద్ ఓ కారు ని అద్దెకు తీసుకొని ఆక్సిడెంట్ చేశాడు. కారు రిపేర్ చేయడానికి రెండు లక్షల వరకు ఖర్చు అవుతాయని తెలిసి, దొంగతనాలకి పూనుకున్నాడు. అందులో భాగంగా ఈ నెల 27 రాత్రి సంప్రదాయ హోటల్ రోడ్డులో ఇద్దరు మహిళలు నడుచుకుంటూ వెళ్తుండగా, వెనుక నుండి వచ్చి ఒక మహిళ మెడ పై ఉన్న సుమారు 4 తులాల బంగారు పుస్తెలతాడు,



చైన్ లను లాక్కొని వెళ్ళాడు. బాధితురాలి పిర్యాదు మేరకు చైన్ స్నాచింగ్ కేస్ ను ఛాలెంజ్ గా తీసుకున్న వన్ టౌన్ ఇన్స్పెక్టర్ నాగభూషణ రావు, యస్ ఐ సైది రెడ్డి లు రెండు బృందాలుగా ఏర్పడి సీసీ కెమెరాల ఆధారంగా విస్తృత గాలించారు. బుధవారం బంగారు ఆభరణాలను అమ్ముటకు యత్నిస్తుండగా చాక చక్యంగా అదుపులోకి తీసుకున్నట్లు సీఐ తెలిపారు. నిందితుని వద్ద సుమారు 4 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు ఒక బైక్ సెల్ ఫోన్ రికవరీ చేసినట్లు పేర్కొన్నారు. 24 గంటల్లో చైన్ స్నాచింగ్ చేసిన దొంగను పట్టు కొని సొత్తు రికవరీ చేయడం పట్ల సీఐ నాగభూషణం రావు, ఎస్సై సైది రెడ్డి లతో పాటు హెడ్ కానిస్టేబుల్ రాజారామ్ నాయక్, కానిస్టేబుళ్లు నల్లగంతుల శ్రీను, గద్దల హుస్సేన్, వెంకటేశ్వర్లు, వీర బాబు, నర్సింహా, ప్రసాద్ లను డిఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరాను అందించాలి

## - జిల్లా కలెక్టర్ రాజర్షిషా..



**ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 29:**అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరాను అందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదేశించారు. బుధవారం స్థానిక భుక్తాపూర్ లోని విద్యుత్ డివిజన్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ విభాగాలను సందర్శించిన కలెక్టర్, అటెండెన్స్ రిజిస్టర్లు, విద్యుత్ సరఫరాకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం అధికారుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత వేసవి దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా విద్యుత్ వినియోగం పెరిగిన నేపథ్యంలో ప్రజలకు



ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరాను అందించాలని ఆదేశించారు. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నాణ్యమైన విద్యుత్ అందేలా చూడాలని స్పష్టం చేశారు. రైతులు విద్యుత్ సమస్యల కారణంగా ఇబ్బందులు పడకుండా క్షేత్రస్థాయి సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా ట్రాన్స్‌ఫార్మర్లు విఫలమైనా లేదా సాంకేతిక లోపాలు తలెత్తినా, నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోగా వాటిని పునరుద్ధరించాలని ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం జరిగితే సహించేది లేదని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆర్. శేషారావు, ఏఈలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మహిళలు, పిలల్ల భద్రతపై భరోసా సిబ్బంది అవగాహన

**గద్వాల ఏప్రిల్ 29 ప్రజాదర్బార్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఐదవ అంశం మహిళల భద్రత పిల్లల భద్రత మాదకద్రవ్యాల నిర్మూలన సందర్భంగా బుధవారం జిల్లా మహిళా భరోసా సెంటర్ సిబ్బంది జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ హాస్పిటల్, గ్లాస్ ఫ్యాక్టరీ, గోనుపాడు అంగన్వాడీ సెంటర్ల నందు అంగన్ వాడి టీచర్లకు, పని చేసే మహిళలకు పని ప్రదేశాలలో లైంగిక వేధింపులకు గురి అయినపుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, పొక్సో యాక్ట్ ప్రాముఖ్యత, ఎలా సంప్రదించాలి, మొదలగు విషయాల గురించి అవగాహనా కల్పించారు. అలాగే మహిళలపై వేధింపులు జరిగిన ఎలాంటి ఆకృత్యాలు జరిగినా వాటిని ఉపేక్షించకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలని వేధింపులపై ఫిర్యాదు చేస్తేనే వాటిని అరికట్టవచ్చునని సూచించారు. మహిళలు విద్యార్థులు పిల్లల భద్రతలో




చట్టాలు బలోపేతం చేయబడ్డాయని గుర్తు చేశారు. పిల్లల కు బ్యాడ్ టచ్, గుడ్ టచ్ గురించి,అవగాహన కల్పించడం జరిగింది. మరియు లింగ సమానత్వం గురించి వివరించడం జరిగింది.సైబర్ క్రైం , సామాజిక మాధ్యమాల వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. టోల్ ఫ్రీ నంబర్స్ 100,1098,1930 ప్రాముఖ్యత ను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమలలో భరోసా కో ఆర్డినేటర్ శివాని, సిబ్బంది స్రవంతి, ఆమనీ, శిరీష, కవిత అంగన్ వాడి టీచర్లు, ఇతర మహిళలు పాల్గొన్నారు.

# వంకేశ్వరం రాములు మృతి బాధాకరం

## - రూ.5 వేల ఆర్థిక సహాయం అందించిన ఉలుపాల శేఖర్ రెడ్డి

**చింతపల్లి ఏప్రిల్ 29 ప్రజాదర్బార్** చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన వంకేశ్వరం రాములు మృతి పట్ల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉలుపాల శేఖర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గ్రామ శాఖ అధ్యక్షులు సోనగంటి గోవర్ధనాచారి తో కలిసి బుధవారం రాములు స్వగృహానికి వెళ్లి మృతదేహానికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయం అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తీదేడు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సోనగంటి గోవర్ధనాచారి,



నాయకులు మద్రు రామారావు, సిమర్ల శ్రీను యాదవ్, దాసరి తిరుపతయ్య, దాసరి ముత్తయ్య, బొడ్డు యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్, గంటెల ఆంజనేయులు, సందె దేవయ్య, శివర్ల గణేష్, సందె రామలింగం, వంకేశ్వరం శ్రీను, గ్రామస్తులు జూలురి శ్రీధర్, సవారి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు వేగవతంగా పూర్తి చేయాలి

## - ఎనాలిసిస్ వస్తేనే ధాన్యం కొనుగోలు చేయాలి: కలెక్టర్ అంకిత్



**అన్నపురెడ్డిపల్లి,ఏప్రిల్ 29,(ప్రజాదర్బార్ )**,అన్నపురెడ్డిపల్లి మండలంలో ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం పర్యటించారు. అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.అదేవిధంగా పెంట్లం గ్రామంలో తాటి లక్ష్మి ఇందిరమ్మ ఇంటిని స్వయంగా వెళ్లి చూశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంట్లం గ్రామంలో మొత్తం 46 ఇందిరమ్మ ఇళ్లు అనుమతులు ఉన్నాయి అని వాటిలో 13 ఇళ్లు మాత్రమే నిర్మాణాలు పూర్తి అయ్యాయని,వెంటనే మిగిలిన ఇళ్లు నిర్మాణాలు కూడా పూర్తి



చేసే విధంగా అధికారులు చూడాలని ఆదేశించారు.అదేవిధంగా అన్నపురెడ్డిపల్లి మండలంలో 10 ధాన్యం కొనుగోలు ఉన్నాయి అని ధాన్యం తేమ శాతం వచ్చిన తరువాత ప్రభుత్వ నిబంధనలు ప్రకారం నాణ్యత ప్రమాణాలు పాటించి ఎనాలసిస్ వచ్చిన తరువాత కాంటాలు వేసే విధంగా అధికారులు చూడాలని అన్నారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ వ్యవసాయ అధికారులు రైతులకు టోకెన్ సరైన సమయానికి ఇచ్చి ప్రతి అంశం రికార్డులో నమోదు చేసుకోవాలని అన్నారు.రైతులు గిట్టుబాటు ధరకు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ స్వర్ణ,ఎంపీడీఓ మహాలక్ష్మి,యంపిఓ,షబానా,మండల వ్యవసాయ అధికారి అనూష,ఏఈఓ ప్రశాంత్,రైతులు పాల్గొనారు.

# పది ఫలితాల్లో కాకతీయ విద్యార్థుల విజయ దుందుభి

**మిర్యాలగూడ ఏప్రిల్ 29 ప్రజా దర్బార్:–**పదవ తరగతి ఫలితాల్లో కాకతీయ విద్యార్థుల విజయ దుందుభి మోగించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో డి. శౌర్య శ్రీ 586 ,డి.వైష్ణవి 582, సిరి చందన 582, జి సాయి వర్షిత్ రెడ్డి 581, కె పూర్ణిమ 580 ,డి సృజన 579, కే ప్రత్యూష 578, సిహెచ్ ఉజ్వల్ సాయి 575 ,ఎం శ్రేష్ఠ రెడ్డి 575, ఎస్కె ముతహర్ షరీఫ్ 575, జి భవిత 773 ,ఎస్ దేవిక 573, పి .దీప్తి 573, బి తేజస్వి 572, టి మణి చందన 570, కే లాస్య 570 కే శ్రీలక్ష్మి, 570 మొత్తం 17 మంది విద్యార్థులు 570 పైన మార్పులు సాధించగా 550 మార్కుల పైన 50 మంది విద్యార్థులు 500 మార్కుల పైన 90 మంది విద్యార్థులు మొత్తం 100% ఉత్తీర్ణతను సాధించి రాష్ట్రంలోనే అత్యధిక నిష్పత్తితో ఫలితాలు సాధించిన ఏకైక విద్యాసంస్థ కాకతీయ హై స్కూల్ అని పాఠశాల డైరెక్టర్ చీదల్ల వెంకటరెడ్డి తెలిపారు. పరీక్షలు ఏదైనా ఏవైనా ఫలితాలు కాకతీయ విద్యార్థుల సొంతమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గుండా హరి నారాయణ,




ప్రిన్సిపాల్ ఎస్ సతీష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ మేళా గోడ ప్రతులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**నిర్మల్, ఏప్రిల్ 29(ప్రజాదర్బార్, ప్రతినిధి)** ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, యువతకు ఉద్యోగ కల్పన కొరకు ఏర్పాటు చేసిన జాబ్ మేళా గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో, బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 6వ తేదీన ఆదిలాబాద్ లో ఏర్పాటు చేయనున్న జాబ్ మేళాలో అర్హులైన నిరుద్యోగ యువత పాల్గొనవచ్చునని అన్నారు. పోస్టర్ లోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా లేదా, ష్ట్ర్ జూం://ంఫ్ స్ట్. వశ్రీఖఅస్త్రుఅఖ. స్త్రశీజ. ఱఅ/ జూత్రుయిఖజూఖశ్రీఖఱు వెబ్ సైట్ ద్వారా తమ పేరును నమోదు చేసుకోవచ్చునని అన్నారు. నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ గోడప్రతుల




ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి, యువజన క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి, తదితరులు ఉన్నారు.

# బాల్య వివాహాలు అరికట్టాలి

## - సైబర్ నేరగాళ్లు ఉచ్చులో పడొద్దు: సలోమి

**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 29,(ప్రజాదర్బార్ ),**బాల్య వివాహం చట్ట విరుద్ధం అని,బాల్య వివాహాలు నియంత్రించాలని సిడిపిఓ సలోమి అన్నారు.అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల రైతు వేదిక నందు అంగన్వాడి టీచర్లు,బాలకలతో కలసి సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసన సభ్యులు జారే ఆదినారాయణ హాజరు అయినారు.ఈ సందర్భంగా ఆదినారాయణ,సలోమి మాట్లాడుతూ బాల్య వివాహాలు వలన త్వరగా గర్భం దాల్చి ఆరోగ్య సమస్యలు వస్తాయి అని, కొన్ని సమయాల్లో ప్రాణాలు కూడా కోల్పోవడం జరుగుతుంది అని అన్నారు.చిన్నారులు తల్లితండ్రులు బాధ్యతగా మేజర్ అయిన తరువాత మాత్రమే వివాహాలు చేయాలని అన్నారు.సైబర్ మోసగాళ్ళు వలన మైనర్ బాలికలు వారి ఉచ్చులో




పడి అనేక మంది చిన్నారులు మోసపోతున్నారు అని సైబర్ నేరగాళు ,,మొబైల్ కు దూరంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ అరుణ, ఎంపిడిఓ మహాలక్ష్మి, సిసి చింతయ్య,అంగన్వాడి టీచర్లు భారతి,శ్రీదేవి,వాణి,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షల్లో 99 శాతం ఉత్తీర్ణత

**మోటకొండూర్, ప్రజాదర్బార్ ఏప్రిల్ 29:**మోటకొండూర్ మండలంలో 10వ తరగతి పరీక్షల్లో 99 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మండలంలోని అమ్మనబోలు,చాడ,ఇక్కుర్తి,మోటకొండూర్,మాటూర్,ముత్తిరెడ్డిగూడెం,ఎంజేపీ మోటకొండూర్ విశ్వశాంతి ఉన్నత పాఠశాలల నుంచి మొత్తం 213 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 211 మంది ఉత్తీర్ణులయ్యారని ఎంఈఓ కేతిరెడ్డి రఘురామ్ రెడ్డి తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్ల లో వేగం పెంచి, రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్,**



**డోర్నకల్ ఆర్.సి ఇంచార్జీ ఎన్ పుష్ప (సీరోలు) ఏప్రిల్ 29 (ప్రజాదర్బార్):** ధాన్యం కొనుగోళ్ల లో వేగం పెంచి, రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ సీరోలు మండలం ఉప్పరిగూడెం, కాంపల్లి, కురవి మండలలో కొనసాగుతున్న దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు, జిల్లా వ్యాప్తంగా సహకార శాఖ 150, ఐకెపి 50, గిరిజన కార్పొరేషన్ 8, మెప్మా 1, శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొత్తం ( 209 ) కేంద్రాల నుండి రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని సేకరించడం జరుగుతుందని, ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 3934.860 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. అకాల వర్షాలు రానున్న నేపథ్యంలో రైతులను అప్రమత్తం చేయాలని టార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. ప్రభుత్వం సూచించిన ప్రకారం మ్యాచర్ వచ్చే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాలని, ధాన్యం కేంద్రాల వద్ద త్రాగునీరు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, రవాణా చేయు విషయంలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాహనాలను సిద్ధం చేయాలని, గన్ని సంచులు, మ్యాచ్చర్ మిషన్లు, ప్యాడి క్లీనర్లు, టార్పాలిన్లు, టెంట్లు, చేర్లు, తదితర అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కొనుగోళ్లు చేసిన దాన్యంకు సంబంధించి రైతుల ఖాతా వివరాలను సేకరించి ఆన్లైన్లో నమోదు చేసి డబ్బులు త్వరగా పడే విధంగా సంబంధిత సెంటర్ నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, సివిల్ సప్లై అధికారి రమేష్, మేనేజర్ సివిల్ సప్లై నరసింహారావు, సంబంధిత నిర్వాహకులు పాల్గొన్నారు.

# నాగార్జున గ్రామీణ బ్యాంక్ స్వర్ణోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

**యాదగిరిగుట్ట, ప్రజాదర్బార్ ఏప్రిల్ 29:**నాగార్జున గ్రామీణ బ్యాంక్ స్థాపనకు 50 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా యాదగిరిగుట్టలో నిర్వహించనున్న స్వర్ణోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పెన్షనర్స్ అసోసియేషన్ రీజనల్ సెక్రటరీ బర్రె సుదర్శన్ తెలిపారు.గురువారం యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి మున్నూరు కాపు నిత్యాన్నదాన చారిటబుల్ ట్రస్ట్ ఆవరణలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వర్ణోత్సవాలకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆర్. సుభాష్ రెడ్డి,మాజీ అధికారులు,బ్యాంక్ చైర్మన్లు తదితరులు హాజరుకానున్నారని పేర్కొన్నారు.బ్యాంక్ అభివృద్ధి,సేవలు,ఉద్యోగులు,పెన్షనర్ల ప్రగతిపై సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు.సభ్యులు,ఉద్యోగులు,ఖాతాదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.




# సెన్సస్ 2027 శిక్షణ మూడవ రోజు ఎన్యూమరేటర్లకు ప్రాక్టికల్ తర్ఫీదు, నియామక పత్రాల పంపిణీ



**కొడిమ్యాల /జగిత్యాల/ ఏప్రిల్ 29 (ప్రజాదర్బార్)** సెన్సస్ 2027 కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరం మూడవ రోజు పూడూరు జెడ్పీహెచ్ఎస్లో విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్లను మూడు బృందాలుగా విభజించి, క్షేత్రస్థాయిలో సెన్సస్ నిర్వహణపై ప్రాక్టికల్ తర్ఫీదు అందించారు. ప్రజలను ఎలా ప్రశ్నించాలి, సమాచారం సేకరణలో పాటించాల్సిన విధానాలపై సమగ్ర మార్గదర్శకాలు ఇచ్చారు. అదేవిధంగా తహసీల్దార్ ఛార్జ్ ఆఫీసర్ చేతుల మీదుగా ఎన్యూమరేటర్లకు నియామక పత్రాలు అందజేశారు. మూడు రోజుల శిక్షణలో నేర్చుకున్న అంశాలను సమర్థవంతంగా అమలు చేసి సెన్సస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. శిక్షకులు రాజేందర్, నరసింహచారి సేవలను అధికారులు అభినందించారు. శిక్షణలో పాల్గొన్న ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నట్లు తెలిపారు.

# కొడిమ్యాల మండలంలో పదో తరగతి ఫలితాల సందడి: 99.2% ఉత్తీర్ణతతో రికార్డు

**కొడిమ్యాల జగిత్యాల ఏప్రిల్ 29 (ప్రజాదర్బార్):**కొడిమ్యాల మండలంలో విడుదలైన పదో తరగతి ఫలితాలు ఆనందోత్సాహాలకు దారితీశాయి. మండల వ్యాప్తంగా 99.2% ఉత్తీర్ణత నమోదై అద్భుతమైన ఫలితాలను నమోదు చేసింది. మొత్తం 385 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, వారిలో 382 మంది ఉత్తీర్ణులయ్యారు.పాఠశాలల వారీగా టాపర్లు -- మార్కుల వివరాలు:ఖ+దీఎ కొడిమ్యాల: జి. అక్షయ (558), బి. అక్షయ (556) -- మండలంలో అగ్రస్థానంవాసవి హైస్కూల్ (నాచుపల్లి): జి. అనుదీప్ (567), జి. గ్రీష్మ (556)మానైర్ హైస్కూల్ (పూడూర్): జె. వరుణ్ కుమార్ రెడ్డి (556), ఎం. అభివర్ధన్ రెడ్డి (554)గ్రానూ (+) కొడిమ్యాల: ఇ. తేజస్విని (554), కె. శివ కుమార్ (529)గ్రానూ చెప్యాల్: కె. శరణ్య (534), జి. హిందు (524)ఇండో ఇంగ్లీష్ టెక్నో స్కూల్: ఎన్. అక్రుత (531), బి. సాయి చరణ్ (516)ు+మీూ కొడిమ్యాల: డి. సృజ (531), ఎ. శ్రీ గౌతమి (516)గ్రానూ నాచుపల్లి: ఎ. లహరి (480), జె. మధు (462)శ్రీ విద్యా భారతి హైస్కూల్: అజ్మ ఆఫ్షీన్ (573), జి. మేఘన (538)గ్రానూ నమిలికొండ: నీరజ్ (533), డి. శర్వియా (517)గ్రానూ పూడూర్: వి. మధుమిత (515), కె. వైష్ణవి (504)గ్రానూ రామ్ సాగర్ : కె అక్షయ(479) పి మధుమిత (476)గ్రానూ తిప్పాయపల్లె : జి మనోజ్ కుమార్(521) డి రమ (512)గ్రానూ తిరుమలాపూర్ : యు లోకేష్,(474) ఎన్ అపూర్వ( 428)మండల ఫలితాల విశేషాలు:మండలంలో 196 మంది బాలికలు పరీక్షకు హాజరై 100% ఉత్తీర్ణత సాధించడం విశేషం. బాలురలో 189 మందిలో 186 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 14 పాఠశాలల్లో 10 పాఠశాలలు 100% ఫలితాలు సాధించి రికార్డు సృష్టించాయి.అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారికి మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయులను అధికారులు, తల్లిదండ్రులు అభినందించారు.

# మండల్ టాపర్ గా ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని

**యాదాద్రి(తుర్కపల్లి) ఎప్రేల్ 29(ప్రజాదర్బార్)** పదవ తరగతి ఫలితాల్లో తుర్కపల్లి మండల టాపరుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన మంచిరోని మామిండ్ల గ్రామానికి చెందిన తాటికొండ వైష్ణవి 564 మార్కులతో మండల టాపర్గా నిలిచింది. రెండవ స్థానంలో పడాల ముత్యాల్ హైస్కూల్ కు చెందిన నజియా సుల్తానా 555 మార్కులు, మూడవ స్థానంలో పడాలా ముత్యాలు హైస్కూల్ కు చెందిన మణికంఠ 547 మార్కులతో నిలిచారు. తుర్కపల్లి మండలంలో 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు మాదాపురం, వాసాలమర్రి, తుర్కపల్లి, దత్తాయిపల్లి ,రుస్తాపురం, వీరారెడ్డిపల్లి, గంధ మల్ల, ములకలపల్లి, తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ రాంపూర్ తండా, కేజీబీవీ రాంపూర్ తండాలోని పాఠశాలలో మొత్తం 10 ప్రభుత్వ పాఠశాలల్లో 100% విద్యార్థులు పదవ తరగతి ఉత్తీర్ణత పొందారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**చింతపల్లి ఏప్రిల్ 29 ప్రజాదర్బార్** మండలం తీదేడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మర్ల మల్లయ్య -- రేవతమ్మ దంపతుల కుమారుడు ఆంజనేయులు స్వాతి వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన రమావత్ రవీంద్ర కుమార్ నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు సోనగంటి గోవర్ధనాచారి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉలుపాల పురుషోత్తం రెడ్డి, బొడ్డు యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్, రాశిక పాండయ్య, శివర్ల పర్వతాలు, శివర్ల రాములు, మర్ల మల్లయ్య, మెరిక శంకరయ్యతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించిన రాజపురం ప్రభుత్వ పాఠశాల

**అన్నపురెడ్డిపల్లి,ఏప్రిల్ 29,(ప్రజాదర్బార్ ),**ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పదవ తరగతి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.మండల పరిధిలోని రాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వందకి వంద శాతం సాధించి మండల స్థాయిలో రాజపురం గ్రామాన్ని ఆదర్శంగా నిలిపారు.పాఠశాల హెడ్మాస్టర్ చల్లా భాస్కర్ వచ్చిన తరువాత ఉపాధ్యులు సమన్వయంతో ఇది రెండవసారి వంద శాతం రిజల్ట్ చూపించారు.497 మార్కులతో సింధు ప్రియ ప్రథమ స్థానం సాధించింది.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, విద్యార్థులు ,తల్లితండ్రులు ఉపాధ్యాయులకు,విద్యార్థులకు అభినందలు తెలిపారు.



# హత్య కేసు నిందితుని అరెస్టు చేసిన పోలీసులు

**చంద్రుగొండ ఏప్రిల్ 29 ప్రజాదర్బార్.**చంద్రుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని అయ్యన్నపాలెం గ్రామంలో జరిగిన మహిళ హత్య కేసు నమోదు అయిన కేసులో నిందితుడు బొప్పి నాగరాజు ను ఈ రోజు అనగా తేదీ 29-04-2026 న చంద్రుగొండ పోలీసులు అరెస్టు చేసినారు.ఈ కేసులో మృతురాలు బొప్పి పున్నేశ్వరి ను ఆమె భర్త అయిన నిందితుడు బొప్పి నాగరాజు తరచుగా మద్యం సేవించి, పేకాటలు మరియు కోడిపందాలకు అలవాటు పడి శారీరకంగా, మానసికంగా వేధించుచుండేవాడు. తేదీ 21-04-2026 నాడు నిందితుడు మద్యం మత్తులో తన భార్యను తిట్టి అనుమానించి, కూరగాయలు కోసే కత్తితో ఆమెను పొడిచి తీవ్రంగా గాయం రిచినాడు.గాయపడిన ఆమెను ఖమ్మం కు తరలించగా, చికిత్స పొందుతూ 25.04.2026 న మరణించింది.దర్యాప్తు సమయంలో ఈ రోజు నిందితుడిని పట్టుకొని పంచుల సమక్షంలో విచారించగా, నేరం జరిగిన విధానాన్ని వెల్లడించినాడు. నిందితుడు వెల్లడించిన సమాచారం మేరకు, నేరానికి ఉపయోగించిన కూరగాయలు కోసే కత్తిని పంచుల సమక్షంలో రికవరీ పంచనామా ద్వారా స్వాధీనం చేసుకోవడం జరిగింది.అరెస్టు అనంతరం నిందితుడిని వైద్య పరీక్షలకు పంపించి, గౌరవ కోర్టు ముందు హాజరుపరిచారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది అని జూలూరుపాడుసర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

# పదిలో జిల్లాకు 29వ స్థానం93.93 శాతం ఉత్తీర్ణత

**- మళ్లీ బాలికలదే హవా**

**గద్వాల ఏప్రిల్ 29 ప్రజాదర్బార్:**పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. మధ్యాహ్నం 2 గంటలకు బషీర్బాగ్లోని ఎస్సీఈఆర్టీ ప్రాంగణంలో ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు ఈ ఫలితాలను విడుదల చేశారు. పది' ఫలితాల్లో జోగులాంబ గద్వాల జిల్లా విద్యార్థులు 93.93 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రస్థాయిలో 29వ స్థానంలో నిలిచింది. గత ఏడాది 26వ స్థానంలో ఉన్న జిల్లా ఈ సారి 29వ స్థానానికి చేరుకుంది. గత ఏడాది 91.74 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులుగా కాగా ఈ యేడాది 1.19 శాతం ఉత్తీర్ణత పెరిగింది. జిల్లాలో మొత్తం 8,037 మంది విద్యార్థుల పరీక్షలు రాయగా వారిలో 7,549 మంది ఉత్తీర్ణులయ్యారు. 488 మంది విద్యార్థులు పెయిల్ అయ్యారు. 3,847 మంది బాలురు పరీక్షలకు హాజరుకాగా 3,548 మంది పాస్ అయ్యారు. 4,190 మంది బాలికలు పరీక్షలు రాయగా వారిలో 4,001 మంది ఉత్తీర్ణులయ్యారు. జిల్లాలో 95.49 శాతం మంది బాలికలు, 92.23 శాతం బాలురు ఉత్తీర్ణులయ్యారు.

# సమస్య ఏదైనా.. పరిష్కారం వెంటనే! అధికారుల తీరుపై విప్ ఆగ్రహం

**యాదాద్రి(తుర్కపల్లి) ఎప్రేల్ 29(ప్రజాదర్బార్**తుర్కపల్లి మండల కేంద్రంలోని వివోఏ లు బుధవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కలిసి వారి సమస్యలను తెలిపారు. వెంటనే బీర్ల ఐలయ్య సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వివోఏ లను ఇబ్బందులకు గురి చేస్తూ, సమస్యకు కారణం అవుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వారు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, చౌక్లా తండా సర్పంచ్ భూక్య రాజారాం నాయక్, పాల్గొన్నారు



# కేజీబీవీ విద్యార్థుల ప్రభంజనం

**వేములపల్లి ఏప్రిల్ 29 ప్రజాదర్బార్:-** వేములపల్లి మండలంలో 96 శాతం పదవ తరగతి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ తెలిపారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో మండలంలోని ఐదు జడ్పీ హైస్కూల్ ఒక ఆదర్శ పాఠశాల ఒక కేజీబీవీ నుంచి 206 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా వారిలో 199 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా ఏడుగురు విద్యార్థులు ఫెయిల్ అవ్వడంతో మండలం వ్యాప్తంగా 96% ఫలితం సాధించామన్నారు. కేజీబీవీ పాఠశాలకు చెందిన కే రేణుక 561 మార్కులతో ప్రథమ స్థానంలో నిలువగా జడ్పిహెచ్ఎస్ రావులపెంట పాఠశాలకు చెందిన సిహెచ్ శివ ,స్వాతి ,కేజీబీవీ వేములపల్లి కి చెందిన తేజశ్రీ ,ఆదర్శ పాఠశాలకు చెందిన నరేందర్ రెడ్డిలు 557 మార్కులతో మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.



# పదిలో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలలు

**గద్వాల ఏప్రిల్ 29 ప్రజాదర్బార్** :బుధవారం ప్రకటించిన పదో తరగతి వార్షిక ఫలితాల్లో గద్వాల లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తాచాటారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పలువురు మంచి మార్కులు సాధించగా, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు కూడా మెరుగైన ఫలితాలు సాధించారు. గద్వాలలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను చాటారని, ఆ పాఠశాల హెచ్ఎం బి.విష్ణు తెలిపారు. 212 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా 172 మంది ఉత్తీర్ణులయ్యారని, 81 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. జి.మౌనిక అనే విద్యార్థిని 569 మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా నిలిచిందని, జిల్లా స్థాయి ప్రభుత్వపాఠశాలలో రెండవ ర్యాంకు సాధించడం పట్ల హెచ్ఎం, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.



# పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రభంజనం


పాతులోతు దేవేందర్ రాథోడ్ 555

ఎస్ఎస్సి ఫలితాలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల మిర్యాలగూడ విద్యార్థుల ప్రభంజనం. అత్యుత్తమ మార్కులు సాధించిన మా విద్యార్థులు... పానుగోతు నైతిక్ సాయి -566, ధనా వత్ రాజశేఖర్ నాయక్ -560 , పాతులోతు దేవేందర్ రాథోడ్ -555 ,అజ్మీర నిఖిల్ -520., మార్సనం సంజయ్ కుమార్ -509.,నాయకపు హేమంత్ కుమార్-506.,రమావత్ జయంత్ -504.మెరిసిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల మిర్యాలగూడ విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మిర్యాలగూడ పట్టణంలో అగ్రగామిగా నిలిచారని మండల విద్యాధికారి ధర్మానాయక్ తెలిపారు. పది ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఫలితాలు సాధించిన విద్యార్థులను మండల విద్యాధికారి తో పాటుఉపాధ్యాయులు కొర్ర కృష్ణ కాంత్ నాయక్, ఉపాధ్యాయులు ఉపేందర్, ముంతాజ్ బేగం, తావూరియా, సంతోష్, అనిత జ్యోతి, ధనలక్ష్మి, అశ్విని, స్పందన, బేబీ రాణి, వినోద,జానయ్య, మీనా, జంగయ్య, లక్ష్మయ్య, స్వామి, భవాని, శాంతాబాయి, రేణుక, తనుజ, సీమ, నస్రిన్, పేరయ్య, మంగమ్మ, పద్మ విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.


పానుగోతు నైతిక సాయి 566


ధనావత్ రాజశేఖర్ 560

# గ్రామాల్లో మేడేను ఘనంగా నిర్వహించాలి: సిపిఎం పిలుపు

మోత్కూర్,ప్రజాదర్బార్ ఏప్రిల్ 29:కార్మిక,కర్షక హక్కుల పరిరక్షణ కోసం గ్రామ గ్రామాన మేడేను ఘనంగా నిర్వహించాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు పిలుపునిచ్చారు.బుధవారం మోత్కూర్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.చికాగో కార్మికుల పోరాట స్ఫూర్తితో సాధించుకున్న హక్కులను నేటి పాలకులు కాలరాస్తున్నారని విమర్శించారు.పెట్టుబడిదారుల ప్రయోజనాలకు అనుగుణంగా విధానాలు రూపొందుతున్నాయని ఆయన ఆరోపించారు.



# సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకండి:

### - జిల్లా కలెక్టర్ రాజర్షిషా..





**ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 29:**ప్రస్తుత సమాజంలో సాంకేతికత ఎంతగా విస్తరిస్తోందో, అదే స్థాయిలో సైబర్ నేరాలు కూడా పెరిగిపోతున్నాయని, ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. బుధవారం స్థానిక టీటీడీసీలో "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమాలలో భాగంగా సామాన్య ప్రజలకు సైబర్ భద్రతపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రస్తుత కాలంలో చదువుకున్న వారు, ఉన్నత పదవుల్లో ఉన్నవారు సైబర్ మోసాలకు గురవుతుండం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఒక రిటైర్డ్ ఐఐటి ప్రొఫెసర్ సుమారు 4 కోట్ల రూపాయలను సైబర్ నేరగాళ్ల చేతిలో పోగొట్టుకున్న ఉదంతాన్ని ఆయన ఈ సందర్భంగా ఉదహరించారు. నేరగాళ్లు నిత్యం కొత్త పద్ధతులతో ప్రజలను దోచుకుంటున్నారని, ముఖ్యంగా డీప్ ఫేక్ టెక్నాలజీ ద్వారా ముఖాలను, గొంతులను మార్చి వీడియోలు సృష్టించడం, పోలీసుల పేరుతో 'డిజిటల్ అరెస్ట్' చేస్తామని భయపెట్టి డబ్బులు వసూలు చేయడం వంటి మోసాలు పెరిగిపోయాయని వివరించారు. గిఫ్ట్ కార్డ్ ఫ్రాడ్స్, కేవైసీ అప్‌డేట్, క్యూఆర్ కోడ్ స్కామ్స్ పట్ల కూడా జాగ్రత్తగా ఉండాలని కోరారు. సైబర్ నేరాల నుండి రక్షణ పొందడానికి ప్రజలు తమ వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోకూడదని స్పష్టం చేశారు. బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లు, ముఖ్యంగా ఓటీపీలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు చెప్పకూడదని వివరించారు. ఆన్‌లైన్‌లో, వచ్చే కాల్స్ అనుమానాస్పదంగా ఉంటే వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగాలను, నేషనల్ సైబర్ సెక్యూరిటీ కౌన్సిల్ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం సైబర్ నేరాల పై అవగాహన, జాబ్ మేళా పోస్టర్ లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సురేందర్ రావు, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, ప్రిన్సిపల్, పోలిసు, మహిళా, శిశు సంక్షేమ, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, యువత, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో నిర్మూలించాలి

### - జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్, ఏప్రిల్ 29(ప్రజాదర్బార్, ప్రతినిధి)**ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇసుక అక్రమ రవాణా సహా పలు రెవెన్యూ అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఇసుక అక్రమ త్రవ్వకాలు, రవాణాను అరికట్టాలన్నారు. అధికారులు ఇసుక అక్రమ రవాణాపై నియంత్రణ ఉంచాలని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం మాత్రమే ఇసుక అమ్మకాలు జరగాలని అన్నారు. ఇసుక అక్రమ త్రవ్వకాలు, రవాణా నియంత్రణపై అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భూభారతి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ కు సంబంధించి ఓటర్ ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియ పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ల్యాండ్ ఆక్విజిషన్ నాయక్వాడి జల కుమారి, సిపిఓ జీవరత్నం, ఏడి మైన్స్ హరి ప్రసాద్, ఏడి ల్యాండ్ సర్వేయర్ నరసింహ మూర్తి, తహసిల్దార్ లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రామారెడ్డి మండలంలో సూజ ఫలితాలు: 99% ఉత్తీర్ణత రికార్డు!







**రామారెడ్డి, 29 ఏప్రిల్, ప్రజాధర్బార్ ):**రామారెడ్డి మండలంలో పదవ తరగతి ప్రజా పరీక్షల ఫలితాలు ఆకాంక్షలకు అంగీకరంగా నిలిచాయి. మండలంలో 411 మంది విద్యార్థులు పరీక్షలు రాసినప్పటికీ, 407 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇది 99 శాతం ఉత్తీర్ణత రేటును సూచిస్తూ, మండల విద్యా వ్యవస్థ గొప్పతనాన్ని తెలియజేస్తోంది. మండల స్థాయిలో అద్భుత ప్రదర్శన మండలంలోని పలు పాఠశాలలు అసాధా రణ ఫలితాలు సాధించాయి. గిద్దా పాఠశాల విద్యార్థి ఎన్ అభిలాష్ 565 మార్కులతో మొదటి స్థానాన్ని స్వీకరించాడు. రెడ్డిపేట ఉన్నత పాఠశాల విద్యార్థిని వివేకవర్ధిని 549 మార్కులతో రెండో స్థానంలో నిలిచింది. మూడో స్థానం ఉప్పల్వాయి రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థి కే దినాకర్ 548 మార్కులతో సాధించాడు. నాలుగో స్థానంలో ఉప్పల్వాయి ఉన్నత పాఠశాల విద్యార్థిని 540 మార్కులు రాసి మండల టాపర్లలో ఉంది. ఈ ఫలితాలు మండలం లోని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల పటిష్ఠమైన కృషికి, విద్యార్థుల కష్టపడిన ప్రయత్నా లకు సాక్ష్యం. ఎంఈఓ ప్రకటన ధన్యవాదాలు, అభినందనలు... మండల శిక్షణాధికారి ఎంఈఓ ఆనంద్ రావు ఒక ప్రకటనలో తెలుపుతూ, "ఈ రికార్డు ఉత్తీర్ణతకు మా ఉపాధ్యాయులు, పాఠశాల లు చేసిన అసాధారణ కృషికి ధన్యవాదాలు. టాప రైన విద్యార్థులకు మా అభినందనలు. భవిష్య త్తులో కూడా ఇలాంటి ఫలితాలు సాధించాలని ఆశిస్తున్నాము" అని తెలిపారు. మండల విద్యాశా ఖ తరపున అందరికీ ధన్యవాదాలు, అభినంద నలు తెలియజేశా రు. పాఠశాలల వారీగా హైలైట్స్‌గిద్దా పాఠశాల: ఎన్ అభిలాష్ 565 మార్కులతో మండల టాపర్. రెడ్డిపేట ఉన్నత పాఠశాల: వివేకవర్ధిని 549 మార్కులు. ఉప్పల్వాయి రెసిడెన్షియల్: కే దినాకర్ 548 మార్కులు. ఉప్పల్వాయి ఉన్నత పాఠశాల: 540 మార్కులతో నాలుగో స్థానం. ఈ ఫలితాలు రామారెడ్డి మండలంలో విద్యా మాంద్యం గురించి కొత్త ఆశలు నింపుతు న్నాయి. గ్రామీణ ప్రాంతంలో ఉన్నప్పటికీ, పాఠశాల లు రాష్ట్ర స్థాయిలో టార్గెట్ చేస్తున్నాయి.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### - ఏఎంసీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య
### - సర్పంచ్ రాజాగారి రేణుక రాజా గౌడ్



**రాయపోల్ ఎప్రిల్ 29 (ప్రజాదర్బార్):**రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఐకెపి కొనుగోలు కేంద్రాలకు తరలించి గిట్టుబాటు ధర పొందాలని సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ ఉమ్మడి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య. వడ్డేపల్లి గ్రామ సర్పంచ్ రాజా గారి రేణుక రాజా గౌడ్ లు అన్నారు. అలాగే బేగంపేట గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ మద్ద గీతా ప్రవీణ్ తో కలిసి ధన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. బుధవారం ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పంచాయతీ వార్డు సభ్యులు. ఐకెపి సిబ్బందితో కలిసి కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యాసంగిలో రైతులు పెట్టుబడులు పెట్టి. ఎంతో కష్టపడి వరి పంటను పండించారని అయితే దళారులను ఆశ్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించి గిట్టుబాటు ధర పొందాలని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఐకేపీ సిబ్బంది అందుబాటులో ఉండి నిరంతరం రైతులకు సేవలను అందించాలని కోరారు. ఆరుగాలం కష్టపడి పంటలు పండించారని వారికి కేంద్రాల వద్ద ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కేంద్రాన్ని తాము కూడా పరిశీలిస్తామని రైతులు ఇబ్బంది పడకుండా చూస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీఎం యాదగిరి ఉప సర్పంచ్ స్వామి, ఏఈఓ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పెట సుధాకర్, వార్డు మెంబర్లు కరుణాకరు నర్సింలు చందు, స్వామి, సిసి నాగరాజు సిఏలు తదితరులు పాల్గొన్నారు.

# వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు తక్షణ సహాయం ఇవ్వాలి

### -బూడిద బిక్షమయ్య గౌడ్





**ఆత్మకూరు,ప్రజాదర్బార్ ఏప్రిల్ 29:**ఆత్మకూరు మండలంలో వడగండ్ల వానతో నష్టపోయిన రైతాంగాన్ని మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పరామర్శించారు. పల్లెపాడు,పారుపల్లి తదితర గ్రామాల్లో వరి పంట తడిసి నష్టపోవడంపై ఆయన రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని,తడిసిన ధాన్యానికి కూడా మద్దతు ధర ఇవ్వాలని కోరారు. నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 30 వేల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. రైతు బంధు పథకం అమలులో ఆలస్యం రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మందాడి రామకృష్ణారెడ్డి,బీసు చందర్ గౌడ్,యాస ఇంద్రారెడ్డి,కోరే బిక్షపతి,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ నృత్య దినోత్సవం సందర్భంగా నాట్య శిరోమణి అవార్డులు-26 ప్రధానం



**హైదరాబాద్, ఏప్రిల్ 29 (ప్రజా దర్బార్) :** నృత్యం కేవలం ఒక కళారూపం, బావ ప్రకటన రూపం మాత్రమే కాదని దానికి అనేక శారీరక, మానసిక ఆరోగ్య ప్రమాణాలు కూడా ఉన్నాయని తెలంగాణ శాసనమండలి సభ్యులు సిహెచ్ మధుసూదన చారి అన్నారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో అంతర్జాతీయ నృత్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి తెలంగాణ భాష, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా.ఏనుగు నరసింహారెడ్డి తోకలసి కూచిపూడి, భరతనాట్యం, కథక్ రంగాలలో గత 20 ఏళ్లుగా నిర్విరామంగా సేవలందిస్తున్న డాక్టర్ దివ్య సల్ల, నాలుగు దశాబ్దాలుగా భరతనాట్యంలో ఎంతోమంది శిష్యులను తీర్చిదిద్దుతున్న రామ్ కోటి లోని శ్రీ త్యాగరాయ ప్రభుత్వ నృత్య, సంగీత కళాశాలలో భరతనాట్యం గురువు డాక్టర్ పంతుల ఇందిరా హేమ, దశాబ్దాలుగా కూచిపూడి నృత్యంలో సేవలందిస్తున్న జ్యోతి రెడ్డికి నాట్య శిరోమణి అవార్డు–2026 బిరుదును, ప్రశంసా పత్రం, శాలువా, పూలమాల, జ్ఞాపిక తో ఘనంగా సన్మానించి అవార్డు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పెంబర్తి రవీందర్, అనుప్రసాద్, జి.వేణుగోపాల్, బిచ్చుకారి సూర్య, శ్రీరామ్ కిషోర్ తదితరులు పాల్గొని అభినందించారు.

# ప్రతీ పేదవానికి ఇందిరమ్మ ఇల్లు కట్టించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### - పార్టీ సీనియర్ నాయకుడు
### అబ్రబోయిన స్వామి



**దోమకొండ ఏప్రిల్ 29 ( ప్రజాదర్బార్ )**ప్రతీ పేదవానికి ఇందిరమ్మ ఇల్లు కట్టించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అబ్రబోయిన స్వామి , మండల అధ్యక్షుడు చంద్రయ్యగారి అనంత రెడ్డిలు అన్నారు. బుధవారం దోమకొండ మండల కేంద్రంతో పాటు ముత్యంపేట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇండ్లు నిర్మించుకొని లబ్ధిదారులు గృహ ప్రవేశాలు చేశారు. ఈ సంద ర్భంగా పార్టీ నాయకులు పాల్గొని లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మే నెలలో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం కింద మరిన్ని ఇండ్లు మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నీరుడి ప్రవీణ్ కుమార్ , ముత్యంపేట్ సర్పంచ్ ఆశ బోయిన అక్షర శ్రీనివాస్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ కదిరే గోపాల్ రెడ్డిచాముండేశ్వరి దేవి ఆలయ కమిటీ చైర్మన్ సిద్ధారెడ్డి , నాయకులు రమేష్ బాల్ రెడ్డి గంగమని తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాలు,ఎరువుల అక్రమ రవాణాపై కఠిన నిఘాలి

### -అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 29:**వానాకాలం 2026 సీజన్ నేపథ్యంలో విత్తనాలు,ఎరువుల అక్రమ తరలింపును అరికట్టేందుకు టాస్క్‌ఫోర్స్ బృందాలు కట్టుదిట్టంగా పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి సూచించారు. బుధవారం ఐఓడీసీ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా,మండల స్థాయి టాస్క్‌ఫోర్స్ బృందాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అందే యూరియా,విత్తనాలపై క్షేత్రస్థాయిలో నిఘా పెంచాలని, అక్రమ రవాణా,అనవసర వినియోగాన్ని అరికట్టాలని ఆదేశించారు. హెచ్‌టీ కాటన్ విత్తనాల విక్రయాన్ని పూర్తిగా నియంత్రించాలని సూచించారు. సబ్సిడీ ఎరువుల అక్రమ తరలింపుపై జిల్లా సరిహద్దులు, రిటైలర్ స్థాయిలో విస్తృత తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ,రెవెన్యూ, పోలీస్,పరిశ్రమలు, పౌర సరఫరాల శాఖ,లేబర్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బాలల భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

### -అదనపు కలెక్టర్ భాస్కర్ రావు




**బొమ్మలరామారం,ప్రజాదర్బార్ ఏప్రిల్ 29:**బాలల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి వారికి సురక్షిత వాతావరణం కల్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సూచించారు. బుధవారం బొమ్మల రామారం కేజీబివి బాలికల పాఠశాలలో దత్తత సహాయ వాణీ చైల్డ్ సేఫ్టీ--సే టు నో డ్రగ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు సామాజిక మాధ్యమాలకు అధికంగా అలవాటు పడకుండా నైపుణ్యాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. 18 ఏళ్లు నిండే వరకు విద్యపైనే దృష్టి సారించాలని తెలిపారు. బాలల హక్కులు,రక్షణ చట్టాలు,అన్యాయాల నివారణపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు,డీఎస్పీ శ్రీనివాస్ నాయుడు,సిడిపిఓ శైలజ, కేజీబివి ఎస్ఓ రమాదేవి,చైల్డ్‌లైన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కుబీర్ లో ఎస్ఎస్ సి లో వంద శాతం పాస్ ఎం ఈ ఓ విజయ్ కుమార్




కుబీర్, ఫిబ్రవరి 29(ప్రజాదర్బార్)కుబీర్ ఎస్ఎస్ సి పరీక్ష సెంటర్లో 286 విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాసినారు. కుబీర్ జెడ్పి ఎస్ ఎస్ పాఠశాల96. కుబీర్ ఉర్దూ జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాల20. పల్సి జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాల20. డోదర్న ఆశ్రమ బాలుర పాఠశాల22. కస్తూర్బా గాంధీ బాలికల నిలయం52. పార్డీ(బీ) జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాల41. మాలేగావ్ జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాల 35. మొత్తం 286 విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాసినట్లు విజయకుమార్ తెలిపినారు. ఈరోజు ఎస్ఎస్సి ఫలితాలలో కుబీర్ మండలంలో 100% పాస్ అయినట్లు తెలిపినారు.

Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39 Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com